



# భాగవతము


విచారణ

## భాగవత కథ-యదు వంశము









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120002370



**S**ai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ రామ

భాగవతకథ

# యదువంశము

శ్లో॥ వ్యాసశాస్త్రోపవనతః సుమనాంసి విచిన్వతా,
కృతా వై ప్రభుదత్తేన మాలా భాగవతీ కథా॥

గ్రంథకర్త:

శ్రీ శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారు

అనువాదకుడు:

శ్రీ రామ్‌శరణ్ కుందుర్తి వేంకట నరసయ్య
సంపాదకుడు, "మోక్షసాధన"

కాపీరైటు] 1970 [వెల: 6-00

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

నటరాజ పబ్లికేషన్సు
ఏలూరు రోడ్ * విజయవాడ

# అనువంశీయుడగు ఉశీనర మహారాజు

(౧౯౫)

శ్లో॥ అనోః సభానరశ్చక్షుః పరోక్షుశ్చ త్రయః సుతాః।
సభానరాత్కాలనరః సృంజయస్తత్సుతస్తతః।
జనమేజయస్తస్య పుత్రో మహాశాలో మహామనాః।
ఉశీనరస్తితిక్షుశ్చ మహామనస ఆత్మజౌ॥

శ్రీభాగ. ౯ స్కం ౨౩ అ. ౧-౩ శ్లో

వ. యయాతి కొడుకనువునకు సభానరుండుఁ జక్షువుఁ బరోక్షుండు ననువారు ముగ్గురు పుట్టిరందు సభానరునికిఁ గాలనాభుండు, గాలనాభునకు సృంజయుండు. సృంజయునకుఁ బురంజయుండు, పురంజయునకు జనమేజయుండు, జనమేజయునకు మహాశాలుండు. మహాశాలునికి మహామనసుండు, మహామనసునకు నుశీనరుండు తితిక్షుండన నిరువురు జన్మించిరి.

శ్రీమదాంధ్ర భాగవతము.

మనుష్య శరీరములో సద్గుణములును నివసించును, దుర్గుణములును నివసించును. వీనిలో సద్గుణ వికాసమొనర్చుకొనువారు సద్గుణముల పరాకాష్ఠను బొంది ప్రియత్వను జేయుదురు. దుర్గుణ వికాసమొనర్చుకొనువారు పరాకాష్ఠనుబొంది దుర్గుణములచేతనే ప్రభువును ప్రసన్నునొనర్చుకొందురు. ఈ

మనస్సులో పాపభావములు క్లేశములను బొందుచుందురు. కస్తూరాది సువాసనలలో సుగంధములను నింపుకొని పైకిప్రసరించుగాలిని గ్రహించుచున్నాము. మనస్సులో సద్గ్రహవాసన కలిగి యుండి, పైకి త్యాగులవలె నగుపడువారు స్వార్థపరులే కాని పర మార్థులు కారు. ఎవనికి దేహము మీద శ్రద్ధ లేదో దానిలో బ్రాహ్మణుండుండి. దానికి సన్న్యాసము నర్పించుచో భగవానుడా తని హృదయమున నిలుచును భగవంతునకు సత్తును లేదు. అసత్తును లేదు. ఆతడానంద స్వరూపుడు, సుఖస్వరూపుడు. అవిద్యయను మంచివే దోషకల్పనము ను జేసి తానొనర్చు కొనినాడు, జేసి తన నిష్ఠలోననేను జలించక నిలిచినచో భగవంతుడు దానియందే ప్రకటమగును.

సూతుడిట్లనెను:— మునులారా! ఇప్పుడు నేను శర్మిష్ఠయొక్క ద్వితీయ పుత్రుడును, యయాతి నందనుడగు అనువు వంశమును గూర్చి చెప్పెదను నియమానుసారముగ నేను ముందుగా యదుమహారాజు వంశవర్ణమును గావించి. తరువాత వాని తమ్ముల వంశములను గూర్చి చెప్పెదను. కాని తండ్రిశాపముచే అన్నదమ్ములు నలుగురును క్షత్రియత్వము నుండి చ్యుతులైరి. ఈనల్గురును సామంతరాజుగ నొనర్చుకొని పూరునే సామ్రాట్టుగ నొనర్చెను. కావున విపరీతముగ వ్రాయవలసి వచ్చినది. పూరునితో నారంభించి చివరకు యదు కుల వర్ణనమొనర్ప వలసియున్నది; ఏలననగా యదుకుల

వ్యాసమహర్షికొఱకే యీనాల్గింటిని వర్ణింప వలసివచ్చినది. యముకల వర్ణనము గాని, ఇవన్నియు దానికంగములు. దేవయానియొక్క రెండవపుత్రుఁడగు అనువునకు సభానరుఁడు, చక్షువు, పరోక్షుఁడను ముగ్గురు పుత్రులుదయించిరి. వీరిలో సభానరుని పుత్రుఁడు కాలనరుఁడు, కాలనరుని పుత్రుఁడు పరమపవిత్రాత్ముఁడగు సంజయుఁడు సంజయుఁడను పేరఁ జాలమంది రాజులుండిరి. సంజయునకు జనమేజయుఁడుదయించెను. జనమేజయునిపుత్రుఁడు మహాశాలుఁడు, మహాశాలునకు మహామనుఁడు, పరమ భాగ్యశాలియగు మహామనునకే జగద్విఖ్యాతుఁడగు నుశీనరుఁడుదయించెను. ఉశీనరునికీర్తి ప్రపంచమున నేటికిని వ్యాపించియున్నది ఈతనికి శరణాగత రక్షణమను గట్టివ్రతముండెడిది. ఈతని విషయమున నొకచక్కని యితిహాసము కలదు. దీనిచే నీతని శరణాగత వత్సలత ద్యోతకము కాఁగలదు. తనసత్యమందు స్థిరముగనుండుటకై యీతఁడు రాజ, ధన, దారాపుత్రాదులను, శరీరమును లెక్కచేయలేదు.

ఒక దినమున ఉశీనరుఁడు యజ్ఞమండపమునఁ గూర్చుండి యజ్ఞీయకార్యము లొనర్చుచుండెను. మహారాజు యజ్ఞదీక్షను దీసికొనియుండెను. యజ్ఞదీక్షలో నీతఁడొక నియమమును బెట్టుకొనెను. యజ్ఞమందేమి కావలసియున్నను దీసికొనవచ్చును. యథేష్టముగ భోజనము చేయవచ్చును. ఏవస్తువు కావలసియున్నను దీసికొనిపోవచ్చును. అచ్చట నల్ల

వ్యక్తుడు రండు. భోజనము చేయుచు, ఫలాహార మొనర్చుచు మాంసము తినుచు. పాలను ద్రాక్షను, క్షీరాన్నము బుచ్చు కొనుచు. అనునిత్య ధ్వనులచే నిండబడుచుండెడివి. ఎంతయెక్కు వమైన యాచకులు వచ్చిన, నిండుగ అతిథులు భోజనమొన ర్చిన రాజునకంతటి అధికసంతోషము.

ఒక దినమున రాజు తన సభాసదులతో యజ్ఞమండప సమ్ముఖమున నొకయెడ కూర్చుండి యేదో ధర్మ చర్చను జరుపుచుండెను. సరిగా నాసమయమున నాకాశము నుండి యెగురుచు నొకపావురము గబగబవచ్చి రాజువడిలో వ్రాలెను. దీనిని గాంచి యందఱును బరమవిస్మితులైరి. పావు రము భయపీడితమై యుండెను. అది యెగిరెగిరి అలసియుండెను. భయముచే రాజువడిలో వణకుచుండెను. రాజునకు దానిమీఁద దయ కలిగెను. అతఁడు దానిశరీరముమీఁదఁ జేతిని నిమురుచు బుజ్జగించుచుండెను.

ఇంతలోనే తీక్ష్ణమగు ముక్కుతోడను, భయంకరమగు కన్నులతోడను నొకడేగవచ్చి రాజు సమ్ముఖమున నిర్భయ ముగఁ గూర్చుండి, మానవవాక్కులతో నిట్లనెను:— "రాజా! ఇది నా యాహారము. దీని నీవేల దాచితివి? దీనిని నాకొసం గుము"

రాజును, సభాసదులును బక్షినోట మానవవాక్కులను విని పరమవిస్మితులైరి. రాజు దానివైపుచూచి యిట్లనెను:—

“ఓహో రాజా! నీ విట్టి యన్యాయమేలఁ జేయుచున్నాఁడవు? నాకా
హారము దొరికినదిమొదలెట్లు నాకు జన్మసిద్ధము. అట్టియెట్లైనే నా
హారమునకు వచ్చిన యీపక్షిని నీవేల దాఁచుచున్నావు? నేను
కాహారము లేకుండఁ జేసి మహాపాపభాగివి కమ్ముదువా?”

డేగ యిట్లనెను:— “రాజా! అన్యాయము నేను చేయు
చున్నానా? నీవా? నీవు నా యాహారమును లాగివైచినావు.
ఇతరుల వృత్తిని విచ్ఛేదము కావించుట మహాపాపము.

రాజిట్లనెను:— “నాయనా! ఒకానొక జీవి ప్రాణము
లనుఁగాచుట యేమి యధర్మమయ్యా? ఇతరులను జంపి తినుట
గొప్పదోషము.”

డేగ యిట్లనెను:— “మహారాజా! దీని దోషమును
నీవు నాకుఁ జెప్పెదవేల? ఈ దోషమును బ్రహ్మకే చెప్పుము.
ఆతఁడు నాకీవృత్తి నేల నేర్పఱచినాఁడు? జలజంతువులు నీటిలోని
జలచరములను దిని బ్రతుకును! పెద్దచేపలు చిన్నచేపలను
దినును. బ్రహ్మయొక్క యుద్దేశము దేనికిఁ బనికిరాకున్న
పాలపురుగులకు పుట్టలో నాహారము నేలఁ గల్పించినాఁడు? సాలీడు వల
నల్లి దానిలో జీవులు కదలఁగానే దినమంతయును జీవులను దిను
చుండును. చిన్నచిన్న జీవుల నాహారముగాఁ గొని జీవిం
చును. పిల్లి యెలుకలను బట్టుకొని తినును. సింహము వనము
లలోనుండియు గర్జించినను జీవులను జంపియే తినును. తాను

బుద్ధిమంతుఁడనని చెప్పుకొనుమానవుఁడు చేపలను దినును. ఎన్నో మేకలను మెక్కును నీవియజ్ఞములో ఎన్నో జంతువులను బలియిచ్చుచున్నావు"

రాజిట్లనెనుః— "నాయనా! పశువుల సంగతి వేఱు నేను మానవుఁడను. నేనొకదానిని బ్రదికింపఁజాలనప్పుడు నాకు దానిఁ జంపుటకధికారము లేదు. శరణమునకు వచ్చినవారిని రక్షించుట శాధర్మము. నీవు నాకార్యమందు నాకు సహాయ మొసఁగవలయును."

డేగ యిట్లనెనుః— "రాజా! పొట్టనిండిన తరువాతనే ధర్మము. ఆఁకలితో భజనము జరుగదు. నీవు హింసనుండి తప్పించుకొంటివా? నీవు ఫలములను దినుచున్నావే, దానిలో జీవులు లేవా? అవియును పెరుఁగుచున్నవి కదా! వానికిని కష్టము కలిగియుండవచ్చును. నీవు పచ్చికూరలను దినుచున్నావే? వానిలో జీవులు లేవా? నీవన్నమును దినుచున్నావే? అదినిర్జీవమైనదా? జీవము లేకున్నచో దానినుండి అంకుర మెట్లువచ్చుచున్నది? మేమొకటి రెండుజీవులనే చంపుచున్నాము. నీవో అసంఖ్యాకములగు జీవులను జంపుచున్నావు"

రాజిట్లనెనుః— "నాయనా! అది నిజమే అన్నము దినకుండు టెట్లు? పనులెట్లు జరుగఁగలవు.?

డేగ శీఘ్రముగ నిట్లను:— "అంతే మహారాజా! నా నియమమునకు నడ్డు చేయకుము. దీనిఁ దినకున్న నా శరీర మెట్లు నిలువఁగలదు? కావున మహారాజా! నీవు మోహమును విడుము. ఆఁకలి చెందియున్న నాకాహారము నొసఁగి పరమ పుణ్యాత్మకుఁడవు కమ్ము. నా యాహారమును దొంగిలించి పాపభాగివి కాకుము. దీనినిఁ జంపి నేను మాత్రమే తినను. నాపిల్లలకును బెట్టెదను. మహారాజా! ధర్మగతి అతిసూక్ష్మమైనది. ఏధర్మా నుష్ఠానమువలన నితరుల ధర్మమునకు వ్యాఘాతము కలుగునో అది ధర్మముకాదు, కుధర్మము. అవిరుద్ధ ధర్మమే యథార్థమగు ధర్మము"

రాజిట్లనెను:— "రెండు ధర్మములు పరస్పరవిరుద్ధములైన నప్పుడేమి చేయవలెను?"

డేగ యిట్లనెను:— "మహారాజా! అచ్చట బలాబలములను జూడవలెను. అధికబాధకలుగుదానిని, నెక్కువమందికి అకల్యాణము కలుగుదానిని వదలి, న్యూనతమాఘాతము కల దానినాచరింపవలయును. ఈపక్షిని వదలినచోఁ గేవలము నీవు నన్నుఖిన్నమగుదువు. మాకో మాపరివారముయొక్క ప్రాణము లన్నియును బోవును. కావున నీవు దీనిని నాకీయవలయును."

రాజిట్లనెను:— మంచిది, ఒక్కపని చేయుము, నీకీపావురముమీద ద్వేషమేమియును లేదుకదా! నీకాహారముకావ

లభించును [illegible] చేయవలయును శరణాగత రక్షణ మను నా వ్రతమును [illegible] కాపాడుము నీ కాహారము లను [illegible], దీనికి నేనొక యుపాయము నాలోచించినాను [illegible] మాంసమునంత యిచ్చె [illegible]. [illegible] జంతువులు కలవు. [illegible] యంత మాంసము నిప్పింపగలను. నాకు [illegible]"

డేగ యిట్లనెను:— "రాజా! నేను చచ్చిన జంతువుల మాంసము తినను."

రాజిట్లనెను: "అయితే, బ్రతికియున్న వాటినే తెప్పించెదను"

డేగ యిట్లనెను:— "[illegible] జంతువులను హింసించుచున్నావు [illegible]యము"?

రాజిట్లనెను:— "నాయనా! నేను శరణాగత రక్షణ [illegible]. ఈ పావురము నా కడకు [illegible] భయ [illegible] వణకుచున్నది. అది మాటిమాటికిని నా [illegible] 'రాజా! నన్ను రక్షింపుము' అన్నట్లు [illegible] నేత్రములతో జూచుచున్నది, కావున నేనెట్లైనను నీ పావుర

మును రక్షించి తీరెదను. దీనికి బదులుగా నీవు నన్నేది కోరిన దానినొసంగెదను.''

డేగ యిట్లనెను:- "మహారాజా! సరియే. నీకీ పావురముమీఁద నింతటి ప్రేమయుండిన, ఏవిధముగను దీని కొసంగుటకిష్టము లేకున్నచో నాకొక్కపనిఁ జేయుము. ఈపావురము తూకమునంతటి మాంసమును నీశరీరమునుండి కోసియిమ్ము. దానిని తిని నేను ప్రసన్నుఁడగుదును."

ఇది విని అత్యంతానందమును బ్రకటించుచు మిక్కిలి యుల్లాసముతో రాజిట్లనెను:- ''పక్షిరాజా! నీవు నాపైఁగృపను జూపితివి. నాశరీరమిట్టి చక్కని కార్యమునకు వినియోగపడుట నాకది పరమసౌభాగ్యమని భావించుచున్నాను." అని పలికి మహారాజొక్క పెద్ద త్రాసును దెప్పించెను. ఒక ప్రక్క నాతఁడు పావురమునుంచెను. రెండవవైపునఁదన శరీర మాంసమునుంచెను. కాని మాంసము తేలికగనుండెను. పావురమున్న త్రాసు బరువుగ నుండెను. అప్పుడు రాజింక కొంత మాంసమును గోసియుంచెను. అయినను సరిపోలేదు. రాజత్యంతోత్సాహముతో మాటిమాటికిని శరీరమును గోసి మాంసమునుంచుచుండెను. కాని పావురమున్న త్రాసు నేల మీఁదనుండి పైకిలేవనేలేదు. తన శరీరమున నింక మాంసము లేదని రాజు తెలిసికొని, తాను స్వయముగ నా త్రాసులోనికిఁ బోయి కూర్చుండెను

దీనిఁ గాంచి శేఁనిసన్నాహు. అంతటను జూచుచుండఁ గనే డేగ కపోతములే మాయమయ్యెను. దాని స్థానమున వజ్ర హస్తుఁడగు ప్రకాశమానుఁడగు నింద్రుఁడెదుట నిలుచుండెను. అతఁడు సంతోషపు వాక్యములతో నిట్లనెను:— "రాజా! నీవు శోధనకై రాక! మార్గమున నేను డేగనుగాను, ఇంద్రుఁడను. ఈ పావురము విజయుఁడు పావురము కాదు, అతఁడు హవ్యవా హనుఁడగు వహ్నిదేవుఁడు. నీ ధర్మనిష్ఠను పరీ క్షించుటకై పక్షివేషములను దాల్చి నీ యజ్ఞమంటపము నకు వచ్చితిమి. నీవు నీ స్వార్థములో నిన్ను గుఱించి వినినదాని కంటె ఎక్కువ శ్రేష్ఠుఁడవని తెలిసికొంటిమి. ఈ శరణాగత వాత్స ల్య ధర్మాచరణమునకు నీకు కలుగు కీర్తివలన నీకీర్తి పతాకము ప్రళయ పర్యంతము త్రిలోకములందెల్లెడఁ గలదు భూమండలమున సూర్యచంద్రులుండువరకు నీ యశస్సు అచలముగ నుండుఁగాక" అని పలికి యింద్రాగ్నులు వెంటనే అంతర్ధానమైరి. రాజు తన యజ్ఞమును పూర్తిగావించుకొని ధర్మానుష్ఠానమందు నిలిచి. చిరకాలము భూమిని పరిపాలించెను. ఈ ధర్మాత్ముని పుత్రుఁడే త్రైలోక్య వందితుండును, జ్యోతిశ్శాస్త్రనిపుణుఁడునునగు శిబిచక్ర వర్తి. అతని యొక్క విమల ధవళకీర్తి నేఁటివఱకును త్రిలో కములందును వ్యాపించెను. మహాభారతాది గ్రంథములందు ఈ డేగ, పావురము కథ యీతని సంబంధముననే విఖ్యాతమై యున్నది. ఈ విషయమునను నిట్టి సంఘటననే జరిగియుండ వచ్చును.

అంత శౌనకుఁ డిట్లనెను:- "సూతా! నేఁటికిని నజరామరుఁ డైనట్టి శిబిచక్రవర్తిలో నేమి గుణములకలవు? మహాభారతాది గ్రంథములలో మాటిమాటికీతని యశోగాన మొనర్పఁబడినది. అచ్చటచ్చట నీతని యుపాఖ్యానములకు గౌరవ మాపాదింపఁబడినది."

అంత సూతుఁ డిట్లనెను:- "స్వామీ! రాజర్షి యగు శిబి యందున్న యసాధారణ గుణములే సద్గుణములన్నిటికి నాతఁడు భాండారము. కాని ఆతనికున్న ధైర్యము ప్రపంచమున నింకెవరికిని గనఁబడదు. ఆతని ధైర్యమునాకళను దాఁటి పోవుటకెవ్వఁడు ప్రయత్నము చేయవలసిన పనిలేదు. ఎట్టి గొప్ప సంఘటనలు సంభవించినను నాతఁడు విచలితుఁడు కాకుండుట ఆతనికి స్వాభావికమైనది. ఎట్టి అనుకూల, ప్రతికూల సంఘటనలు సంభవించినను నాతని ధైర్యము సడలలేదు. స్వామీ! గృహారామ దారాపుత్రాదులందు మిక్కిలి యాసక్తి కలిగి, మానవుఁడు అవి నశించినంత తానే నశించినట్లు భావించుచుండును. ఇది భగవానుని గుణమయమగు దైవీమాయా ప్రభావము. శిబిచక్రవర్తి తన ధైర్యముచే నీమాయను దాఁటినాఁడు. ఆతనికి సత్యమునందు నిష్ఠకలదు. ఆతఁడు సత్యమునకై తన సర్వస్వమును హోమ మొనర్చుటకు సిద్ధపడినాఁడు."

అని విని శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఉశీనరకుమారుఁడైన శిబిచక్రవర్తి చరిత్రమును గూర్చిన కథను మాకవశ్యము చెప్పవలయును. ఈకథాశ్రవణముచే నంతఃకరణము శుద్ధము కాఁగలదు. ధర్మమునందుఁ బ్రవృత్తి కలుగఁగలదు."

సూతుఁడిట్లనెను:- "మంచిది. స్వామీ! ఇప్పుడు నేను శిబిచక్రవర్తి కథను చెప్పవలయును. కాని ఇంక నేను తొందఱ పడవలయును. కావున సంక్షేపముగనే దానిని జెప్పెదను. మీరందఱును విద్వాంసులరు కావున మీకుమీరే దానిని విస్తారముగా భావించుకొనఁగలరు."

# ఉశీనరనందనుఁడు శిబిచక్రవర్తి

(౮౯౬)

శ్లో॥ శిబిర్వనః శమిర్దక్షశ్చత్వారోశీనరాత్మజాః ।
వృషాదర్భః సువీరశ్చ మద్రః కైకేయ ఆత్మజాః ॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౩ అ. ౩ శ్లో॥

వ. అందు నుశీనరునకు శిబి వనశమిదక్షులను నలువురుపుత్త్రులందు శిబికి వృషాదర్భ సువీర మద్రకేకయులు నలువురు పుట్టిరి.

శ్రీమహాంధ్ర భాగవతము.

స్వల్పవస్తువును త్యాగమొనర్పక మహావస్తువు ప్రాప్తింపదు. త్యాగము వలననే వస్తువు వృద్ధియగును. కృషీకుఁడు ముందుగా గింజలను మట్టిలోఁ గలుపును అనఁగా వానిని త్యజించును. అప్పుడాతనికొక గింజకు బదులుగాఁ జాలగింజలు లభించును. వ్యాపారి ముందుగాఁ దన దగ్గఱనున్న ద్రవ్యమును వెచ్చించును. అప్పుడాతనికి లాభము కలుగును. పరదేశవ్యాపారి అగాధ జలముయొక్క వక్షఃస్థలమును జీల్చుకొని యితర దేశములకుఁ బోవును తనరక్తమును జెమటగ నొసఁగును అప్పు డాతనికి లభించును. కాముకుఁడు కామినికొఱకు ప్రియాతి

కీర్తిని సర్వస్వమును త్యజించును ఈవిధముగనే ధర్మనిష్ఠుఁడు ధర్మ
మునకై తన సర్వస్వమును హోమమొనర్చును వాడేవగ
ముచు కరిగించెదరో దానిని ప్రాణప్రదముగ నెఱవేర్పుటకుఁ
ప్రయత్నించెదరు. ఈ నశ్వర శరీరమందును, క్షణభంగురము
లగు సాంసారిక విషయ భోగములందును నాశవంతములగు
ధనాదుల, నాశించియుండుటను మోహముకలవారి ప్రపంచ
ములకతీతమగు వస్తువు నెట్లు పొందగలరు? స్వర్గాదిలోకప్రాప్తి
కొఱకై సుఖములన్నిటిని త్యజింపవలయును భగవానుఁడు స్వర్గ
మునకు పోవునపుడే అతనిఁబొందుటకై ఇహలోక, పరలోక
వస్తు, కీర్తి సుఖములన్నిటిని త్యజింపవలయును. రాజ్య
మును, లోకమును, కీర్తియు, దారాపుత్రులను, సమస్త విషయ
భోగములను త్యజించి సత్యధర్మమును పాలింపఁగలిగినచో
నీ నాశవంతములగు తుచ్ఛ భోగములను త్యజించుటకు నను సచ
యపడువాఁడేవాఁడి బుద్ధిమంతుఁడు! కాని మూర్ఖులు, నారకీ
యులు, పైపై నకలు నసత్యమును బలుకుచుందురు. వారి
యభిప్రాయము:- 'చర్మము పోయినను జిల్లికానీ పోరాదు',
వారిట్లే సుఖదుఃఖముల ననుభవించుచు ఎనుబదినాలుగులక్షల
జీవరాసుల చక్రములోఁబడి తిరుగుచుందురు ధర్మము కొఱకు
సర్వస్వము నర్పించువారు తమ యశముల ధవళకీర్తిని శాశ్వత
ముగ భూమండలమున విడిచి దివ్యలోకములందానంద విహార
మొనర్చుచుఁ జివరకు పరమ పదమున కధికారులగుదురు.

సూతుఁడిట్లనెను:- "మునులారా! ఇప్పుడు నేను ఉశీనరనందనుఁడగు శిబిచక్రవర్తియొక్క పావన కథను జెప్పెదను. ఈతఁడు పుట్టియెన్నో యుగములైనను నీతనికీర్తి ప్రపంచమందు మహాప్రకాశముగ నున్నది. గంగ, యమున, హిమాలయము, సూర్యచంద్రులు, ఈసృష్టి యున్నంతవరకూడఁ గలదు శిబిచక్రవర్తి తన పుణ్యకర్మలచే సమస్త దివ్యలోకములను జయించెను భూలోకములోని సమస్త రాజ్యములను తన బాహుబలముచే జయించి, సపత్నజిత్తను బిరుదమును బొందెను. ఆతఁడు చేసిన యజ్ఞములకును, పుణ్యకర్మలకును దానములకును లెక్కయే లేదు. పృథివియొక్క రజఃకణములను మేఘములోని బిందువులను, ఆకాశములోని తారాగణమును, నక్షత్రములను, సమస్త జీవులయొక్క రోమములను, సప్తసముద్రములలోని జలబిందువులనైన లెక్కింపవచ్చును గాని శిబిచక్రవర్తి బ్రాహ్మణుల కెన్ని గోవుల నిచ్చినదియు, ఎన్ని సువర్ణముద్రల నిచ్చినదియు లెక్కించుట మిక్కిలి కఠినము ఆతఁడు చేసినన్ని యజ్ఞములు ప్రజాపతులు తప్ప ఇంకెవరును జేసియుండరు సముద్రములో నెన్ని జీవజంతువులు నివసించునో అన్ని గోవుల నాతఁడు దానము గావించెను ఆతని యజ్ఞములలో రండు, స్నానమొనర్చుము, తినుడు. తీసికొనిపొండను శబ్దములే వినఁబడుచుండెడివి. ఆతని యుదారతకు సంతసించి సదాశివుఁడాతని

నా. ప్రజ్ఞటికిని పట్టువడి పోషించుటకున్న గ్రహించెను. ఈ వరమును పొందఁగానే రాజు హర్షమునకు మేరలేకుండెను. అతఁడు రాజకోశాలలోని ధనరత్నములను కొల్లపెట్టు చుండెను. ఎవరికే వస్తువు కావలసియుండిన వారా వస్తువు నతనినుండి నిస్సంకోచముగఁ గొనిపోవచ్చునని చాటించెను. రాజకోశాగారము సదావ్రతమువలె రండి అర్థులను పిలుచుచుండెను. అతని ద్వారమునుండి యే యతిథియును నిరాశతోఁదిరిగి పోఁడు.

ఒకదినమున చక్రవర్తి కడకొక తేజస్వియగు బ్రాహ్మణుఁడు వచ్చెను. అతఁడు తన సభలోనికి వచ్చుటనుగాంచి రాజాతనికి శ్రద్ధాభక్తులతో నభినందనము కావించెను. ఆతని పాదములను కడిగి, విధ్యుక్తముగఁబూజించి, చేతులుజోడించుకొని నమ్రతతో రాజిట్లడిగెను. "ద్విజవరా! ఈదీనునిపై మీరెట్టి కృపనుజూపితిరి? నావలనఁ గావలసిన సేవయేదైన నున్నచో నాజ్ఞాపింపుఁడు"

బ్రాహ్మణుఁడిట్లనెను:- "రాజా! నేను నీకడకొక కార్యార్థినై వచ్చితిని."

రాజిట్లనెను:- "ఆజ్ఞాపింపుఁడు స్వామీ! నాధన ప్రాణములును, సర్వస్వమును బ్రాహ్మణుల కొఱకును నతిథుల కొఱకే."

బ్రాహ్మణుఁడిట్లనెను:- "రాజా! నేనాఁకలిచేఁజచ్చు చున్నాను. ఆహారము కొఱకై నీకడకు వచ్చితిని"

రాజత్యంత నమ్రతతో నిట్లనెను:- "ప్రభూ! నావద్ద షడ్రసోపేతములగు ఛప్పన్నారు (56) వ్యంజనములు కలవు. మీరెట్లు భోజనము చేయుదురో ఆజ్ఞాపింపుఁడు"

బ్రాహ్మణుఁడిట్లనెను:- నాకట్టి భోజనమక్కఱలేదు. నేను రాక్షస సంప్రదాయమునకుఁ జెందినవాఁడను. నాకు మాంస భోజనమొసంగుము."

రాజుదైన్యముతో నిట్లనెను:- "మాంసమును సిద్ధముగ నున్నది మృగమాంసమా, శూకరమాంసమా, శశకమాంసమా, అజాదిజంతువుల మాంసమా? మీకేమాంసము కావలయునో చెప్పుఁడు."

బ్రాహ్మణుఁడిట్లనెను:- "రాజా! వీనిలో నేమాంసమును నాకిష్టములేదు. నాకు నరమాంసము కావలయును."

రాజిట్లనెను:- "వధశాలలో నరమాంసమును దొరకఁగలదు."

బ్రాహ్మణుఁడిట్లనెను:- "అట్టి నరమాంసము నాకక్కఱలేదు నేను రాజపుత్రుని మాంసమును దినెదను. నీవు నీ

నేనేకైకపుత్రుని స్వయముగఁజంపి, మాంసమును వండి తెచ్చిన యెడల దానిని నేను దిని తృప్తుఁడనయ్యెదను.''

రాజుమిక్కిలి యానందమును బ్రకటించుచు నిట్లనెను: "స్వామీ! నాయదృష్టము, నాపుత్రుని యదృష్టము. నేఁడాతఁడు రాజకులమునఁ బుట్టినందులకు సార్థకతను జెందినాఁడు. ఆతని శరీరము మీసేవకు వినియోగపడుట యదృష్టము. స్వామీ! దీని ద్వారా ధర్మోపార్జన మొనర్చుటయే యీ మాంసాస్థియుక్తమగు శరీరమున కేకైకఫలము. ఈమానవ దేహముచేఁ గైతవరహిత ధర్మోపార్జనము జరుగుచో నీశరీర మొకరోజు జీవించినను ధన్యతయే. దీనికి విపరీతముగఁ జక్కని స్వాదిష్ట పదార్థములను దినుచు, మాంసమును బెంచుచు, వానివలన మలమును బెంచుచుఁ బాపభూమిని నపావన మొనర్చుచుందురు. ఇట్టి శిశ్నోదర పరాయణులగు బురుషులు కల్పములవఱకు జీవించిన నేమిలాభము స్వామీ! మీరిచ్చట కూర్చుండుఁడు. నేనిప్పుడే నాపుత్రుని మాంసమును వండి తెచ్చెదను.''అనిపలికి రాజచ్చటనే బ్రాహ్మణునిఁగూర్చుండఁ బెట్టి అంతఃపురము లోనికిఁబోయెను. అచ్చట నాతఁడు తన రాజకుమారుఁడగు వృషాదర్భుని తనచేతులతోఁ గోసి మాంసమును దన చేతులతో వండెను.''

సూతుఁడిట్లనెను:- ''స్వామీ! మీరు దీనికాశ్చర్యము చెందకుఁడు. సత్యవ్రతమును స్వీకరించినవారికి స్త్రీ, ధన,

ప్రకాశములత్యంత తుచ్ఛపదార్థములు. అట్టివానికి తన పుత్రి నకును, మేకపిల్లలకును భేదముండదు. మనము మాయాచక్ర మునఁబడి మోహావేశమున ఆసక్తివశమున నొకనిని మనవా నిఁగాఁదలఁతుము, మఱియొకని పరాయివానిఁగాఁ దలఁతుము కాని సన్నిష్ఠావంతులగువారు సమస్తమును ప్రభుసేవోప కరణములుగఁ దలఁచుచుందురు భగవానుఁడొసంగినది భగవం తునకును, భాగవతులకును వినియోగించు నిమిత్తమే. స్వామీ! ఒక యాచార్యుఁడుండెను ఆతనికొక నిష్ఠఁగలిగిన శూద్రశిష్యుఁడుండెను. ఆచార్యుఁడాతనిని మిక్కిలి ప్రేమించు చుండెను. ఆచార్యుఁడు కొంచెము వృద్ధుఁడయ్యెను. అందు వలన నాతఁడాతని భుజముపైఁ జేయివైచి పోవుచుండెడివాఁడు దీనివలన నాతని ఉచ్చజాతిశిష్యులు లోలోనఁ గుళ్ళుకొనెడు వారు. సర్వజ్ఞుఁడగు నాచార్యుఁడు వారి మనస్సులోని భావ ములను గ్రహించెను. గురువుచేఁ బ్రేమింపఁబడు నాశూద్రున కొక యుపపత్ని యుండెను. ఆతఁడామెను మిక్కిలి ప్రేమిం చెడువాఁడు. ఒకనాఁడాచార్యుఁడితర భాగవతోత్తములతో నిట్లనెను:– "రాత్రియందీ శూద్రభక్తుని యుపపత్ని నిద్రించు నప్పుడు మీరందఱును బోయి, ఆమె శరీరముమీఁదఁగల ఆభరణములను దీసికొనరండు."

ఆచార్యుని యీ యాజ్ఞననుసరించి అన్యశిష్యులత్యంత హర్షమును జెందిరి. ఆశూద్రభక్తుఁడింటలేఁడు. ఆతనిభార్య

నిద్రించుచుండెను. నిద్రయెక్కడిది? కన్నులు మూసుకొని, ఒక ప్రక్కకు వత్తిగిలి పరుండియుండెను. ఆచార్యుని యాజ్ఞచే నా భాగవతులందఱును బోయిరి వారు మెల్లమెల్లఁగా నామె శరీరమునుండి బహుమూల్యములగు నాభరణములను వలుచు కొనిరి. ఒక ప్రక్క ఆభరణముల నన్నిటికి వలుచుకొనుట పూర్తికాఁగానే ఆమె యింకొకప్రక్కకు వత్తిగిలెను. ఆమె మేలుకొన్నదని శిష్యులనుకొని వెంటనే పాఱిపోయిరి. భక్తుఁ డింటికివచ్చి తన భార్యనిట్లడిగెను:- నీశరీరముపై నొకప్రక్క నున్న ఆభరణము లేమైనవి?''

ఆమె యిట్లనెను:- ''కొందఱు వైష్ణవ భాగవతులు వచ్చిరి. వారు నాశరీరముమీఁది ఆభరణములను వలుచుకొని కొనిపోయిరి.''

అత్యంతానందముతో భక్తుఁడిట్లనెను:- ''అయితే వారు రెండవప్రక్క ఆభరణముల నేలవిడచి పోయినారు?''

భార్యయిట్లనెను:- ''నేను వత్తిగిలితిని. అప్పుడు వారు పాఱిపోయిరి.''

కనఁడి భక్తుఁడిట్లడిగెను:- ''నీవేల వత్తిగిలితివి?''

భార్యయిట్లనెను:- ''ప్రాణనాథా! రెండవప్రక్క ఆభరణములనుగూడ వైష్ణవులు వలుచుకొందురు గదాయని నేను వత్తిగిలితిని.''

గర్జించి భక్తుఁడిట్లనెను:- "నీవు స్వయముగ వచ్చి నా నవసరమేమి వచ్చినది? ఈ దేహము, ధనము, బంధుజనులు, మన సర్వస్వమును వైష్ణవులకే వారిష్టము వచ్చినట్లు వాడు కొనుటకు ప్రకల్పించుకొనుటకు కాదా? నీకింకను వైష్ణవ నిష్ఠ కుదురలేదు" అప్పటికి అతఁడు వెంటనే ఆమెను బహిష్కరించెను. ఆచార్యస్వామి విషయమును వినఁగానే తన ఉన్నతాభిమానము గల భక్తునితో నిట్లనెను:- "చెప్పుఁడు మీలో నెవరైనను భగవద్భక్తులయెడల నిట్టి నిష్ఠకలదా?" ఇది విని వారందఱును లజ్జితులైరి. ఆదినమునుండి అతని నత్యధికముగ నాదరించు చుండిరి."

సూతుఁడిట్లనెను:- "పావన మునులారా! శిబిచక్రవర్తి తన చేతులతోఁ దన కడుపునఁబుట్టిన కుమారుని నట్లు చంపి మాంసమును వండెనని మీరు సందేహింపవలసిన పనిలేదు. సాధువులకు దుస్సాధ్యమగు కార్యమేమున్నది? తమ నిష్ఠ కొఱకు సాధువులు సమస్తమును జేయఁగలరు."

శౌనకుఁడిట్లడిగెను:- "అయితే సూతా! తర్వాతనేమైనది? ఆబ్రాహ్మణుఁడా బాలకుని మాంసమును దినినాఁడా? అతఁడు బ్రాహ్మణుఁడా? రాక్షసుఁడై యుండనోపు. ఇట్టి రాక్షసుని యెడలను భక్తి కలిగియుండుట నిజముగ నత్యంతాశ్చర్యజనకమగు విషయమే."

సూతుఁడిట్లనెను:- "స్వామీ! అట్లుండుట మిక్కిలి కష్టమే. ఇతిహాసమందు హరిశ్చంద్ర, దధీచి, శిబి మొదలగు వారి వృత్తాంతములు కలవు. ఆతఁడు తనపుత్రుని మాంస మును వండి తెచ్చెను. కాని బ్రాహ్మణుఁని గూర్చుండఁబెట్టిన చోట బ్రాహ్మణుఁడు లేఁడు. అత్యంతశంకిత చిత్తముతో వండిన పుత్రుని మాంసమును శిరముపై నిడుకొని రాజా యతిథియగు ద్విజుని నలుదిశల వెదుకసాగెను. కాని ఆతని జాడదొరక కుండెను. ఇంతలోనే ఒక రాజభటుఁడు వచ్చి యిట్లనెను:- "ప్రభూ! రాజకుమారుని మాంసమునడిగిన బ్రాహ్మణుఁడు మీరు వచ్చుట ఆలస్యమైనదని రాజభవనమునకును, కోశాల యమునకును, అన్యస్థానములకును క్రుద్ధుఁడై నిప్పును బెట్టి నాఁడు బహుమూల్యములు కల సామగ్రులన్నియును భస్మ మగుచున్నవి" ఇది వినఁగానే మహారాజు విచలితుఁడయ్యెను. ధైర్యముతో నీమాటను వినఁగానే ఆయతిథి ద్విజుని సమీప మునకుఁబోయి. అత్యంత నమ్రతతో నిట్లనెను:- "స్వామీ! నాయపరాధమును క్షమింపవలయును వచ్చుటలో నాలస్య మైనది. మీయాజ్ఞానుసారముగ నేను నాపుత్రుని మాంస మును వండి తెచ్చితిని. మీరు దీనిని ప్రేమతోఁ దినుఁడు"

బ్రాహ్మణుఁడు, గుడ్డను దొలఁగించి పళ్లెరములోనున్న మాంసమును గాంచి, కుపితుఁడై యిట్లనెను:- 'నీవే యీ మాంసమును దినవలయునని నేనాజ్ఞాపించుచున్నాను "

బ్రాహ్మణుని యీమాటలను విని రాజేమియును వెనుకాడక శాస్త్రోక్తముగ యాజ్ఞచేఁ దనపుత్రుని మాంసమును దినుటకుద్యుక్తుఁడయ్యెను. అతఁడు పిల్లవాని పుఱ్ఱెనుదీసి మాంసమును దినుటకుద్యుక్తుఁడు కాఁగానే బ్రాహ్మణుఁడు నవ్వి చేయి పట్టుకొని యిట్లనెను:– "రాజా! యథార్థముగ నీవు క్రోధమును జయించితివి వాస్తవమున నిష్కల్మషమైనది నీవీభగవంతుని మాయనుండి తరించితివి. నేను సాక్షాత్తుగఁ జతురాననుఁడగు బ్రహ్మను. నీధైర్యమును బరీక్షించుటకై నా నెలవును వీడి నీకడకు వచ్చితిని. నీవతిథుల సేవకై సమస్తమును జేయఁగలవని తెలిసికొంటిని. బ్రాహ్మణులకు సంభవాసంభవములగు వస్తువుల నీయఁగలవు." ఇట్లుపలికి బ్రహ్మ తన నిజస్వరూపమును జూపి యంతర్ధానుఁడయ్యెను. ఆతనిచే ఖండింపఁబడిన పుత్రుఁడే వస్త్రాభూషణములచే నలంకృతుఁడై యెదురుగా వచ్చుచుండుటనుగాంచెను. తానేపుత్రునిఁ జంపినాఁడో ఆతఁడే మరల వచ్చుటనుగాంచి రాజిది భగవత్కృపయని తలఁచెను.

బ్రాహ్మణుఁడంతర్హితుఁడు కాఁగానే సభలోఁ గూర్చుండిన రాజుతో సభాసదులిట్లడిగిరి:– "ప్రభూ! మీరిట్టి కఠినకార్యమేకోరికతోఁ జేసినారో అడుగఁదలఁచుచున్నాము? యశఃప్రతిష్ఠాభిలాషతో నిట్టి దుస్సాహసము నొనర్చినారా?"

ఇదివిని సంతోషముగ శిబియిట్లనెను:- 'నాయనలారా! నేనేదాన మొసంగినను, యజ్ఞాది శుభకర్మలాచరించినను యశః కీర్తి ప్రతిష్ఠలకొఱకు కాదు. నాకు దీనిమూలమున నేదైన నన్యాశాంతి మనస్సుఖము ప్రాప్తింపవలయునని కాదు. దానమొసంగుట సనాతనధర్మముగ నెంచఁబడినది. పుణ్యాత్ములు దానము చేయుచుండెడివారు. ఈభావనముతోడనే నేను నిష్కామముగ నేను దీనినాచరించుచున్నాను. దొంగస్వభావ వశమున దొంగ తనమెట్లు చేయుచున్నాఁడో. మద్యపానమొనర్చువాఁడు మద్యపానమొనర్పక యెట్లుండఁజాలఁడో, అట్లే దానమొసంగుట నాకు స్వభావసిద్ధమైనది. దానిలో నాకు ప్రయోజనమేమియును లేదు. నేను దీనికి బదులుగా దేనినిఁ గోరుటయును లేదు.''

సూతుఁడిట్లనెను:- "మునులారా! రాజు పలికిన యీ నిష్కపట సత్యవాక్యములను విని సభాసదులందఱును బరమానందమును జెందిరి. చక్రవర్తియొక్క యీ నిష్కామ వృత్తిఁ గాంచి సురపూజితుఁడును బ్రహ్మపుత్రుఁడునగు దేవర్షి నారదుఁడును జకితుఁడై తాను రాజర్షియగు శిబి సమ్ముఖమున నిలుచుండఁదగనని భావించుకొనెను."

ఇదివిని శౌనకుఁడిట్లడిగెను:- "సూతా! నారదుఁడు భగవదవతారముగదా! అతఁడు తాను శిబికంటె హీనుఁడనని యేలననుకొనెను. అతఁడిట్లేల పలికినాఁడు? కృపతో మాకీ కథాప్రసంగమును జెప్పుఁడు."

అంతనూతుఁడిట్లనెను:_ "రాజా! ఒకసారి యజ్ఞము నొనర్చి విశ్వామిత్రుని అష్టకుఁడనుపుత్రుఁడు విమానము నెక్కి స్వర్గమునకుఁ బోవుచుండిరి. ఆతని వెంటనాతని సోదరులు ప్రతర్దనుఁడు, వసుమనుఁడు. ఔశీనరుఁడగు శిబిచక్రవర్తియునుండిరి. మార్గములో వీరినందఱను నారదమహర్షి కలిసికొనెను వీరందఱును నారదుని సత్కరించి యిట్లనిరి:_ "స్వామీ! మీరును మావెంట స్వర్గమునకు రండు మాట్లాడుకొనుచుఁబోవుచుండిన దారిలో నానంద ప్రాస్తావికము కాలము గడుపఁగలము"

నారదుఁడు సంచారియేకదా! ఆతనికి దీనిలో హాని యేమికలదు? అందువలన నాతఁడును వెంటఁబోయెను మాటలలో నొకఁడిట్లనెను.- "స్వామీ! మానలుగురిలో నందఱకంటె ముందుగా స్వర్గమునుండి చ్యుతులగువారెవరు?"

నారదుఁడిట్లనెను:_ "నాయనా! అష్టకుఁడే అందఱకంటె ముందుగ స్వర్గమునుండిచ్యుతుఁడై యీభూమిమీఁదకు రాఁగలఁడు"

ఆతఁడిట్లనెను:- "అట్లేల స్వామీ!"

నారదుఁడిట్లనెను:_ "ఒకనాడి నేనష్టకుని రాజధానికిఁ బోయితిని. మఱినాఁడీతఁడు నన్ను సుందర సువర్ణమం

మీద రథముంగా గూర్చుండఁబెట్టుకొని వాయువేగమున గొని పోయెను. అప్పుడు నేను లక్షలకొలఁది గోవులు మేయుచుండు టను గాంచితిని. ఈ గోవులెవరివని నే నడిగితిని"

అష్టకుండు గర్వముతో నిట్లనెను:- "స్వామీ! ఈ గోవులు నేను బ్రాహ్మణులకు దానమొసంగినవి దీనివలన నాకు పుణ్య లోకప్రాప్తి గాఁగలదు." రాజు తననోటఁ దన దానమును గూర్చి ప్రశంసించుకొనెను, కావున నితఁడు ముందుగా భూమి మీఁదికి రావలసియుండును."

అంతట నాలోకించిన ముగ్గురిలో నింకొకఁడిట్లనెను:- "అయితే, మా ముగ్గురిలో మును ముందుగా భూమిమీఁదికి వచ్చున దెవరు?"

నారదుఁడిట్లనెను:- "మీలోఁ బ్రతర్దనుఁడు ముందు గా స్వర్గమునుండి చ్యుతుఁడు గాఁగలఁడు. ఈతని కథను గూడ వినుఁడు. నేనెల్లప్పుడును దిరుగుచుందును నేను జూడని రాజు లేఁడు. ఒకసారి నేనితని కడకుఁ బోయితిని. నేను దిరుగకుండఁ జాలను. ఈతఁడును నన్ను రథముమీఁదఁ గూర్చుండఁబెట్టు కొని వాహ్యాళికిఁ గొనిపోయెను. రథమునకు నాల్గు గుఱ్ఱములు కట్టఁబడెను. క్రమముగ రాజు కడకువచ్చి నల్గురు బ్రాహ్మణులు నాల్గు గుఱ్ఱములను యాచించిరి. రాజందఱతో నిట్లనెను:-

"మాయింటికడనుండి పుష్పములను గొనిపోవుచు" వారందరును వచ్చుటవే గొనుటకురాఁగా నొకచిత్రరాత్రి నొకనికి నాలుగు పుష్పములను దానమొసంగెను. ఈతఁడు దానమొసంగినాఁడు కాని వారడుగఁగా సంకోచవశమున నిచ్చినాఁడు. కావున మీయుర్విలో నీతఁడుముందుగా భూమిమీఁదకు రాఁగలఁడు"

అంతమిగిలిన యిద్దరిట్లడిగిరి:- "మాయిద్దరిలో మును ముందుగా స్వర్గమునుండి చ్యుతులగు వారెవరు?"

నారదుఁడిట్లనెను:- "వసుమనమహారాజే ముందుగా భూమిమీఁదకు రాఁగలఁడు. దీనికి కారణమును వినుఁడు. ఎప్పటికు బోఁదలఁచిన నప్పటికుఁబోఁగల పుష్పకరథమను రథమొకటి యీతనికడఁగలదు. ఈరాజుకడనుండి యీరథమును నేఁ గొనితెచ్చుకొనవలయునని నాకు కోరిక కలిగెను. నేనితని నడుగఁగా నాతఁడిట్లనెను - 'స్వామీ! ఈరథము మీదేకదా, మీకిష్టమువచ్చినపుడు కొనిపోవచ్చును.' మరల నేను వచ్చి అడిగితిని అప్పుడును నాతఁడిట్టి తప్పించుకొను సమాధానమునే చెప్పెను:- "చేయి దాటనీయఁగూడదు. దుష్టు నెదురొడ్డన వలయును. పక్షివ్యాపారములలోఁ బ్రవేశింపరాదు. సున్నపు బట్టీలో చేయిపెట్టరాదు. నీడబ్బును నీవు కాపాడుకొనవలయును."

ఈవిధముగ నాకుఁ గాదనలేదు కాని రథమునీయలేను. కావున మీరిద్దఱిలో నీవసుమనుఁడే ప్రథమమునఁ బృథివిపైకి రాఁగలఁడు,

ఇదివిని ఒకఁడిట్లనెను:— “సరియే, కానిండు. ఈశిబిచక్రవర్తియును మీరును స్వర్గమునకు వెళ్ళెదరనుకొనుఁడు. మీలో ముందుగా నెవ్వరు పతనము కాఁగలరు?”

నారదుఁడిట్లనెను:— “నాయనా! శిబికంటె ముందుగా నేనే పతనమయ్యెదను. శిబిచక్రవర్తికిఁగల ధైర్యసాహసములును, సత్యబలములును నాలోలేవు. శిబికిఁగల నిష్ఠ నాకెట్లు రాఁగలదు? ఆతఁడెంతకర్మ నొనర్చినను నిష్కామభావముతోఁ గర్తృత్వబుద్ధిలేకఁ జేయును. ఆతఁడు ఫలేచ్ఛచేఁ గార్యములొనర్పఁడు. ఆతఁడుదారతయందును, సద్గుణములందును, త్యాగశీలతలందును, సమస్త సత్పురుషులలో శ్రేష్ఠుఁడు. ఈవిషయమును నేను చాలసార్లు చెప్పియుంటిని. ఒకసారి ఒక మార్గమందు శిబివంశపు మహారాజగు సుహోత్రుఁడును, నీతఁడును నొకరొకరు మార్గము నడ్డగించుకొని నిలుచుండిరి. దైవయోగమున భ్రమించుచు నేనచ్చటకు వచ్చితిని “మీరొకరినొకరు మార్గము నడ్డగించుకొని నిలుచుంటిరేల” యని నేనడిగితిని.

సుహోత్రుఁ డిట్లనెను:- "మేమిద్దరమును సమానులమే; చిన్నరాజు పెద్దరాజునకు మార్గమునొసంగును. కావున నేనీత నికి మార్గము నొసఁగుటలేదు, నాకీతఁడు మార్గమిచ్చుటలేదు."

అంత నేను సుహోత్రునితో నిట్లంటిని:- "రాజా! శిబి చక్రవర్తి చరిత్ర నీచరిత్రకంటె గొప్పది." ఇది విని సుహోత్రమహారాజీతనికి ప్రదక్షిణ మొనర్చి మిక్కిలి ఆదర సత్కారములతో నీతనికి మార్గము నొసంగెను. కావున నేనును నీతనికి సమానుఁడనుగాను. పుత్రుని జంపి, స్వయముగ వండి, అతిథి సత్కార మొనర్చుటయును, భవనమునకు నిప్పంటించినను మనస్సున నిసుమంతైన విచారము రానీయకుండుటయును నెంతో ధైర్యకార్యము."

సూతుఁ డిట్లనెను:- "మునులారా! ఈవిధముగ దేవర్షియగు నారదుఁడును శిబిచక్రవర్తి ధైర్యమును బ్రశంసించి నాఁడు. ఇప్పుడు మీరు శిబిచక్రవర్తి తర్వాత వంశవృత్తాంతమును గూర్చి వినుఁడు."

# అనువంశీయ బలిసంతతి

(౨౯౨)

శ్లో॥ శిబేశ్చత్వార ఏవాసన్ స్తితిక్షోశ్చ రుశద్రథః।
తతో హేమోఽథ సుతపా బలిః సుతపసోఽభవత్।
అంగ వంగ కళింగాద్యాః సుహ్మపుండ్రాంధ్ర సంజ్ఞితాః॥
జజ్ఞిరే దీర్ఘతమసో బలేః క్షేత్రే మహీక్షితః॥

శ్రీభాగ. ౯ స్కం ౨౩ అ. ౪,౫ శ్లో॥

వ. తితిక్షునకు రుశద్రథుండు రుశద్రథునకు హేముండు హేమునకు సుతపుండు సుతపునకు బలియుఁబుట్టె నాబలివలన నంగ వంగ కళింగ సింహ పుండ్రాంధ్రులను పేర్లుగలవా రాఱ్వురు కుమారులు పుట్టిరి.

వంశోచ్ఛేదమైనప్పుడు ధర్మపూర్వకముగ కామభావరహితముగ నొక ద్విజునిద్వారా వంశపరంపరను నిల్పుకొను నాచారము పూర్వముకలదు దోషము భావముచేఁగలుగును. ఒకేకార్యము అది శుద్ధభావముతోఁ జేయఁబడిన, నది అనుచితముగఁ గనఁబడినను నుచితమే యగుచున్నది. అశుద్ధభావమునఁ జేయఁబడినదగుచో నుచితమైనదైనను, నుత్తమమైనదైనను హేయమైనదే కాఁగలదు. తపము శ్రేష్ఠమైనదే; కాని దంభముచేతను, ద్వేషముచేతను, ప్రాణులకు కష్టమును గలిగించుటకుఁ జేసినదైనచో నది ఉత్తమకార్యమైనను నధమ

మైన దేశాంగలను, బలవంతముగ నితరుల ధనమునపహరించుట నింద్యకార్యము; కాని దిగ్విజయము చేసి, యజ్ఞము కొఱకును, పరరాజులమీఁదకు దండెత్తిపోవుటయు, వారిధనమును బలవంతముగ గ్రహించుట నిందనీయము కాదని చెప్పఁబడను, కావున సుఖదుఃఖములందు భావమే ప్రధాన కారణముగ నున్నది.

సూతుఁడిట్లనెను:- "మునులారా! నేను ఉశీనర సుతుఁడగు శిబిచక్రవర్తి చరిత్రమును మీకుఁ జెప్పితిని. ఉశీనరునకుఁ దితిక్షుఁడను తమ్ముఁడు కలఁడని నేనిదివఱకే చెప్పియుంటిని. ఇప్పుడాతని వంశమునుగూర్చియు వివరణ మొసఁగెదను. తితిక్షువునకు రుశద్రథుఁడను పుత్రుఁడు పుట్టెను. రుశద్రథుని సుతుఁడు హేముఁడు. హేముని సుతుఁడు సుతపుఁడు. మహాభాగుఁడగు సుతపునకే సమస్త ధర్మములు తెలిసినవారిలో సర్వశ్రేష్ఠుఁడగు బలి జన్మించెను. మహారాజు పత్ని పేరు సుదేష్ణ. సుదేష్ణ పరమరూపవతి సుకుమారి, పతిపరాయణ, సతీసాధ్వియగు రాణి. మహారాజునకు సంతానము లేకున్నను నాతఁడు రెండవ వివాహము చేసుకొనలేదు మహారాజునకు సంతానాశపోఁగానే ఆతఁడు తన క్షేత్రమందు దీర్ఘతముఁడను మహాముని వలన అంగ, వంగ, కళింగ, పుండ్ర, సుహ్మ, ఆంధ్రులను నాఱుగురు పుత్రులను గనెను. ఆక్షేత్రమునందింకను పుత్రులు పుట్టిరి వారు బ్రాహ్మణులైరి."

ఇదివిని శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఈ దీర్ఘతమ మహాముని యెవరు? ఈతనికిని బలికిని సమావేశమెచ్చట నైనది? ఈతఁడు బలిక్షేత్రమున క్షత్రియులను బ్రాహ్మణులను నెట్లుత్పన్నము గావించెను, దయతో నీకథను వినిపింపుము."

సూతుఁడిట్లనెను:- "స్వామీ! ఇట్టి కథలను మీరు నన్ను నడుగుచుండుట మంచిది. ఋషులు ఏపట్టుపట్టిన నాపట్టులోనే యుందురు. ఏది తలఁచిన దానిలోనే నిలిచియుందురు. వారేది చెప్పిన నదియే ధర్మమగును. స్వామీ! మీరు తపఃప్రభావముచే సమస్తమును జేయఁగలరు. తపస్సులో గొప్పసామర్థ్యమున్నది. ఈవిషయమును నేనిదివఱలోనే దుష్యంతసుతుఁడగు భరతుని ప్రసంగమునఁ జెప్పితిని. అంగిరునకు ఉతథ్యుఁడు, బృహస్పతి, సంవర్తకుఁడను ముగ్గురు పుత్రులుండిరి. ఉతథ్యమహర్షి భార్య పేరు మమత. బృహస్పతి భార్యపేరు తార. సంవర్తకుఁడు బృహస్పతి మూలమున గృహమునువీడి అవధూతయయ్యెను. ఈసంవర్తకుఁడే మరుత్తుచే యజ్ఞమును జేయించెను. అయితే దీర్ఘతముఁడు ఉతథ్యమహర్షి యొక్క పుత్రుఁడు. బృహస్పతి శాపముచే నీతఁడు తల్లికడుపులోనే అంధుఁడై పుట్టెను, ఉత్పన్నుఁడు కాఁగానే యీతఁడు సంస్కారవశముచే వేదవేదాంగములన్నిటినిఁ జదివెను. ఈతఁడు వివాహయోగ్యుఁడు కాఁగానే ఉతథ్యమహాముని కితని వివాహము విషయమై చింతకలిగెను;

కాని పుట్టుగ్రుడ్డికి పిల్లనిచ్చువాడెవడు? ఇదియొక కఠిన సమస్య యయ్యెను. ఆసమయముననే ఒకబ్రాహ్మణునకుఁ బ్రద్వేషి యను యువతీపుత్రిక యుండెను ఆమె మిగుల రూపవతి; కాని స్వభావమున ముక్కోపి. ఆమెస్వభావమువలన బ్రాహ్మణ కుమారులలో నెవఁడును నామెను వివాహమాడలేదు. ఆమె యిట్లనుకొనెను:- "కానిమ్ము. దీర్ఘతముఁనే నాపతిగా వరించె దను. చదివిన విద్వాంసుఁడుగదా! కన్నులున్నవాఁడైనచో మాటిమాటికిని దప్పులు పట్టుచుండును. గ్రుడ్డివాని నెచ్చటఁ గూర్చుండఁబెట్టిన నచ్చటఁ గూర్చుండును; ఎచ్చట పరుండు మనిన నచ్చటఁ బరుండును" ఇట్లాలోచించుకొని ప్రద్వేషి దీర్ఘతముని దనపతిగాఁ జేసికొనెను,

దీర్ఘతముఁడంధుఁడైనను మిక్కిలి రతిప్రియుఁడు. సురభిపుత్రుఁడగు వృషభుని వలన పిరు గోధర్మమునుగూర్చి శిక్షణమును బొందెను శీలసంకోచములు కన్నులలోనేయుండును కన్నులే లేనివాఁడు శీలసంకోచములెట్లు చేయఁగలఁడు. కావున నాతఁడాశ్రమమందే అందఱ సమక్షమున గోధర్మాచరణ మొనర్పసాగెను. ఆశ్రమముదగ్గఱనున్న మునులిట్లనిరి:- "ఈ దీర్ఘతముఁడు లోకమర్యాద నేమియును పాటించుటలేదు. కావున నీతని సమాజమునుండి బహిష్కార మొనర్పవల యును" అనుకొని మునులాతనిని వదలివైచిరి.

ఈతని వాక్యకర్కశత. ఆమెకు పుత్రులుపుట్టినఅకాల నిర్ఘోషించి తనవాతనిట్లనెను:- "పతివ్రాజచక్రవ్యావిూ! నేను బలుకు ఈకఠిన మాటలను వినుము ఇంక మనకిద్దరకును కుదరదు."

దీర్ఘతముఁడిట్లడిగెను:- "ఏలకుదురదు? నాలో నేమి లోపమున్నది?"

గర్జించి ప్రద్వేషి యిట్లనెను:- "నీలో నన్నియును లోపములే. పురుషుఁడు స్త్రీకి భర్తగాఁ జెప్పఁబడినాఁడు; కీలకముగా నాతఁడాతని భార్యను, పిల్లలను భరణపోషణ మొనరించును నీవు నన్ను భరింపవలసియుండఁగా, పైఁగా నేనునిన్ను నీజఅ పుత్రులను భరింపవలసి వచ్చుచున్నది. పాలించుటచేతనే పురుషునకుఁ బతియను సంజ్ఞ కలిగినది. నీవు నన్నుఁ బాలించుటయును లేదు. భరించుటయును లేదు. కావున నీకిష్టమున్న చోటకు వెడలిపొమ్ము నాకిష్టమువచ్చిన చోటు నకు నేను బోయెదను."

దీర్ఘతముఁడిట్లనెను:- 'అయితే, నీవొక పనినిఁ జేయుము నన్నునీవు ధనికుఁడగు క్షత్రియునికడకు గొనిపొమ్ము అతనికడ నేను కొల్లగధనమును యాచించి తెచ్చినీకిచ్చెదను''

వ్యంగ్యస్వరమునఁ జేతులను ద్రిప్పుచు, సైగలు చేయుచుఁ బ్రద్వేషి యిట్లనెను:- "నాకు నీధనము గినములతోఁ

బనిలేదు. అటువలెఁ గొంచెమును గొనిపోయినట్లు నీశక్తిని బట్టుకొని నేను రాజభటుల భిక్షనెత్తుకొనఁబోఁబోను. ఇఁక నీకును నాకును గుదురదు. నీకిష్టమున్నచోటికి నీవుపొమ్ము, నాకిష్టమున్నచోటునకుఁ నేను బోయెదను."

దీర్ఘతముఁడను నేమియును దీసిపైచినవాఁడుకాఁడు. అతఁడును దపస్వియగు మునిరాఁ. అతనికినిఁ గోపమువచ్చెను అతఁడిట్లనెను:- "నీవు నన్నిట్లు వదలిపోఁగలవు?"

ప్రద్వేషి యిట్లనెను:- "నీవు నన్నుఁ గొంటివా? నాకిష్టమున్నచోటునకుఁ బోయెదను."

దీర్ఘతమ మహాముని యిట్లనెను:- "నీకు నీరూపము మీఁద మిక్కిలి అభిమానము కలదు. ఇంకొకనికడ నుండి వచ్చునని నీవు తలఁచితివి కాఁబోలు. చూడుము. నేఁటినుండి నేనొక నియమము నేర్పఱచెదను. ద్విజపత్ని జీవస్థితిలోను మఱియొక భర్తనుగట్టుకొనకుండునుగాక! ఆమె పతిత్యజించినను జచ్చినను నాతనికి సంబంధించియే ఆమె యుండవలయును. అట్లుగాక అన్యథా ఆచరణ మొనర్చుచో నామెకు జనములో నిందకలుగుఁగాక!"

ప్రద్వేషి కోపము మితిమించెను. ఆమె తన యువక పుత్రులతో నిట్లనెను:- "పిల్లలారా! సక్షుసుఁడగు నీ మీ తండ్రినిఁబట్టుకొని గంగలో వదలిరండు."

ముని పుత్రులను నాయంఘుని స్వభావమునకు భిన్ను లై యుండిరి. అందువలనఁ దల్లి చెప్పఁగానే వారాతనినిఁ బట్టుకొని పోయిరి. ఎంతైనను దండింపరా! అందువలన గంగలో నాతనిని ముంచలేరు కాని ఒక చిన్న నౌకయందా విని బంధించి శ్రావణ భాద్రపదములలోని నిండుగంగా ప్రవాహమందు ఆతని నిరాధారముగ వదలి యిట్లనిరి:- 'తండ్రీ! ఇక్కడను మీయదృష్టమున్న చోటునకుఁ బొందు''

మునియంఘుఁడు. జ్ఞాని ఏమియును మాటలాడక మెదలక నౌకలోఁ గూర్చుండెను. నౌకకొట్టుకొని పోవుచుఁ గాశికంటెఁ జాలదూరముగ బలియా సమీపమునకుఁ జేరుకొనెను. ప్రాతఃకాలమయ్యెను. ముని యేమియును మాటలాడలేదు ఆదేశమయమునకు సుతపుని సుతుఁడు బలి అచ్చటకు గంగాస్నానమునకై వచ్చెను మునినౌక రాజు సమీపమునుండియే పోవుచుండెను. నౌకపై వల్లకారి లేకుండుటను గాంచెను. ఎవరో మనుష్యుఁడు దానిమీఁద బంధింపఁబడి యుండెను వెంటనే ఆతఁడు నౌకను బట్టుకొని, బంధింపఁబడిన మునిని విడిపించి యిట్లడిగెను:- "స్వామీ! మీరెవరు? ఈ నౌకయందు మిమ్మెవరు బాధించినారు?"

ముని యిట్లనెను:- "రాజా! నేను మహర్షియగు అంగిరుని పౌత్రుఁడను. ఉతథ్యమహాముని పుత్రుఁడను. నన్ను

దీర్ఘతముఁడనుము. అజ్ఞానులగు నాపుత్రులు తమ తల్లి చెప్పఁగా నేనంధుఁడనని తిరస్కరించి, నన్నీశోకము బాధించునీటిలో పడవైచిరి."

దీర్ఘతముని పరిచయమును బొంది రాజు మిక్కిలి ఆనందించి వినయభావముతో నిట్లనెను:- "స్వామీ! మీరు గడచినదానిని మఱచిపవలెను. నేను మీకు సేవకుఁడను. మీరాజ్యము మీదిగనే భావించి, యిచ్చట సుఖముగ నివసింపుఁడు."

ముని దీనినే కోరుకొనుచుండెను. రాజు ప్రార్థన నాతఁడంగీకరించి, అచ్చట బలిమహారాజుకడ సుఖముగ నుండెను. ముని రతికర్మయందు మిక్కిలి దక్షుఁడను సంగతి రాజునకుఁ దెలియఁగానే ఆతఁడిట్లు ప్రార్థించెను:- "మునివరా! నాకొఱకు మీరు సంతానోత్పన్నము గావింపవలయును."

ఇందు మునికి చిక్కేమున్నది? ఆతఁడిట్లనెను:- "మంచిది, రాజా! నేనీవిద్యలో దక్షుఁడను. సురభి పుత్రునివలన నేను గోధర్మశిక్షణమును బొందితిని."

రాజిట్లనెను:- "స్వామీ! దయచేసి గోధర్మమునిచ్చట నాచరింపకుఁడు. మనుష్యధర్మమే బాగుండును. నా రాణియందు మీరు గర్భాదాన మొనరింపుఁడు." ఈవిధముగ

మును ఋతుకాలము రాఁగానే రాజు తన పతివ్రతయగు భార్యతో నిట్లనెను:- "వంశవృద్ధికొఱకు నీవు దీర్ఘతమ మహామునిని సేవింపుము."

రాణి 'సరియె' నని యొప్పుకొనెనుగాని ఆమెకు నచ్చింపలేదు. ఆమె చూడఁగా ముని వృద్ధుఁడగుట యొకటియు, రెండవది అంధుఁడు. అతని శరీరము నల్లఁగాఁ గురూపముగ నుండెను. అందువలన నామె దాసీలలో నొకతెను మునికడకుఁ బంపెను. మునివరుఁడగు దీర్ఘతముఁడామెవలన కక్షీవంతాది పదునొకండు పుత్త్రులనుత్పన్నము కావించెను. ఆ పుత్త్రులను చూచి రాజు మునితో నిట్లనెను:- "స్వామీ! మీరు నా యీపుత్త్రులను నాకొసఁగుఁడు."

ముని యిట్లనెను:- "రాజా! వీరు నీపుత్త్రులుకారు, నా పుత్త్రులు. నేను నాకొఱకు వీరినుత్పన్నము కావించితిని. మీ రాణి నేనంధుఁడనని నాకడకు రానేలేదు."

ఇదివిని రాజు మహారాణియగు సుదేష్ణకు నచ్చఁజెప్పి ఆమెను ముని కడకుఁ బంపెను. అంత ముని రాణిగర్భమునుండి పరమ యశస్వులగు అంగ, వంగ, కళింగ, పుండ్ర సుహ్మ. ఆంధ్రులను రాజులను పరమ యశస్వులగు పుత్త్రుల నుత్పన్నము కావించెను. గర్భస్థానకాల సమయమున నొకానొక సంఘటనమువలన ముని యీపుత్త్రులను క్షత్రియత్వమునుండి భ్రష్టులను గావించెను.

శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఏ సంఘటన మేమి?"

సూతుఁడిట్లనెను:- స్వామీ! శౌనకమునీ. మీవంటి సాధు మహాత్ములకు ఈవిషయములు మీకెందులకు తెలియవు, ఈ మునులమాయ విచిత్రమైనది. క్షణములో దుష్టమును పెంచెదను. క్షణములోఁ దుష్టినిఁ బెంచెదను వారి స్వభావమిది. బలిమహారాజునకు వివాహమగుటను క్షేత్రజపుత్రులైరని మాత్రము తెలిసికొనుఁడు వీరందఱును తమతమ నామములతో దేశముల నేర్పఱచుకొనిరి. పెద్దవాఁడగు అంగుఁడంగ (బీహారు) దేశమునకు రాజయ్యెను. రెండవవాఁడగు వంగుఁడు వంగదేశమునకును, మూఁడవవాఁడగు కళింగుఁడు కళింగదేశమునకును రాజులైరి. పుండ్రి సుహ్మాంధ్రులును వారివారి పేర్లతో దేశములను ప్రసిద్ధి కావించిరి, అవియిప్పటికిని దూర్పుదిశయందు వాని నామములతోడనే విఖ్యాతినిఁ జెందియున్నవి. ఈరాజులందఱును విశుద్ధ క్షత్రియులుకాక ఒక విశిష్టజాతివారైరి; ఇప్పుడు నేనీవంశములన్నిటిని వర్ణింపఁబూనుచో కథలు పెరుగఁ గలవు. కావున బలియొక్క కొడుకులలోఁ బెద్దవాఁడగు అంగుని వంశావళినిఁ జెప్పి అనువంశకథను సమాప్తి కావించెదను. అనంతరము యయాతియొక్క తృతీయపుత్రుఁడగు ద్రుహ్యుని వంశమునుగూర్చి చెప్పెదను."

శౌనకుఁడిట్లనను:— "సూతా! ఇంక తొందరపడ వలయును. మేము శ్రీకృష్ణ చరిత్రమును వినవలయునని తహతహ లాడుచున్నాము. అంగునకుఁ బుత్రు లెవరు?"

సూతుఁడిట్లనను:— "స్వామీ! వినుఁడు. బలిపుత్రుఁడు ఖనపానుఁడు. ఆతనికి దివిరథుఁడు, ఆతనికి ధర్మరథుఁడు, ధర్మరథుని పుత్రుఁడు చిత్రరథుఁడు, ఈతనికింకొక పేరు రోమపాదుఁడు. ఆతనికి సంతానమేమియును లేదు. అందువలన నయోధ్యాధిపతియగు దశరథ మహారాజు తన కుమార్తెయగు శాంతయను నామెను రాజున కొసంగెను. రాజామెను ఋష్యశృంగుని కొసంగి పెండ్లియొనర్చెను. చాల మోసమొనర్చి రాజా మునిపుత్రునిఁ బిలిపించెను. ఆతనికి చతురంగుఁడను పుత్రుఁడుదయించెను. ఆతనికి........"

ఇదివిని శౌనకుఁడిట్లనను:— "ఆఁ ఆఁ. సూతా! ఇప్పుడంత తొందరకూడదనికి రాదు. రోమపాదమహారాజు మునిపుత్రుఁడగు ఋష్యశృంగునెట్లు మోసగించి పిలిపించినాఁడు? దశరథ మహారాజు తన పుత్రిక నేలయొసంగినాఁడు? ఈప్రసంగమును స్పష్టముగఁ జెప్పవలయును."

సూతుఁడిట్లనను:— "స్వామీ! నాకన్ని విధములను మఱచెను. విస్తారమొనర్చిన మీరు సంక్షేప మొనర్పుమనుచుంటిరి. సంక్షేప మొనర్చిన గడ్డిని దరిగినట్లు తరుగుచున్నా

నందున [illegible] వనవాలకాన్తయై అని యెల్లప్పుడును కోరికను జూపుచుండెదయుచు, గృహస్థునైనచో వాని మన స్సులోని భావములను చెలిసికొనవచ్చును. ఈ ప్రాయిలేమి [illegible] తెలిసికొనుట చాలకష్టము. ఒకొక్కప్పు డొక్క కష్టము బొందక గంటలకొలంది నిలిచిపోవును. ఏదైన నావస్థాకులను కథను చెప్పుచుండినను జడ. పదములందుకు బా ష్యాదము. ఋష్యశృంగ మహాముని కథ అత్యంతరోచకమును సరసమును సుందరమును, చిత్రాప్రపన్నమైనది. మీరు చెప్ప మనిన దానినే చెప్పెదను, కాదనిన సంగ్రహించి చెప్పి దానిని సమాప్తి చేసెదను”

శౌనకుండిట్లనెను:— “అట్లు కాదు సూతా! అంత తొం దరపడిలేము. మునివరుండగు ఋష్యశృంగుని కథనెల్లను మాకు చెప్పుము. రాజాతని మోహగించి రోమపాదుడు వనమునుండి తెచ్చినాడు? తనకు ప్రియమైనదియును, గారాబుతనయ యును, సుకుమారియు పరమసుందరియగు బుధేకను వన వాసియగు మునికేలనిచ్చి వివాహమొనర్చినాడు?”

ఇదివిని సూతుండిట్లనెను:- “ఓ రాయా స్వామీ! ఇప్పుడు మీకు నేనన్ని విషయములను చెప్పెదను మీరేకాగ్ర చిత్తు లై వినుడు.”

# రోమపాద మహారాజు

(౭౯౨)

శ్లో॥ సుతో ధర్మరథో యస్య జజ్ఞే చిత్రరథోఽప్రజాః॥
రోమపాద ఇతి ఖ్యాతస్తస్మై దశరథః సఖా॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౩ అ. ౭ శ్లో॥

"వ...... సువీరునకు సత్యరథుండు సత్యరథునికి దివిరథుండు దివిరథునికి ధర్మరథుండు ధర్మరథునకుఁ జిత్రరథుండుఁబుట్టిరాచిత్రరథుండు రోమపాదుండు నాఁబరఁగె'

శ్రీమదాంధ్ర భాగవతము.

అధికోపకరణములచే ధనైశ్వర్యములు పెరుగవు ఎవరి కెట్టి భావనయుండునో అట్టి ఫలమేలభించును. ఒకపూర్వగాథ కలదు ఒకానొకరాజు వేటకై వనమునకుఁబోయెను. అచ్చట అతనికి బాగుగా దప్పిక కలిగెను. సేవకులిట్లనిరి:- "మహారాజా! ఇచ్చటకు సమీపముననే మనరాజ్యమునకు సంబంధించిన దానిమ్మ వనముకలదు. దానిలోనికి దయచేయుఁడు, ఇది వినఁగానే రాజచ్చటికిఁబోయెను. మంత్రియును వెంటనుండెను చూడఁగా వనము చాలపెద్దదిగనుండెను. వేయిమంది తోటమాలులు దానిలోఁ బనిచేయుచుండిరి. రాజునకత్యధికమున దప్పికయైయెను. ఆతఁడతిశీఘ్రముగ జలమును దెమ్మనెను.

వెంటనే ఒక తోటమాలి సమీపముననున్న చెట్టునుండి ఒక దానిమ్మపండును గోసి, దాని రసమును పిండెను. ఒక పాత్ర నిండెను. రాజు త్రాగెను. రసము మిక్కిలి మధురముగ నుండెను. రాజునకు మిక్కిలి ఆనందము కలిగెను. 'ఇచ్చట ఫలములెచ్చటికిఁ బోవు?' నని రాజడుగుటకుఁ బ్రారంభించెను. తోటమాలి యిట్లనెను:- "మహారాజా! ఇచ్చటనుండి రాజ్యమందలి దేవాలయములకు బోవును; నైవేద్యమైన తరువాత బ్రాహ్మణులకును, మిగిలినవారి కడకును బ్రసాదరూపమునఁ బంపఁబడును"

రాజిట్లడిగెను:- "ఇచ్చట పనిచేయు తోటమాలు రెందఱు?"

తోటమాలియిట్లనెను:- "మహారాజా! మేమందరమును వేయిమందిమి."

రాజు మరలనడిగెను:- "చెట్లన్నియునెన్ని?" వేయి చెట్లని సమాధానము వచ్చెను. ఒక్కచెట్టు పోషణమును నొక్కతోటమాలి చేయుచుండును."

రాజిట్లనెను:- "ఒక్కచెట్టునకొక తోటమాలితో పని యేమున్నది? ఒక్కఁడు బాగుగాఁబడి చెట్లకు పోషణముచేయఁ గలఁడు తొమ్మిదివందల మందినిఁ దీసి వేయుఁడు" మంత్రి వెం

టనే తొమ్మిదివందల మందిని దీసివైచెను. రాజు వెడలి పోయెను.

కొన్నాళ్ళైన తరువాత మరల రాజు తోటలోనికిఁబోయెను. మరల నాతఁడు త్రాగుటకు రసము నడిగెను. ఆ ముసలి తోటమాలియే యిప్పుడు పది దానిమ్మపండ్లను కోసి తెచ్చెను. వాని రసమును బిండినను పాత్రము నిండలేదు. రాజాశ్చర్యచకితుఁడై యిట్లడిగెను:– "ఇది? ఆనాడొకే దానిమ్మపండునకు పాత్రనిండినది. ఇప్పుడు పదిపండ్లను బిండినను పాత్రనిండలేదు. ఎందువలననో" వృద్ధతోటమాలి యిట్లనెను: "ప్రభూ! ఉష్ణత్వమువలన రసమింకిపోయినది." రాజిట్లనెను:– "ఇప్పుడంత యెండగాలేదే?" మాలియిట్లనెను:– "ప్రభూ! అపరాధమును క్షమింపుడు. సూర్యుని వేడిమిచే రసమింకదు. మీరు తొలగించిన తొమ్మిదివందలమంది తోటమాలుల ఆజీవికను దీసివైచితిరి. వారి పిల్లల ఆకలిగోడుచే నీరసమింకినది" రాజునకుఁ దనపొరపాటు తెలిసెను. వెంటనే ఆతఁడు వారివారి పనులలో వారిని నియమించెను.

ఈకథ పురాతనమైనదైనను, ప్రత్యక్షనిదర్శనముకలదు. అయినను, అట్టి గ్రామములు కలరాజుల ధనమునకు లెక్కకేలేదు. తోటలు వారి ధనమంతయు కనుఁగొనఁజాల నంతగ దాన ప్రాముఖ్యమునొసంగుచుందురు నేఁడు మాగ్రామ

ముంగల భూమిపతులైనను సరిగా నిర్వర్తింపక కష్టపడు
చున్నది. ఈసందర్భ మదియేగాని యిప్పుడిది చెప్పుదును. కనుక
నిర్వర్తింపజేయు గొప్పగొప్ప యజ్ఞము లెక్కువ చేసినవారలు మహర్షులు.
నీకిక్కడ రాజైన దీనునకుగా వారికి భగవానుని ప్రీతియము లేక యజ్ఞము
విధించ కష్టపడు తమ కృషికి సాధనముల నిర్ణయము. దేవ
కార్యములు నిర్ణయించనే వారికి నిర్వాహము. అస్తిక బుద్ధి కలిగి,
దేవ, ద్విజ, గురు, భగవానులయందు విశ్వాసముంచి కార్య
మొనర్చువారే నిర్వర్తించి సంకల్పమును నెరవేర్చుకొందురు కావున
కేవలమై సమస్త కోరికలను నెరవేర్చును.

సూతుడిట్లనెను:- "మునులారా! నేనిప్పుడు మహా
రాజగు బలి వంశమును గూర్చి చెప్పుచుంటినని అనగా
రో మ పా దు ని వం శ ము వర్ణించితిని యిప్పుడు నేను
రో మ పా ద మహారాజు కథను చెప్పెదను. ఈతని కథలో
ఋష్యశృంగ మహర్షి కథయును రాగలదు."

రోమపాదుడంగ దేశాధిపతి. అతడు ధర్మబద్ధ
ముగ భూమిని బరిపాలించుచుండెను. అంగదేశము మిక్కిలి
సమృద్ధిశాలియగు దేశము. రాజు ధర్మాత్ముడు. అతని కపా
రమగు నైశ్వర్యముకలదు. అతని కోశము ధన రత్నములచే
సదా నిండియుండెను. మంత్రులందరును కనకనాణెము న్యాయము
నీయు చును. ప్రజలాతని దండించి పాలించుచుండగా అతడు
మును వారిని దర్శనము లేక ప్రత్యేకమైన బాలెంత

చుండెడువాడు. రాజునకు సమస్తసుఖములును గలవు. కాని:
అతనికిఁ బుత్రులులేరు. అందువలన నాతఁడు దుఃఖముతో
నుండెను. యయాతి శాపముచే తన, దీర్ఘతమ మహాముని
క్రోధముచేతను నీతనికి శుద్ధ క్షత్రియులతో సంబంధములేకుం
డెను. అయినను నీతఁడు రాజే. వీనికి సూత సంజ్ఞ వచ్చినది.
అయోధ్యారాజ్యపు సరిహద్దు, ఈ రాజ్యపు సరిహద్దు కలిసి
యుండెను. ఆదినములలో నయోధ్యను దశరథ మహారాజు
పాలించుచుండెను. ఈతనికి దశరథునకును మిక్కిలి మైత్రి.
పరస్పరమత్యధికముగఁ బ్రేమించుకొనుచుండిరి దశరథ మహా
రాజునకును బుత్రులులేరు ఆతఁడు తన మిత్రుఁడగు నీ సూత
రాజగు రోమపాదునితో నిట్లనెను:- "నాకే సంతానము కలిగి
నను దాని నేను నీకొసంగెదను."

దైవికముగ దశరథుని యుపపత్నివలన నొక కూఁతురు
పుట్టెను. ఆకన్యక మిక్కిలిసుందరి. దేవకన్యలును నామెరూప
మునుగాంచి లజ్జించుచుండును. మహారాజు తన ప్రతిజ్ఞాను
సారముగ నా కన్యకను రోమపాదు(చిత్రరథు) నకిచ్చివైచెను.
మహారాజ భవనమునందా కన్యక శుక్లపక్ష సుధాకరునివలె దిన
దిన ప్రవర్ధమాన మగుచుండెను. రాజకుమారి మిక్కిలి సుకు
మారి, శాంత. అందువలనఁ దల్లిదండ్రులామెను శాంతియను
నామమిడిరి. క్రమక్రమముగ శాంత యువావస్థకుఁ బడా

స్థాన మొసఁగెను. మహారాజా మొకరూపుఁడగు వరునికై వెదకు చుండెను.

ఆసమయమునందే ఒక దుర్ఘటన జరిగెను. రాజు లోభ వశమునందై బ్రాహ్మణులతో నబద్ధమును జెప్పెను. ఆతని ధర్మస్థానము శిథిలమయ్యెను, బ్రాహ్మణులు దుఃఖితులై ఆతనిదేశమునుండి లేచిపోయిరి. ఈయపరాధమునకే దైవము వర్షమును గురిపించ కుండెను. రాజ్యమంతటను గఱవు వ్యాపించెను. వృష్టిలేకపోవుటచేఁజెట్లును నాకులును ఎండిపోయెను. పృథివిపంటనొసఁగుట నాపివైచెను. రాజునకు మిక్కిలి చింతకలిగెను. అతఁడు తన మంత్రులను, వేదజ్ఞులగు బ్రాహ్మణులను బిలిచి యిట్లనెను:- "దేశమందతివృష్టి, అనావృష్టులు శాసకుని పాపముచేత నేకలుగును. నారాజ్యములోఁ జినుకైనఁ బడకుండుటకు నావలన నేమి పాపము సంభవించినది?"

అంత బ్రాహ్మణులిట్లనిరి:- "రాజా! నీవలన లోభముచే బ్రాహ్మణుల యెడల నపరాధము సంభవించినది. నీవు నిజమగు హృదయముతో నీపాపమునకుఁ బ్రాయశ్చిత్త మొనర్చుకొని, బ్రాహ్మణులను క్షమింపవేఁడినచో నింద్రుఁడు నీ రాజ్యమందు వర్షము కలిగించును. శృంగిమహాముని నీరాజ్యములోనికి వచ్చినచో నిశ్చయముగనే నీరాజ్యమందు వర్షము కురియఁగలదు"

రాజిట్లనెను:— "బ్రాహ్మణులారా! మునికుమారుఁడగు ఋష్యశృంగునిలో నాతఁడు రాఁగానే వర్షించుటకు నీతనిలో నేమి విశేషము కలదు?"

బ్రాహ్మణులిట్లనిరి:— "రాజా! ఈసమయమున ఋష్యశృంగుని తపస్సు సర్వోత్కృష్టమైనది. నేఁటివఱకాతఁడు స్త్రీముఖమైనఁ జూడలేదు. ఆతఁడు గంగాజలమువలె విశుద్ధుఁడు. సాంసారిక విషయముల నాతఁడెఱుఁగనే యెఱుఁగఁడు. అతని నట్టైన నీరాజ్యములోనికిఁ బిలిపించి, సర్వశ్రేష్ఠ సుందరియగు నీకూఁతునిచ్చి వివాహ మొనర్చినచో నీకు గొప్ప అభ్యుదయము కలుగఁగలదు. ఆతఁడు రాఁగానే వర్షము కురియఁగలదు. ఇంతేకాదు. నీకు పుత్రుఁడుకూడ కలుగఁగలఁడు. నీకీర్తి దిగ్దిగంతముల వ్యాపింపఁగలదు."

ఇది వినఁగానే రాజునకు మిక్కిలి ఆనందము కలిగెను. ఆతఁడు తన యపరాధమునకై హృదయమునఁ బశ్చాత్తాప మునుపొంది బ్రాహ్మణుల పాదములపైఁబడి క్షమింపవేఁడు కొనెను. బ్రాహ్మణులు ప్రసన్నులు కాఁగానే అందఱును మరలఁ దిరిగివచ్చిరి. ఇప్పుడు రాజునకు ఋష్యశృంగుఁడు తన భవనములోనికెట్లు వచ్చునాయను జింతతప్ప వేఱులేకుండెను.

ఒకసారి ఆతఁడు గొప్పగొప్ప విద్వాంసుల సభ నొకదానిఁ గావించెను, దానిలో ఋష్యశృంగుఁడే యుపాయ

ముచేఁ దనరాజ్యములోనికిఁ గొనితేవచ్చునను ప్రస్తావము వచ్చెను. దానిమీఁదఁ గొందఱొకవిధముగను మఱికొందఱు వేఱొకవిధముగను జెప్పఁదొడంగిరి. చాలమంది యిట్లనిరి:- “అతఁడిచ్చటికి వచ్చుట అసంభవము. అతని తండ్రి అతని నెచ్చటికిఁ బోనీయఁడు. అతఁడు నేఁటివఱకు స్త్రీనేచూచి లేఁడు. అతని తండ్రి మహారణ్యమున నివసించుచున్నాఁడు. అతఁడు తన పుత్రుని స్త్రీదర్శనమెన్నఁడును జేయనీయఁడు. ఒకవేళ స్త్రీనిఁ జూచినచో నామాయలో బడిపోవునని అతని భయము.”

ఈవిషయమున గొప్పగొప్ప విద్వాంసులతోఁ బనిలేదు, శాస్త్రజ్ఞులతోఁ బనిలేదు, నీతినిపుణులవసరములేదు. గుణవంతులతోఁ బనిలేదు. ఈపనిని గామప్రవీణులు మనోహారిణులగు కామినులే చేయఁగలరు” ఇట్లాలోచించుకొని యాతఁడు విద్వాంసులను వీడ్కొలిపి. మిక్కిలి సుందరయువతులును, రూపగర్వితలగు వారాంగనలను బిలిపించెను. వారి సమ్ముఖమున నాతఁడు తన ప్రస్తావమును బ్రస్తావించెను. అన్నిటిని విని వారు మిక్కిలి భయభీతులై చేతులు జోడించుకొని యిట్లనిరి:- “అన్నదాతా! మమ్ములను క్షమింపవలయును. మీరు మాకెంతటి కఠినాతికఠిన కార్యమునైన జెప్పుఁడు, ఎట్టిదండననైనను గావింపుఁడుకాని ఋష్యశృంగునితండ్రియగు విభాండకుని సమీపమునకు మమ్ములను బంపకుఁడు. మేమాఉగ్రస్వ

ఘోరతపస్వి మహర్షి ఖ్యాతినివినియుంటిమి మా కాతని తపస్సే జయమునకు తెలియును, అతఁడు స్త్రీలనిఁగంటగించుకొను ననియును వినియుంటిమి. తన పుత్రుని నింతవఱకే స్త్రీనిఁజూడ నీయలేదు. ఆతఁడీ సంబంధమునఁ జాలజాగ్రత్తముగ నుండును అతఁడు మాపనిఁగాంచినచో మాకు శాపమొసఁగి భస్మ మొనర్పఁగలఁడు.”

ఈ కార్యములో నందఱును నసమర్థులమని తెల్పి చెప్పిన తరువాత వారిలో నొకముసలివేశ్య తనకన్నులనెగుర వేయుచు కృత్రిమములగు నల్లనెండ్రుకలను దనచేతితో గీరుకొనుచు నిట్లనెను:— “మహారాజా! నాకు నింతబహుమానము లభించునో నీకార్యమొనర్పఁగలను.”

రాజిట్లనెను:— “నీవు మునిపుత్రునిచ్చటికిఁ దీసికొని రమ్ము. నేను నీకుయథేష్టముగ ధనమొసంగెదను.”

ఆముసలియిట్లనెను:— “మంచిది. మహారాజా! నేను ఋషి పుత్రునిచ్చటికవశ్యము తీసికొని వచ్చెదను. నాకు బహు సుందరమగు నొక నౌకదానిని దెప్పింపుఁడు. రాజు గొప్పది యును, నత్యంతసుందరమైనదగు నొకనౌకను దెప్పించెను. వృద్ధ వేశ్య దానినత్యంతకౌశలముతో నలంకరించెను. దానియందు మంచిమంచి పుష్పములను, పుష్పగుచ్ఛములను నలంకరించెను. లతావితానముల నేర్పఱచెను. వివిధచిత్రముల నేర్ప

ఉండెను. ఆ వేశ్యకు వయునాశ్చేష్టకలిగి అత్యంతసుందరియగు కన్యక కలదు. ఆమె గాన, వాద్య, నృత్యములందత్యంత నిపుణ. ఆమెతో సమానమగు సుందరియగు వేశ్యలేదు. తన యీడుపిల్లతోఁబాటుగా నేడెనిమిదిమంది వేశ్యలను దీసికొని, అవశ్యక సామగ్రిని, సహచారిణులను గైకొని మునిపుత్రుని వశపరచుకొనుటకు బయలుదేరెను."

ఇదివిని శౌనకుఁడిట్లడిగెను:- "సూతా! ఈఋష్యశృంగమహాముని యెవని పుత్రుఁడు? అతఁడు తన జీవితములో నెన్నడును స్త్రీనిఁ జూడనేలేదని చెప్పితివి. అదెట్లుసంభవము కాఁగలదు? పురుషుఁడు స్త్రీ యుదరమునుండియే కదా పుట్టి యుండవలయును. అట్టియెడ నాతఁడు స్త్రీనిఁ జూడకెట్లుండఁగలఁడు? అతఁడు తల్లిపాలను త్రాగి యుండవలయునుగదా!"

అంతసూతుఁడిట్లనెను:- "స్వామీ! ఋష్యశృంగమహాముని విభాండకుని పుత్రుఁడు. అతఁడు స్త్రీగర్భమునుండి పుట్టలేదు. అతఁడు హరిణీగర్భమునుండి పుట్టినాఁడు. తన పుత్రుని కెన్నడును స్త్రీదర్శనము కాఁగూడదని అతఁడు సదా జాగ్రత్తగా నుండెడివాఁడు. ఈతఁడు సాంసారిక విషయ భోగములకు దూరముగ నుండవలయునని అతనిఆశయము. కాని, స్వామీ! అదెట్లు సంభవము కాఁగలదు? స్త్రీ పురుషులందు బరస్పరము స్వాభావిక ఆకర్షణముకలదు. ఇది మనుష్యకృత

మగు నాకర్షణము కాదు, దైవకృతము, బ్రహ్మ మొదట పురుషులనే సృష్టించెను. అప్పుడు మానసిక సృష్టియే జరుగుచుండెడిది బ్రహ్మ చాలమంది పుత్రులను బుట్టించెను. ఆతఁడందఱకిట్లాజ్ఞాపించెను:— "వివాహంబులను సృష్టిని వృద్ధిచేయుఁడు" కాని; కారణము లేక యెవరీజంజాటములోఁ బడగలరు? సృష్టివృద్ధియం దెవరికిని రుచికలుగలేదు. ఎవరికిని నచ్చలేదు అందఱును కూర్చుండి రామరామ యని జపించుకొనుచుండిరి. బ్రహ్మ అండజుని బుజ్జగించుచు నుపదేశించెను, పితృభక్తిని గూర్చి చెప్పెను కాని అతఁడును వ్యర్థమయ్యెను. అంతనాతఁడు చింతలోఁబడిపోయెను. అప్పుడు భగవంతుని శరణువేఁడెను భగవానుఁడు తనమాయచే నొకబ్రహ్మను రెండు బ్రహ్మలుగ నొనర్చెను. అందులో నొకభాగమునుండి స్త్రీ యయ్యెను. ఆమెను జూడఁగనే అండజునకు వివాహమాడు నిచ్ఛ జనించెను. ఇఁకఁజెప్పకయే సృష్టివృద్ధి కాఁజొచ్చెను. భగవత్కృపా పాత్రులెవరో ఒకరు దీనినుండి తప్పించుకొనఁగలరు. కావున్నఁ బ్రాణి మాత్రునకీయాకర్షణము కలుగును, అప్పుడు బ్రహ్మయైనను నాతనివారఁజాలఁడు. ఒక్క నారాయణ ఋషి తప్ప యీయాకర్షణమును దప్పించుకొనిన వారెవరు? నరుని చిత్తమును జంచలమయ్యెను. హరిగురు కటాక్షము కలిగి, బయటపడవలయునను నిచ్ఛ గలవాఁడే దీనినుండి బయటపడఁగలఁడు. కావున్న మునులారా! ఏది కలదో అదియేయగును.

ఇప్పుడు మీతో నేమిచెప్పఁగలను? ఏకాంతమున యువకుని గాంచి యువతియు, యువతిని గాంచి యువకుఁడును దమ్ముఁదాము మఱచిపోవుచుందురు. ప్రతిజ్ఞలన్నియును శిథిలములై పోవును''

ఇదివిని శౌనకుఁడిట్లనెను:- ''అయితే సూతా! ఇఁకఁ దరువాత కథను చెప్పుము. ఋష్యశృంగ మహాముని జన్మము హరిణీ ఉదరమునుండి యెట్లైనది? హరిణినుండి పురుషబాలకుఁడుత్పన్నమగుట యసంభవము. అతఁడు విభాండకముని పుత్రుఁడని యెట్లుపిలువఁ బడినాఁడు? ఆవృద్ధవేశ్య వశమునకుఁ బోయి యేమిచేసినది? ఈవిషయములన్నిటిని వినుటకు నాకు కుతూహలముగా నున్నది.''

అంతసూతుఁడిట్లనెను:- ''స్వామీ! ప్రపంచములో నసంభవమనునదేదియును లేదు. తుచ్ఛులే భగవన్మాయా శక్తిఁ దెలిసికొనక వారిబుద్ధికి వచ్చినట్లసంభవ మనుచుందురు. భగవన్మాయలో సమస్తమును సంభవమే. గోకర్ణుఁడు గోగర్భమునుండి పుట్టినాఁడు. వ్యాసునితల్లి, సత్యవతి చేఁపకడుపునుండి పుట్టినది. కృపుఁడు, కృపిపీచునుండి యుద్భవించిరి. అగస్త్యుఁడును వశిష్ఠుఁడును ఘటమునుండి యుత్పన్నమైరి. ద్రోణాచార్యుఁడు యజ్ఞముయొక్క ఒక్క ద్రోణమను పాత్రిమునుండి యుద్భవించినాఁడు. ఒక్కటికాదు ఇట్టి యుదాహ

రణములనంఖ్యాకములుఁగఁగలవు. ఇప్పుడును నచ్చటచ్చట నిట్టివి కనఁబడుచున్నవి. అమోఘవీర్యులగు ఋషులవీర్యమెన్న టికిని వ్యర్థముకాదు. అదియెచ్చటఁబడిన నచ్చట సార్థకము కాఁగలదు. సరియే, నేను మీకు ఋష్యశృంగ మహాముని యుత్పత్తి కథను జెప్పి, తరువాత నావేశ్యామాయను గూర్చి చెప్పెదను. మీరీ సరస, శిక్షాప్రదమగు నుపాఖ్యానమును సావధానముగ వినుటకుఁగృప యుంచుఁడు.

# ఋష్యశృంగముని – వేశ్యాపుత్రి

(౬౯౯)

శ్లో॥ శాంతాం స్వకన్యాం ప్రాయచ్ఛదృష్యశృంగ ఉవాహ తామ్।
దేవేఽవర్షతి యం రామా ఆనిన్యుర్హరిణీసుతమ్।

(శ్రీభాగ. ౯ స్క. ౨౩ అ. ౭ శ్లో॥

క॥ సంతతి లేని కతంబునఁ
జింతించుచు నుండ నతని చెలికాఁడగు ధీ
మంతుఁడు దశరథుఁడతనికి
సంతతిగా నిచ్చె నాత్మజను శాంతాఖ్యన్.

(శ్రీమదాంధ్ర భాగవతము.

అజ్ఞానమందు త్యాగముండదు. నేను సాంసారిక విషయములనుండి కన్నులను మూసికొందును. అవి నన్ను బలవంతముగ నవియేమిచేయఁగలవని యనుచుందువారు కలరు. నీవు బయటి విషయములను జూడవు కాని సాంసారిక భోగవాసనలతోఁ గూడిన లోపలివిషయముల నెట్లు త్రోసి వేయఁగలవు? మనస్సు నిర్విషయము కానంతవఱకు, భోగవాసనక్షయము కానంతవఱకు కన్నులనెంతగా మూసుకొన్నను ప్రయోజనము లేదు. ఉండునదా భూతములచే నేర్పడిన ప్రపంచమందు

“బయటనుండకున్న మనస్సు చంచలమగుచుండును, చిత్తమటు నిలుకడ చిక్కకుండును. నేను జలములో మునిఁగి సమాధిస్థుఁడ నయ్యెదను అచ్చట శబ్దములేవియును వినఁబడవు. ఆకర్షణ రూపములు చూచుటకుఁ గనబడవు.” అని సౌభరి మహాముని యనుకొనెను. యిట్లాలోచించు సౌభరి యమునానదీజలము లందు సమాధిస్థుఁడయ్యెను. సమాధికైనను నెప్పుడో యొక ప్పుడవసానముండును. ఒకదినమున సమాధి తెలియఁగానే దృష్టి వెంటనే ఒక మకరము మీఁదఁ బడెను. అది తన భార్యాబిడ్డలతో విహారమొనర్చుటను గాంచఁగానే గృహస్థు కావలయునను వాసన ముని మనమున జాగృతినిఁ జెందెను. ఆతఁడు వెంటనే జలములనుండివచ్చి, యేఁబదిమందిని వివాహమాడి, అయిదు వేలమంది పుత్రులను గనెను. ఇంతకు సారాంశమేమనఁగా లోపలవాసనలున్నచో నొకప్పుడు కాకున్న నింకొకప్పుడైనను బయటపడితీరును. సంసారములో నుండిన నెప్పుడో ఒకప్పుడు విషయసంసర్గముండితీరును. పైకి కన్నులు మూసుకొనుటచేత ధనుర్బాణములను ధరించిన వేటగానినిఁగాంచి నిప్పుకోడి (ఉష్ట్ర పక్షి) ఇసుకలోఁదలను దాచుకొన్నట్లుండును. “నేను వానినిఁ జూచుటలేదు కదాయని అది యనుకొనుచుండును. కాని తాను జూడకున్నను దన్ను వారు జూచుచున్నారను సంగతి దానికిఁ దెలియదు. చాలమంది అభిమానము గలవారు నేను వీనినిఁ గనిపెట్టుకొని యుందును, దీనిని విచలితము కానీయను” అను

చున్నది. ఇతరులసంగతి యట్లుంచి ముందు తనసంగతిఁ జూచు కొనవలయును. తాను తన మనస్సును వశమొనర్చు కొనలేని వాఁడు అవసరము వచ్చినపుడు బాహ్యప్రాపంచికులకు ఉత్త రాయిత్వమెట్లు వహింపఁగలఁడు? నివృత్తిమార్గము సర్వశ్రేష్ఠ మైనదనుట నిర్వివాదవిషయము. ముందుగా గుడ్డను బురదలో ముంచుటయును తరువాత క్షారములతో నదికి తెలుపు కావించుకొనుటయును బుద్ధిమంతులయొక్క లక్షణముకాదు. ముందుగా బురదకానీయకుండుటయే శ్రేష్ఠమగువిషయము. కాని మనము బురదమార్గమున వెళ్లవలసి వచ్చినపుడు బురదకాక తప్పదు. అదివిదితము అందువలన ఋషులు ప్రవృత్తి మార్గమును సంక్షిప్తముగ కోటయని చెప్పిరి. ముందుగా గృహస్థాశ్రమమునుండి విషయానుభవమొనర్చుము తరువాత మెల్ల మెల్లఁగా దానినుండి యుపరమింపవలయును. ముందుగా దాని అనిత్యతను, క్షణభంగురతను గూర్చి అనుభవింపవలెను. తరు వాత నన్నిటినినుండి విరక్తుఁడు కావలయును. దీనినే గ్రమమార్గ మందురు. ఇదియే రాజపథము. ఇదియే విఘ్నబాధారహిత మగు మార్గము విషయానుభవ మొనర్పక, క్షణికావేశమున నవయువకులనైన నుత్తేజితులై వైరాగ్యధారణ మొనర్చిన వారిలోఁ జాలమంది పతనమగుటను గాంచుచున్నాము. కావున విశుద్ధనివృత్తిమార్గమున కేకొలఁదిమందియో అధికారులగు చున్నారు. గొప్పగొప్ప ఋషులును మహాత్ములును ప్రవృత్తి

మార్గము స్వీకరించిరి. అందువలనవారు ధర్మముగ వేదవిధి ననుసరించి కార్యగ్రహణమొనర్చిరి. ఈవిషయమున మిథ్యాచారమును గావించినవారు సాధారణముగ జారిపోవుచుండుటను గాంచుచున్నాము.

సూతుడిట్లనెను:- "మునులారా! నేను ముందుగా మీకు ఋష్యశృంగమహాముని ఉత్పత్తికథను జెప్పి, ఆ వేశ్య యొక్క మోహన కార్యకథను జెప్పెదను.

కశ్యపప్రజాపతికి విభాండకుడను నొక పుత్రుడుండెను. అతడు గొప్ప త్యాగి, తపస్వి, సంయమి. స్వాధ్యాయ పరాయణుడు. విశ్వామిత్రుడు తపస్సుజేసిన సిద్ధాశ్రమమందే అతడు నివసించుచుండెను. అతని తపస్సునకు సర్వత్రా ఖ్యాతికలదు. అతడొక విశాల సరోవరమున నిలుచుండి సూర్యుడు తనవీపువైపునకు వచ్చువఱకు తపస్సు చేయుచుండెడివాడు. సరోవరము మంచిచక్కనిది, సువిస్తృతమైనది. దానియందు నానావిధములగు కమలములు వికసించియుండును దేవతలు, సిద్ధులు, చారణులు దానిలో స్నానముచేయవచ్చుచుండురు.

ఒకసారి ముని యెండకాలములో నదేసరోవరమందు నిలుచుండి తపమొనర్చుచుండెను సూర్యుడి నెత్తిమీదకు వచ్చుచుండెను. నిలుచుండి నిలుచుండి ముని యలసిపోయెను.

శరీరమందుష్ణము వ్యాపించెను. సూర్యుఁడు పూర్ణకళలతోఁ దహించుచుండెను. సరిగా నాసమయమునకే స్వర్గమున నప్సరశ్రేష్ఠ సుందరియగు నూర్వశి స్నానార్థమై అచ్చటికు వచ్చియుండెను. ఆయనుపమ రూపలావణ్యయుక్తయగు స్త్రీయలలనను గాంచఁగానే మునిమనస్సు విచలితమయ్యెను. అతఁడెంతో ప్రయత్నమొనర్చి, దృష్టినామెపైనుండి మరలింపఁ జూచెను గాని ఆమెయందున్న సౌందర్యాధిక్యతనుబట్టి అతఁడు తన ప్రయత్నమున విఫలుఁడయ్యెను. అతఁడు తదేకదృష్టితో నా రూపరాశిని, సౌందర్యమునకు సాకారప్రతిమను, మాధుర్యమనోహరమూర్తి నట్లే చూచుచు నిలుచుండెను. అతనికిఁ దెలియకయే అతని వీర్యము స్ఖలితమయ్యెను. ఆసమయమున నా యాశ్రమములోని పెంపుడుజింక అచ్చటికి నీరు త్రావెను. నీటితోఁబాటుగా నాయమోఘ వీర్యమునుకూడ త్రావెను. దానికి గర్భము నిలిచెను. దాని కడుపునుండియే మహాముని యగు ఋష్యశృంగుఁడుదయించెను మృగీగర్భమునుండి యుదయించుటచే నాతని శిరస్సుమీఁద నొకకొమ్ముపుట్టెను. విభాండక మహర్షి ఆబాలకునిఁ బాలనపోషణ మొనర్చుచుండెను.”

అంత శౌనకుఁడిట్లడిగెను:- “సూతా! ఇంతటి గొప్ప మహర్షియొక్క వీర్యము ఊర్వశీదర్శన మాత్రముచేతనే స్ఖలితమెట్లైనది? ఒకానొక హరిణి మహామునియొక్క అమోఘవీర్యమును నుదరమున ధరించు సమర్థత యెట్లుకలిగినది?”

ఆ తపస్వి యిట్లనెను:- "స్వామీ! భగవత్స్వరూపము తెల్పఁ జేయఁగలరా? భగవత్స్వరూపమెట్లున్నదో అట్టి దర్శనమే నడచుచు, ఇదివరకు నారాయణమూర్తి నాము పూర్వకాలమునందొక దేవకన్య, ఒక బ్రహ్మసభయందు నాట్యము గన్నులపండువుగా చేయుచు నుండి యుత్స్వ సభలో, నాట్యము భగవత్స్వరూపములో మెచ్చుకొనుచుండెను అవమానించి - నారాయణమునుగాంచి లోకపితామహుఁడగు బ్రహ్మకుఁ గోపము వచ్చెను. అతఁడు దానిని "నీవు మర్త్యలోకమున హరిణివై జన్మింపు"మని శపించెను."

ఆమె మోమునఁ గల అనుచితవినయము లోపల్పఁగా బ్రహ్మ యిట్లనెను:- "మంచిది. నా శాపము వ్యర్థము కాదు! నీవు హరిణివి కావలసినదే. కాని నీయుదరమునుండి ఋషిపుత్రుఁ డుదయించి నప్పుడు నీవు శాపవిముక్తినిఁ బొందఁగలవు."

ఇది వినఁగానే దానికి సంతోషము కలిగెను. ఆ దేవకన్య రోజు వచ్చుటకు వచ్చి హరిణియయ్యెను. అదియామె యాశ్రమమునే నివసించుచుఁ బచ్చని గడ్డిఁ దినుచుఁ దన శాపావధికొఱకు నిరీక్షించుచుండెను. ఒకదినమున నూర్వశి అచ్చటినుండి పోవుచుండెను. తన సఖి హరిణీరూపమున నుండుటను గాంచఁగానే ఆమెపై నామెకు దయకలిగెను. ఈమె యుదరము లోనికి దూరి పుత్రుని చేయవలెనని యామె యాలోచింపసాగెను. అనుకొనినంతనే ఆమె సమ్ముఖమునఁ దపస్సు చేయుచుఁ

కశ్యపసుతుఁడగు విభాండకమహర్షి కనఁబడెను. ఆమె లజ్జా భావమును బ్రదర్శించుచు సరోవర సమీపమునకుఁ బోయెను. ఆమె స్నానమునకు నెపమున వచ్చి తన సమస్తాంగములను నిరావృతము కావించెను. విధివిధానము, భవితవ్యతా ప్రాబల్యమున ముని దృష్టి దానిపైఁబడి, అతని శుక్రము స్ఖలితమా యెను. మృగి దానినిఁ బానమొనర్చెను. దైవకృత భవితవ్య తను నెఱవేర్చుటకై శృంగిమహాముని యాహరిణి యుదరమున జన్మించెను. మునిపుత్రునిఁగని యాహరిణి స్వర్గము నలంకరిం చెను, ఆమెకిష్టశాపము ప్రార్థనసిద్ధి ప్రాప్తమయ్యెను. విభాం డకముని యాబాలకునకు గోక్షీరములతోఁ బాలన పోషణ మొనర్చుచుండెను.

మునికి స్త్రీపతనముచే క్షోభకలిగెను. ఆతఁడిట్లను కొనెను:— 'అప్సరసను జూచుటతోడనే నా తేజము పతించి నది. ఇప్పుడు నేనీపుత్రునకు పొరపాటునకైన స్త్రీ దర్శనము కానీయను. వీనిని విశుద్ధ బ్రహ్మచారిగా నొనర్చెదను.' ఇట్లాలోచించుకొని ఆతఁడు తన పుత్రుఁడగు ఋష్యశృంగునిఁ దన ఆశ్రమమును దాటి పోనిచ్చుటలేదు. ఆతఁడాతని నియమ పూర్వకముగ జపాగ్ని హోత్రాదులను జేయించుచుండెను. వేదమును జదివించుచుండెను. పెద్దపెద్ద ఋషులతోఁగాక యెవ రితోఁ గలియనిచ్చుటలేదు. స్త్రీనిఁ దన యాశ్రమము సమీ పమునకుఁగూడ రానిచ్చుటలేదు. వృద్ధఋషిపత్నియైనను వచ్చు

టకు వచ్చుటలేదు వచ్చుట యుల్లించుఁడు. పుత్రిసమ్ముఖ ముఁన నెన్నఁడును స్త్రీ యొక్క పేరైన వినుటలేదు. మునులు తప్ప యింకెవ్వరైన స్త్రీపురుషులుందురని యైనను నాతఁడెఱుఁ గఁడు. ఆతఁడెన్నఁడును నగరమునుగాని, నగరములోని వస్తువు లనుగాని చూచియుండలేదు. ఆతఁడు బ్రహ్మచారులవలె ముంజమేఖలను ధరించును: రుద్రాక్షమాల, కుశపవిత్రము, బ్రహ్మసూత్రము దాని ధరించును పాలాశదండము, కౌపీనము నారవస్త్రము—ఇదియే అతని వేషము. జప తపాగ్నిహోత్ర ములను, వానికవి ప్రక్కనున్న వనములోని చేదు, వగరు ఫలములను, గోవులను, తన తండ్రిని తప్ప, యితర ప్రపంచములో నిం కొక వస్తువు కలదని యెఱుఁగఁడు. ప్రపంచమందంతయును దవ స్వులనియే ఆతఁడనుకొను చుండును, అందులకు జప, తప, వ్రతానుష్ఠానముల నొనర్చుచుండెను. ఆతని తండ్రి సమిధలను, కుశలను, ఫలపుష్పములను, జలమును స్వయముగఁ దేఁబోవును. మధ్యాహ్నోత్తరమున నొక్కజాము ఆతఁడు బయటకుఁ బోయెనువాఁడు. ఆతఁడాశ్రమమునఁ దనపుత్రు నకుఁజాలఁగఁజెప్పును. ఈలోగా నెవరైన ఋషులుగానిందు, మహాత్ములు గానిందు వచ్చినచో ఋష్యశృంగుఁడు వారికినిఁ బాద్యార్ఘ్యములను, ఫల పుష్పములనొసంగి సంతుష్టుల నొన ర్చును వారికి స్వాగత సత్కారములొనర్చును. ఋషులంద ఱును ఋష్యశృంగుని యమాయకత్వమునకు సంతోషించెడు

వారు విభాండక మహాముని తనపుత్రునిఁ బెరపెను, అమాయ కత్వమును. విషయానభిజ్ఞతను గాంచి యుక్తిపోవు మంచుచు. అతఁ డొక విధముగ నాతనివిషయమున నిశ్చింతుఁడై యుండెను.

మునివరుఁడగు ఋష్యశృంగుఁ డిప్పుడు బాల్యావస్థను గడచెను. యౌవనావస్థ ఆతనికిఁ దెలియకయే ఆతనిశరీరమున నధికారము జమాయించెను. ఇంతవఱకాతనికి జడలేయుండెను. ఇప్పుడాతని మూఁతివద్ద నల్లఁబడఁజొచ్చెను. అచ్చట నల్లని చిన్నచిన్న వెంట్రుకలు మొలవసాగెను, గడ్డమందును గపోలములందును వెంట్రుకలు పెరుగుచుండెను. హృదయమందును గొంచెముగ సరసతా సంచారము కాఁజొచ్చెను. యౌవన మవ్యక్త భావముచే వచ్చి ఆతని కర్ణములందేదో గుసగుసలాడెడిని; కాని దాని యభిప్రాయము నాతఁడు తెలిసికొనఁజాలక పోయెను. ఆతఁడమాయకపు పిల్లవాఁడేకదా! ఆతనిబుగ్గల మీఁద కొంచెము కొంచెముగ మొటిమలు మొలిచెను ఒక దినమున నాతఁడు తన తండ్రినిట్లడిగెనుః- "నాయనగారూ! నాకివిపఱకే ఒక కొమ్మున్నది. ఇప్పుడీ కపోలములమీఁదను శృంగములు పుట్టునా యేమి!"

తండ్రి యిట్లనెనుః- "లేదునాయనా! ఇవి శృంగములు కావు, మొటిమలు వీనిని వ్రేళ్లతో వత్తివేయుము. అప్పుడం

మంచి నైతికమువచ్చెను. వయస్సు పెరిగిన కొలది ముఖ మునకు పుట్టుమచ్చలును, ఇవి మొటిమలు.

అష్టావక్రుండిట్లనెను:- "తండ్రీ! మీకువలె నాకును నింతి కష్టనష్టము వచ్చునా?"

తండ్రి యిట్లనెను:- "అవును నాయనా! ఎందుకు రాదు? కాని ఒక్కరోజులో నేరాదు, క్రమక్రమముగవచ్చును'

పుత్రుడిట్లడిగెను:- "తండ్రీ! ఎందులకోగాని నాశరీ రము కొంచెము పిడుపుగాను, ఆవలింతలుగానున్నదేల? ఇప్పు డు మనస్సొక విధముగ నేమిమొగానున్నది"

తండ్రి ప్రేమతో నిట్లనెను:- "నీవుచదువులో శ్రమ తక్కువచేయుచున్నావు. చదువుచునేయుండుము త్రికాలము లందు స్నానమొనర్చుచుండుము. నిద్రను తగ్గించుము. ఇదొక విధమగురోగము."

అమాయకపు పిల్లవాడీ మాటలన్నిటిని నమ్మెను. ఆత నికి తన తండ్రిమాటలమీఁద నెంతో శ్రద్ధకలదు. ఆతనికి తండ్రియే సర్వస్వము. తండ్రియేమిచెప్పిన నదియే వేద వాక్యము. ఈవిధముగ నాఋషి ఘోరతపో నిరతుడయ్యెను. ఆతనికి యుపాసనను గూర్చిన సాక్షాత్పరిచయము కలుగలేదు.

ఇప్పుడు నీవృద్ధవేశ్య తననౌక నలంకరించుకొని విభాం డకమహాముని ఆశ్రమము వైపునకుఁబోయెను. ఆశ్రమమునకును రెండుక్రోసుల దూరమున నున్నదనఁగా నచ్చట నామె తన నౌకనొకపర్వతము మాటున లంగరువైచి ఆపెను. ఆమె నలు వైపులను గూఢచరులనుంచెను. వారందఱును మునియొక్క గతి విధులను గూర్చి జాగ్రత్తతో కనుచుండిరి. ఆమె మునియొక్క దైనందిన కృత్యములను గ్రహించెను. ముని కుశసమిధల నెప్పుడు తేఁబోవును, ఎప్పుడు తిరిగివచ్చును- ఇదంతయును దెలిసికొని ఆమె ఒకపన్నాగమును బన్నెను చతుర్దశీదినమున ముని మధ్యాహ్నకృత్యములను గావించుకొని పోవునేయు, సూర్యాస్తమానమునకుఁదిరిగి వచ్చుననియును తెలిసికొనెను. ఏలననఁగా దర్శపౌర్ణమాస్యల యజ్ఞమునాతఁడమావాస్య పౌర్ణమాస్యలందు చేయవలయును. అతఁడు వానికొఱకు చాలదూరమునుండి మంచి సమిధలను తెచ్చుచుండును. సరిగా నాదినముననే ఆమె ఋష్యశృంగుని మోసగింప నిశ్చయించెను.

శుక్లపక్ష చతుర్దశివచ్చెను. ఒక రహస్యస్థానమున తాను తనయువతులగు పుత్రికయు దాఁగియుండిరి. విభాండక మహాముని మాధ్యాహ్నిక కృత్యములను గావించుకొని, భోజనమొనర్చి కుశసమిధలు తెచ్చుటకుఁబోఁగానే ఆమె పరమ సుందరియగు తనపుత్రికను బాగుగా నలంకరించి. షోడశశృంగారములను గావించి మునిపుత్రుఁడగు ఋష్యశృంగుని కడకుఁబంపెను.

ఆవేశ్యాపుత్రియును ఇప్పుడే యౌవనావస్థలోఁ బ్రవేశించెను. యౌవనమదమున మత్తయై తళుకు బెళుకులతోఁ గులుకులతోఁ మందమందగతిని నామె మునిపుత్రుని కడకుఁజేరెను. మునిపుత్రుఁడొక కుశాసనముమీఁద వల్కలమును బఱచి వేదాధ్యయన మొనర్చుచుండెను. అప్పుడీవేశ్యాపుత్రిక గల గలమని శబ్దమొనర్చుచు నాతని సమీపమునకుఁ జేరుకొనెను. ఈమెయొక్క బహుమూల్యములగు వస్త్రములనుండి సుగంధము వెలువడుచుండెను. ఆమె సుగంధపుష్పమాల ధరించి యుండెను కేశములకు సుగంధతైలమును రాచుకొనెను. వస్త్రములందును, శరీరముమీఁదను అత్తరు నలఁదుకొనెను. ఆమెను గాంచి మునిపుత్రుఁడు వెంటనే లేచి నిలుచుండెను. ఆమె ముఖమండలము దామినివలె మెఱయుచుండెను. కర్ణకుండలములు కపోలములమీఁదకువచ్చి కదలుచుండెను. వాని ప్రకాశముచే నామె సౌందర్యము వెలిగ్రక్కుచుండెను. ఋష్యశృంగుఁడామెను గాంచి నిర్ఘాంతపోయెను. ముని యిట్టిదానిని నేటివరకు చూచియుండలేదు. ఎంతో గొప్ప వ్రతధారియగు గొప్పజ్ఞానియని యాతఁడు తలఁచెను. అందువలన నాతఁడు తన సదాచారము ననుసరించి మునికభ్యర్థనమును గావించి యిట్లనెను:– “మునివరా! మీతపస్తేజముచే నేను మిమ్ములను నమస్కరించి తాపస శ్రేష్ఠులని భావించుచున్నాను. కావున నేను మీకుఁ బ్రణామ మొనరించుచున్నాను. ఈగంగాజలము

సుందరమైనవి, స్వచ్ఛమైనది, నిర్మలమైనది. ఇందులో పట్టి వేళ్లను బడినవి. దీనితో మీరు కాళ్లను గడిగికొనుఁడు. ఇది అష్టవస్తువులతోఁ జేయఁబడిన అర్ఘ్యము. దీనినిమీరు గ్రహిం పుఁడు. ఈ సుందరవల్కల వస్త్రమును బఱచిన మృగచర్మ ముపైఁ గూర్చుండుఁడు ఈపనసపండులే రేఁగుపండ్లు, సీమరేగు ఉసరికపండు, ఇతరఅరణ్యక ఫలములను మీరు స్వీకరించుఁడు'

ఆవేశ్యాపుత్రి యిట్లనెను:— "స్వామీ! నేనెవరి నమస్కారమును స్వీకరింపను. నేను నీపాద్యార్ఘ్యములను స్వీకరింపను. ఈరేగు, పనసలయీయారణ్యక ఫలము లెందులకు? వీనిని నేను దూరముగఁ బాఱవైచెదను మీరు నేనొసంగు ఫలములను దినుఁడు, నేనుదెచ్చిన పేయమును ద్రావుఁడు. నేనెవరి నమస్కారమును నిట్లుగ్రహింపను. నేనందఱను నాలింగన మొనర్చుకొనుట నావ్రతము కావున రమ్ము. నేను నిన్నాలింగన మొనర్చుకొందును"

ఈమె యాలింగనములో హాలాహలవిష మిమిడియున్నదని అమాయకుఁడగు ఋషికుమారునకుఁ దెలియదు. సరళస్వభావమున నాతఁడామె వక్షఃస్థలమును గౌఁగిలించుకొనెను. ఆవారవనిత మునిపుత్రుని గాఢాలింగనము కావించుకొనెను. మునిపుత్రుని శరీరమంతటను నొక విద్యుత్తు ప్రవహించినట్లుండెను. అతఁడాత్మ విస్మృతిఁజెందెను. అంతట నామె అతని

ముఖమును మాటిమాటికి వంగి ముద్దుపెట్టుకొనెను. ఆమె దేహముయొక్క సుఖస్పర్శచేతను, శరీరముయొక్క దివ్యగంధము చేతను మునికి చైతన్యముకలిగెను. ఈ మాయ యేమో అతడు తెలిసికొనజాలకపోయెను. అంతనామె మునిపుత్రు నకు తనసంచినుండి రసగుల్లాను దీసియిచ్చెను. జీవితమంతటను నాతడు చేదు, వగరు కలిగిన వన్యఫలములనే తినుచుండెను. ఆనందకర, స్వాదిష్ట, రసయుక్తము, గుటక వేయగానే చల్లగ క్రిందకుపోవుచున్న సుగంధితఫలములనుదిని అతడు చకితుడయ్యెను. దానివలన నాతనికి తృప్తి కలుగలేదు. రస గుల్లాను, గులాబుజామున్ మొదలగు వానినిబెట్టి, ఆ వేశ్య మంచి సుగంధితమగు ద్రవ్యములతోఁగూడిన నాసవమును త్రాగించెను దానిని త్రాగగానే అతనికి గన్నులెఱ్ఱబడెను. కష్టపడాతడా వేశ్యాపుత్రికను తదేకదృష్టితోఁజూచుచుండెను కష్టపడామె తన వస్త్రమునుండి బంతినిదీసెను. పాద నూపు రములను మ్రోగించుచు నామె బంతినెగురవైచెను ఆమె పరువిడి దానిని దెచ్చెడిది ఆమె ఋష్యశృంగుతో నిట్లు నెను:– "నీవును దీనినిక్రిందనుండి పైననే నీచేతులతోఁ కీసి కొనుము."

మునిపుత్రుడెన్నడును బంతినిఁజూచి యుండలేదు. అతడామె చెప్పినట్లు దానివెంటఁ బరువిడసాగెను. ఆమె అవ కాశము చిక్కినపుడాతనిని కౌగిలించుకొనుచుండెడిది. ముని

పుత్త్రునకు గొప్పసుఖముగఁ దోఁచుచుండెనిది. ఆతఁడు మాటి మాటికామె ఆలింగనముఁ గోరుకొనుచుండెను. ఈవిధముగ నామె చాలసేపటివఱకు బంతినాడుచుండెను. బంతి నాడునప్పుడు మడిమలవఱకును వ్రేలాడునామె వేణియందుకల పుష్పములు చాల రాలెను. అంతటనామె మునిపుత్త్రునకు గానమును వినిపించెను నృత్యమును జూపించెను. ముని వచ్చుసమయమైనదని గ్రహించి ఆతనితో నిట్లనెను:- "మునివరా! ఇప్పుడు నాకు వెళ్ళుటకాజ్ఞ యిండు. ఆలస్యమైనది, నేను మా యాశ్రమమునకుఁ బోవలయును."

వివశితాస్వరమున ముని పుత్త్రుఁడిట్లనెను:- "నేను నీవులేక యెట్లుండఁగలను. నన్నుఁగూడ నీవెంటఁగొనిపొమ్ము. నీయాశ్రమ మెచ్చటనున్నది?"

వేశ్యాపుత్త్రి యిట్లనెను:- "మాఆశ్రమమిచ్చటికిదూరమునన్నది. ఇప్పుడు నేను సంధ్యావందనాది సాయంకాలీన కృత్యములొనర్పవలసియున్నది. నేనిప్పుడైన మరల వచ్చినచో నీకు మాఆశ్రమమును జూపుటకుఁ గొనిపోయెదను. ఈసమయమున నాకు చాలా అవసరమైన పనియున్నది." ఇట్లు పలికి ఆమె కులుకుచు, ఓరచూపులతో నొయ్యారముగ ముని పుత్త్రునిఁ జూచుచుఁ బోయెను"

సూతుఁడిట్లనెను:- "మునులారా! ఆవేశ్య కనఁబడు నంతవఱకు మునిపుత్త్రుఁడు తదేక దృష్టితో నిలుచుండిఆమెను

జూచుచుండెను. ఆమెకనుమఱుగు కాఁగానే ఆతఁడు క్రిందఁ బడెను ఆతనికి మూర్ఛవచ్చెను. ఆసవమదముచే నాతని కన్నులెఱ్ఱనయ్యెను, హృదయములో నొకవిధమగు భ్రాంతి కలిగెను. ఆతని వక్ష్వమైన హృదయమును గలచినట్లుగ నుండెను. అందు మధురమగు వేదనకలుగుచుండెను. కొంత సేపటికి మునిపుత్రునకుఁ జైతన్యముకలిగెను, ఆతఁడు లేచి కూర్చుండెను. ఆతనికీప్రపంచ మంతయును శూన్యముగఁదోఁచుచుండెను. భూమితిరుగుచున్నట్లుండెను. చతుర్థశ చంద్రుఁడాతని యీదశనుగాంచి నవ్వుచుండెను. యువకముని యొక్క హృత్తంత్రులా వేశ్యా విరహవేదనచే మ్రోగుచుండెను. ఆతఁడు సంధ్యావందనమును, వేదపాఠమును, గోదోహనమును- సర్వమును మఱచి పిచ్చివానివలె నిర్నిమేష దృష్టితో నాకాశమువైపునకుఁ జూచుచుండెను. ఆతని నేత్రములనుండి అశ్రువులు స్రవించుచుండెను. ఆతఁడా వేశ్యాపుత్రియొక్క మనోమయమూర్తితో సంభాషించు చుండెను, ఆమెనుహృదయమందిరమునఁ గూర్చుండఁ బెట్టుకొని ఆమెను ధ్యానించు చుండెను.

# ఋష్యశృంగుఁడు మాయలోఁ బడినాడు.

(౭౧౧)

శ్లో॥ నాట్యసంగీత వాదిత్రై ర్విభ్రమాలింగ నార్హణైః
సతు రాజ్ఞోఽనపత్యస్య నిరూప్యేష్టిం మరుత్వతే॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౩ అ ౯ శ్లో॥

క॥ ఆడుచుఁ జెవులకు నింపుగఁ
బాడుచు నాలోక నిశిత బాణౌఘములన్
వీడుచు డగ్గఱ నోడుచుఁ
జేడియ లాతపసి కడకుఁ జేరి కలంపన్॥

శ్రీమదాంధ్ర భాగవతము.

శీల, శంకోచ, లజ్జా, వినయాది సద్గుణములు చిత్తమును కామినీక్రొగంటి చూపుల తూపులు భ్రుకుటీచాపమగు ధనస్సున సంధించి యువకుని హృదయమును వేధింపనంత పఱకేనిలుచును. మనస్సునఁ గామాసక్తి అంకురించినప్పుడు వ్యవహారమునందు గపటత బయలుదేరును. పెద్దల యెడల నాదరభావము తగ్గుచుండును. భావగోపన ప్రవృత్తి వృద్ధినిఁ బొందును. మనస్సన్య చింతనీయవస్తువులను వదలి యా సుందరమూర్తినే మనన మొనర్చుచుండును. భగవంతుని

సంహార షణ్ముఖమూర్తిని మనము నిత్యమును ధ్యానించు చుందుము. హార్దపూర్వకముగ మనస్సును దానియందు లగ్నమొనర్చుచుందుము ఎల్లప్పుడును దానిని సమ్ముఖమున నుంచుకొనుటకుఁ బ్రయత్నమొనర్చుచుందుము. నఖమునుండి శిఖపర్యంతము. శిఖనుండి చరణము వఱకును మనోయోగముచే దానినిఁ జింతించుచుందుము. అయినను నది మనస్సున నిలువదు. ఎన్నఁడును స్వప్నముననైనను గనఁబడదు. దానికి విపరీతముగ నొకానొక సుందరియగు కామినిని సహజ స్వభావమునఁ జూచినచో, చూచి దృష్టిపథమునుండి తొలఁగించినను, తత్సావలోకనముచే మనస్సు నందామూర్తి గట్టిగాఁ బాతుకొనును దానిని మఱచుట కెంతగాఢ ప్రయత్నమొనర్చిన నంతటి స్మృతి యధికమగుచుండును. ఇదియే యీసంసారము నేర్పఱచిన వాతని ప్రకృతి, మాయ లేక అవిద్యాజడరూపమును మిథ్యయగు మాయయందే ఇట్టి ఆకర్షణముండినచో నామాయాపతియందెంతటి యాకర్షణ ముండవలయును? ప్రాకృతిక సౌందర్యమందే యింతటి మాదకత యుండినఁ బ్రకృతి పతియగు నాపరమపురుషుని సౌందర్యమందెంతటి మోహకతయుండవలయును కాని దీనిని గ్రహించు యోగ్యత యుండవలదా? యోగ్యతయును నాతని కృపచేతనే ప్రాప్తముకాఁగలదు

సూతుఁడిట్లనెను:- "మునులారా! వేశ్య వెడలి పోయిన అల్పకాలమునకే విభాండక మహాముని సమిధల

మోఁపును శిరమునఁ బెట్టుకొని; కుశ, ఫలపుష్పములను గైకొని తన యాశ్రమమునకు వచ్చెను. నేఁడాతని పుత్రుఁడు మామూలు రీతిని నాతని సమ్మానింపలేదు. పరుగిడివచ్చి యాతని శిరస్సునుండి పక్వఫల మోఁపును దించలేదు. కాళ్లు కడుగుకొనుటకు కమండలువునందు నీరునింపుకొని తేలేదు. అతఁడు మునిఁగాంచి లేవనైన లేవలేదు. ముని ఆశ్రమమునకేతెంచు వచ్చినదియు నాతనికిఁ దెలియదు. దీనిఁగాంచి ముని చకితుఁడయ్యెను. నేఁడాతని పుత్రునకు వింత స్థితి కలిగెను. ఇంతకు పూర్వము ఋష్యశృంగుడిట్టి స్థితిలో నుండుటను జూడలేదు. ఋషిపుత్రుఁ డొంటరిగా నాశూన్యాశ్రమమునఁ గూర్చుండియుండెను, ఆ వేశ్యాపుత్రికయొక్క మనోహరమూర్తినిఁ దన్మయుఁడై ధ్యానముచేయుచుండెను. వియోగ, వివశతా, వికలతా, వ్యాకులతా కారణమున దీర్ఘనిట్టూర్పులను విడుచుచుండెను. అతని కన్నులెఱ్ఱఁ బడియుండెను. అతఁడు తదేకదృష్టితో నాకాశము వైపునకుఁ జూచుచుండెను. అతఁ డాకాశమునఁ ద్రాటక మొనర్చుచున్నట్లుండెను. అతని మనస్సు దూషితమైయుండెను. తనపుత్రుని యీస్థితినిఁ గాంచి ముని సమిధల మోఁపును దించియుంచి ఋష్యశృంగుని సమీపమునకుఁ బోయి యిట్లనెను:—"వత్సా! నేఁడు నీవిట్లున్నావేల? ఇంతవఱకు నీవు సాయంకాల సంధ్యాగ్ని హోత్రముల నేలఁగావింపలేదు. ఈప్రసూనములెందుకను గడఁగఁబడకయే పడియుండిన

నేల పర్ణశాలలోని వస్తువులన్నియును నస్తవ్యస్తముగఁ బడి యుండిన దేల? ఈయాసనము, మృగచర్మము లట్లు పడియున్న వేల? నాంతికొఱకు నీవు పూవులను బాలకుపిడువలేదు, ఆవులను బాలు పితుకలేదు నీకన్నులెఱ్ఱఁబడి యున్న వేల? నీవల్కలవస్త్రము లకు మాలిన్యమైన దేల? నీకిట్టి దయనీయదశ యే కారణము వలన నైనది? నీవస్వస్థమనస్కుఁడవై యుంటి వేల? ఇట్టిస్థితిలో నీవిదివఱకెన్నఁడును నిన్నుఁ జూచియుండలేదు నీవు నీదుఃఖచింత లకుఁ గారణమేమో నాకుఁ జెప్పుము"

ముని యొక్క యీ ప్రశ్నలను విని ఋష్యశృంగుఁడు లేచి ప్రాంజలియగుచు తన తండ్రికిఁ బ్రణామము గావించెను. అతఁ డత్యంతమమాయకుఁడు. మోసమును, కపటమును, దాపరిక మును నాతఁడు నేర్చుకొనలేదు ఇవి నగరముల యొక్కయు సభ్యతయొక్క యున్నతికిని సంబంధించినవి. సరళముగా, నిరా డంబరముగ వనజీవితమును గడుపు అమాయకపు మునికుమా రుఁడు దుఃఖమునందునే యుండెను అందువలన మునియడుగఁగా సరళతతో నిట్లనెను:— "తండ్రీ! ఏమి చెప్పుదును? మీరు వెడ లిన తరువాతి కొక తేజస్వియును, తపస్వియునగు మునియిచ్చ టకు విచ్చేసినాఁడు. తండ్రీ! నేఁటివఱకింతటి ప్రభావవంతుఁ డగు తపోధనుని దర్శనమును నేను జేయలేదు, ఆతని సమస్త విషయములు విచిత్రములుగను, నాకర్షకములుగ నుండెను. ఆతని వేషము మన మునులందఱి వేషమునకు విలక్షణముగ

నున్నది. ఆతని జడలు పెద్దవిగనున్నవి. అవి రెండు పాయలుగ వెనుకవైపున సమర్చఁబడి విచిత్రరీతిని వ్రేలాడుచుండెను. అవి మన జడలవలె సూక్ష్మముగను, కష్టముగను లేవు. అవి నునుపుగను, సుందరముగను నున్నవి. వానినుండి నిరంతరమొక దివ్యసుగంధము వెలువడుచుండెను. వానియందు చిత్రవిచిత్ర రంగులుగల పుష్పములు సూర్చఁబడియుండెను. ఇదిగో ఏను పొగాఁగొన్ని పుష్పములు పడియున్నవి. ఇవి యాతపోధనుని జడలనుండి రాలినవి. ఆతని మస్తకము విశాలముగను, నాకర్షకముగను నుండెను. మనము భస్మమును ధరించుచున్నామే, ఆముని అట్టి తిలకమును ధరింపలేదు. ఒక్క యెఱ్ఱని బొట్టును ధరించినాఁడు. ఆతని శరీరమున కలఁదు కొనినభస్మము నల్లగా లేదు. స్వచ్ఛముగను, సుగంధముగను నున్నది. ఆతని కనుబొమ్మలు మనకువలె లేవు, అట్టికనుబొమ్మలను నేనిదివఱకేను నిసిఁజూడలేదు. అవిదట్టముగను, వంకరగనునున్నవి. వానికేని రాచినాఁడో కాని అవి అంటుకొనియున్నవి. ఆతని నేత్రములు విశాలములుగను, కమలములవలెను నున్నవి ఆతఁడు నావైపు చూచినపుడు అమృతవృష్టిని గురిపించునట్లుండెను. ఆతని నాసిక మిక్కిలి మందముగను, నెత్తుగను, వలచగనుండెను. ఆతఁడెట్టి శీఘ్రమొనర్చినాఁడో కాని దానియందు గుండ్రని వస్త్రువును ధరించినాఁడు దానిలోని నీలపు కిరణములు మెఱయుచుండెను. తండ్రీ! కపోలములశోభను నినువర్ణింపఁ

జేయుచేనో కుండ్రని వస్తువులను గర్ణములందు ధరించినాఁడు. ఆతని దంతములాపుష్పాలవలెఁ దెల్లగనున్నవి. ఆతని ముఖకమలమునుండి నిరంతరము సుగంధము వెలువడుచుండెను. ఆతని పెదవులు దొండపండ్లవలె నుండెను. ఆతని రుద్రాక్షలు వన రుద్రాక్షలకు భిన్నముగనున్నవి. అవి నల్లగ లేవు, పచ్చగ నున్నవి. అవి తళతళ మెఱయుచున్నవి. ఆతనిది తులసీమాల కాదు. ఎఱ్ఱగను, నీలముగను, పచ్చగనున్న ముక్కలుగ నున్నవి. అవేవో తెలియవు. ఆతఁడు చాలమాలలను ధరించియుండెను ఆతని పుష్పమాలయును దివ్యమైనది. ఆతని బాహువులెత్తుపల్లములుగ సుందరముగనున్నవి. రుద్రాక్షల స్థానమున నాతఁడేదియో విచిత్రముగ మెరుగుచుండు వస్తువులను ధరించియుండెను. ఆతని కంఠమునకు క్రిందను వక్షస్థలముపైనను గుండ్రగను, నుబ్బెత్తుగను, రోమరహితముగను నున్న రెండు మాంసపిండములు కలవు. అవి ఒక యెఱ్ఱనిదియుఁ బలుచనిదియునగు నెఱ్ఱవిచిత్ర వస్త్రమునఁ గట్టఁబడినవి. ఆతఁడొక నీలపు వల్కలమును గట్టుకొనినాఁడు. అది అమిత పలచనగనున్నది దానినుండి అంతయును గనబడును. ఆతని వ్రేళ్ళు సన్నగను కోమలములుగను నున్నవి. ఆతని పవిత్రము కుశలతోఁ జేయఁబడియుండలేదు. దానిలో నేదో యెఱ్ఱగను దళతళమెఱయు వస్తువు బిగింపఁబడినది. ఆతని యుదరము కృశించినది. నాభి లోతుగను గుండ్రగను నున్నది. ఆతని

మేఖలమున మేఖలకు భిన్నముగనున్నది. దానిలోఁగల విచిత్ర మేమనఁగా నది మ్రోగును. ఆతని వల్కలములమీఁద నది మెఱుఁగుతీఁగవలె మెఱయును. ఆతని నితంబమితరమునుల నితంబములకంటెను, లావుగనున్నది. ఆతని వల్కలములన్నిట నుండియును సుగంధము వచ్చుచుండెను ఆతపోధనుండగు యోగి నడచుచున్నప్పుడాతని పాదములందేదో విచిత్రవస్తువు మిక్కిలి మధురస్వరమున మ్రోగుచుండును. ఆతని చరణములు కోమలములుగను, ఎఱ్ఱగను, రంగు వేయఁబడినట్లుగను, సుందరముగను, సుగంధయుక్తముగను నుండెను. ఆమహానుభావుఁడు విచిత్రముగ నడుచును. ఆతని ముఖమండలమున నిరంతరము మందహాసము వ్యాపించియుండును. ఆతఁడు కిలకిలనవ్వుచోఁ బుష్పములు వికసించినట్లుండెను. తండ్రీ! ఆతని తేజము, తపము, వ్రతము అవన్నియు నలౌకికములే. ఆతని బ్రహ్మచర్యవ్రతము పేరేమి? ఏయనుష్ఠానము ద్వారా ఆతఁడిట్టి తేజమును సంపాదించినాఁడు. నేనుగూడ ఆతనితోఁగూడి అట్టితపస్సునేచేసి అట్టి తేజమును బొందెదను.

తండ్రీ! ఆతఁడు నవ్వుచు నాదగ్గఱకు వచ్చినాఁడు. నేతనికిఁ బ్రణామమొనర్పఁ దలఁచితిని. పాదార్ఘ్యములను నీయఁ దలఁచితిని; కాని ఆతఁడు నాప్రణామమును స్వీకరింపలేదు. నేనొసంగిన పాదార్ఘ్యములను స్వీకరింపలేదు. నేనొసంగిన నేరేడుపండ్లను, పిచ్చలములను, బిల్వఫలములను, ఉసరిక

పంపెను. సీతాఫలము మొదలగు ఫలముల నాతఁడు గ్రహింపక దూరముగఁ బాఱవైచెను. ఆతనాతఁడు తనసంచి నుండి గుండ్రముగానుండు చిన్న చిన్న విచిత్రఫలములను దీసెను. ఆశ్చర్యమేమనఁగా తండ్రీ! ఆతని ఫలములకుఁబైన పెచ్చులేదు. గింజగాని, టెంకగాని లేదు. వాని రుచి అలౌకికమునుండెను. అన్యలోకసమానములగు నాఫలములు కంఠమున నిలుచుట లేదు. వానిని నోటనుంచుకొనఁగానే నాలుకయందు నోరూరును అవి వెంటనేమ్రింగుడు పడిపోవును. వానినన్నిటినిఁ దిన్నను తృప్తి జనింపదు వానిచే పండ్లును బులియవు. చిత్తమును విసుగుచెందదు. పండ్లతోఁబని లేదు. పెదవులుదాటఁగానే అవి కరిగిపోవును. వానికవియే క్రిందకుఁబోవును. అంతనాతఁడు తన కమండలువును దీసెను. అది మన కమండలువు సకుధి న్నముగనుండెను. అది మిక్కిలి మెఱయుచుఁ గొంచెము పొడుగుగనుండెను. దానినోరుచిన్నది. అది యేదోవస్తువుచే మూయఁబడియుండెను. దానిని దెఱచి దానినుండి అతఁడొక పేయపదార్థము నొసంగెను. దానిఁ దాగఁగనే నాకీభూమి యాకసము దిరుగుచున్నట్లుండెను. చిత్తమందు స్ఫూర్తియుత్పన్నమయ్యెను. ఇంద్రియములందు మాదకత్వము వ్యాపించెను. విచిత్ర పరిస్థితికలిగెను. తండ్రీ! అతనివద్ద బిల్వఫలము వలె నొక ఫలముకలదు దానినాతఁడు నేలమీఁదఁగొట్టఁగా నది యెగిరినది. అతఁడు దానిని మధ్యలోనే చేతులనుజాపి పట్టుకొ

నును. మరలఁగౌఁగిలించును, మాటలఁబలికి దానినిఁ దెచ్చెను. ఈవిధముగ నాతఁడు చాలసేపటివఱకు నాతోఁ గ్రీడించెను. ఆతఁడు మాటిమాటికిని నన్నుఁ గౌఁగిలించుకొనెను. అప్పుడు దానివలన నాకు మిక్కిలి సుఖముగఁ గనిపించి చాలసారులా తఁడు నాముఖముమీఁదఁ దనముఖమునుబెట్టి, అవ్యక్తమగు నోఁటిశబ్దమును గావించెను, దానివలన నాకు రోమాంచమయ్యె డిది. తండ్రీ! ఆమహాత్ముఁడు చాలమంచివాఁడు. ఆతఁడు నవ్వుచు నవ్వుచు నాతో సంభాషించుచుండును. నన్నెక్కు వగఁ బ్రేమించెడువాఁడు. ఆతని నడక, వైఖరి, రూపము, కూర్చుండుట, నిలుచుండుట, అవలోకనము, నవ్వు క్రీడ, వేదగానము, నృత్యము—అన్నియును మోహకములుగను విచిత్రములుగను నున్నవి. ఆతని జడలనుండి పుష్పములు రాలె డివి ఆతఁడు చాలసేపటివఱకు నాకడనే యుండెను. నాయనా! నామనస్సాతని వెంటనుండఁ దలఁచుకొనుచున్నది. ఆతఁడు వెడలి నప్పటినుండి నామనస్సు మిక్కిలి విచారము చెంది నది, శరీరము బరువుగానున్నది. ఒక్కక్షణమైనను నాతఁడు నామనస్సులో లేకుండఁడు. నేనును నాతనివలెఁ దపస్సును జేయఁగోరుచున్నాను ”

అమాయకుఁడును, నేమియును దెలియని వాఁడునగు తన పుత్రుని నోటినుండి యీవాక్యములన్నిటిని విని, ఒకా నొక కులట తన పిల్లవానిని మోసగింప వచ్చినదను సంగతిని

ముని గ్రహించెను. అయ్యో! ఈతఁ డొకజడుఁడై నేనెన్నో ప్రయ
త్నములు గావించితిని. సమస్తమును వ్యర్థములయ్యెనే నాకుమా
రుఁడు శ్రీకృష్ణునకు దూరముగ నుండవలయునని నేననుకొం
టిని. కృష్ణావతారి యీతఁడు దాని ననుభవించినాఁడు.
యిఁక వీనిని రక్షించుట అసంభవము. అయినను నాతఁడు
తన పుత్రుని స్త్రీజ్ఞానమును గలుగఁజేయనీయ లేదు. వయ
స్సువచ్చువఱకు బాలకుని నజ్ఞానమందే యుంచుటకు నాతఁడిట్ల
నెను:- "వత్సా! ఆతఁడు తపస్వియెన్నఁడును గాఁడు, రాక్ష
సుఁడు. రాక్షసులు యిట్లే మాయావులుగ నుందురు. నాన
విచిత్ర విచిత్ర వేషములను ధరించి కుపథములకు గొనిపోవు
చుందురు. మరల నెన్నఁడైన నిట్టివేషముల రాక్షసులు వచ్చి
నచో వారిని దాఁకరాదు పెద్దపెద్ద జడలు కలిగియుండి,
మూతిమీఁద గడ్డములును, మీసములును లేక, కంఠమునకుఁ
గ్రిందఁ వక్షస్థలమున మాంసపిండములున్నచో నట్టివారినందఱ
ను మోసపు రాక్షసులని భావింపవలయును. ఆఫలములు
విషఫలములు వాని నెన్నఁడును దినరాదు. ఆరాక్షసి నీకొసంగిన
పేయపదార్థము తపస్వుల కపేయము; దానివలన తప. స్తేజ,
ధర్మకర్మలన్నియును నష్టములగును. నీవు పొరపాటుననైనను
మరల నెన్నఁడును దానిఁ ద్రావరాదు. రాక్షసుల విషయ
మున జాగ్రత్తగ నుండవలయును వారినిఁ దాకినను బాపము
సంభవించును. అయినదేమో అయినది. గంగాస్నానమొన

ర్పుము. గాయత్రీని చెట్టింపుగా జపమొనర్పుము. సాయంకా
లీన అగ్నిహోత్రమును గావింపుము. ఆరాక్షసుని మఱచి
పొమ్ము."

ఋష్యశృంగుడు తండ్రితో మాత్రము 'సరియే' యనెను గాని ఆతడామెను మనస్సులో మఱవజాలకుండెను. ఒక్కసారి ఒక్కసుఖము ననుభవించినప్పుడు తీవ్రమైన వైరాగ్యము లేక దానిని మఱపింపలేము.

విభాండక మహర్షికి మిక్కిలి చింతకలిగెను. ఆతనికి రాత్రి నిద్రపట్టలేదు. ఆతడు తెల్లవారంగనే ఆవేశ్యను వెదకుటకు బోయెను. ముని తనను వెదకుచున్నాడని ఆమె తన గూఢచారులవలన దెలిసికొనెను. అందువలన నామె మూడు దినముల వఱకు దాగియుండెను. మునికి వనములో నెవరును దొరకక పోవునప్పటికి ఆతడు నిరాశను జెందెను.

మూడవదినమున నాతడు కుశసమిధలను దెచ్చుటకు వనమునకుబోగానే వేశ్యాపుత్రి మరల ఋష్యశృంగుని సమీపమునకు వచ్చెను ఆమెను జూడగానే మునిపుత్రునకు రోమములు నిక్కబొడిచెను. ఆనందోల్లాసముతో నిట్లనెను:- "మునివరా! నీవీమూడు దినములనుండి యెచ్చట నుంటివి? నాకు నీవు లేకున్న క్షణక్షణమును భారముగనున్నది నీసహ జ బ్రహ్మచర్య వ్రతమునకు నేనుమిక్కిలి ప్రభావితుడ

నైతిని. నాప్రాంతికి నీవు వచ్చుట యిష్టము లేదు. కావున దయయుంచి ఆతఁడు తిరిగి రాకపూర్వమే నీవు నన్ను నీయాశ్రమమునకుఁ గొనిపొమ్ము. నీయాశ్రమమును జూడవలయునని నాకు మిక్కిలి కోరికగనున్నది.”

వేశ్యకు గావలసినదిదియే ఆమె వెంటనే మునిపుత్రుని వెంటఁబెట్టుకొని పోయెను. నౌక దగ్గఱకు రాఁగానే ఆమె మునిని దానియందుఁ గూర్చుండఁబెట్టి, పల్లెవాండ్రతో మెల్లగా పడవను విడువుఁడని చెప్పెను. పడవవాండ్రు నౌకను వదలిరి. గంగయొక్క ఉత్తాలతరంగములను జీల్చుకొనుచు నౌక ప్రవాహమునఁ బోవుచుండెను. వేశ్య వివిధవిధముల పాడియును, నానావిధముల హావభావములను జూపియును మధురములును, కర్ణప్రియములునగు నాయామాటలను జెప్పుచు ఋష్యశృంగ మహాముని మనస్సును నానందింపఁ జేయుచుండెను. తాను దేవలోకమునకు వచ్చినట్లు ఋష్యశృంగుఁడు భావించుచుండెను. తాళస్వరయుక్తమును, మధురకంఠముతో సరళగానమును వినియును, నానాభావభంగిమములను సమ్మత నృత్యమును, వివిధవాద్యముల సుందరస్వరమును విని ముని ముగ్ధుఁడయ్యెను. చాలసార్లాతఁడు మధ్యలోఁ దండ్రిని స్మరించెను, కాని వేశ్యలాతనికాయా మాటలను జెప్పి మఱపించిరి.

సూతుఁడిట్లనెను:- "మునులారా! ఈవిధముగ వేశ్యలు వివిధోపాయములచే విభాండక మునియొక్క అమాయకపు పుత్రుని మాయచేసి తెచ్చిరి. ఈసమాచారము నంగదేశాధిపతియగు రోమపాదుఁడు వినఁగానే అతని హర్షమునకు మేర లేకుండెను.

# రోమపాదునివంశజులు.

(౭౦౧)

శ్లో॥ ప్రజామదాద్దశరథో యేన లేభే౽ప్రజాః ప్రజాః।
చతురంగో రోమపాదాత్పృథులాక్షస్తు తత్సుతః॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౩ అ. ౧౦ శ్లో॥

ఆ॥ ఆనృపాల చంద్రుఁడనపత్యుఁడై యుండ
నెఱిఁగి మునికులేంద్రుఁడింద్రుఁగూర్చి
యిష్టిసేసి సుతుల నిచ్చె నాతనికృపఁ
బంక్తిరథుఁడు పిదపఁ బడసెసుతుల॥

వ॥ ఆరోమపాదునకుఁ జతురంగుండును జతురంగునకుఁ బృథులాక్షుండును నుదయించిరి.”

శ్రీమదాంధ్రభాగవతము.

ఎంతటి కామాతుర పురుషునకైనను వానికత్యంత క్రోధమును దెప్పించినచోఁ గ్రోధావేశమందాతనికిఁ గామవాసన నశించిపోవును. ఇదేవిధముగఁ గ్రోధావిష్టునకుఁ దన కామవానుసారముగ మోహాకవస్తువులను జూపించినచో వాని క్రోధము నశించును. క్రోధ మొకవిధమగు నగ్ని. అగ్నియెట్లు జలముచే శాంతించునో అట్లే క్రోధాగ్ని శుచియును, సుంద

రమును, పవిత్రమును, సజ్జ్వలమును, మోహకమును, శృంగార రసయుక్తమునగు వస్తువులను గాంచినకొంలెఁచును. క్రోధిముందఱ క్రోధమును జూపిన నాతని క్రోధము వృద్ధి జెందును. చిత్తమున కనుకూలపరిస్థితి యుండినఁజిత్తము నీకా నీకైపోఁగలదు. అప్పుడు తాను జేసిన దానికిఁ బశ్చాత్తాపమును జెందును.

సూతుఁడిట్లనెను:- "మునులారా! అంగదేశ సమీపమునకు రాఁగానే వేశ్య తననావను నిలిపెను మునిపుత్రుఁడిట్లనెను:- "మునులారా! ఇప్పుడు మన మెచ్చటికి వచ్చితిమి?"

వృద్ధవేశ్య యిట్లనెను:- "ఆయుష్మంతా! ఇప్పుడు మనము మాయాశ్రమము నికటమునకు వచ్చితిమి రండు, మాయాశ్రమమును దిలకింపుఁడు.' ఇట్లు పలికి ఆమె మునిని రేవులో దింపెను ఈసమాచారమును దెలిసికొని రోమపాద మహారాజు వేలకొలఁది బ్రాహ్మణులను, మునులను వెంటఁ బెట్టుకొని ఋష్యశృంగ మహామునికి స్వాగతమొసంగ విచ్చేసెను. అతఁడు పాద్యార్ఘ్యముల నొసంగి, భక్తియుక్తముగ మునికి స్వాగతమొసంగి. అతనిని జాలవైభవముగ రథమందుఁ గూర్చుండఁబెట్టి తనరాజధానికిఁ గొనిపోయెను. మునిపుత్రుఁ డెన్నడును నగరమును జూచియుండలేదు. అతఁడు రాజధాని లోని వైభవమును, జనసమ్మర్దమును, స్త్రీపురుషులను, గొప్ప

గొప్ప భవనములను గాంచి చకితుఁడయ్యెను. రాజపురోహితుఁడు ఋష్యశృంగునకు సమస్త ప్రవృత్తి మార్గములను జెప్పెను, రాజు మిక్కిలి ఆదరసత్కారములతో మునిపుత్రునిఁ పనకరించుకొనెను. ఆతఁడచ్చటకు రాఁగానే యింద్రుఁడు వర్షమును గురిపించెను. ఎటుఁజూచినను జలమే కనఁబడుచుండెను. మరుభూమివలె శుష్కముగ నున్నభూమి వర్షము కురియుటచే సస్యశ్యామలమయ్యెను. సర్వత్ర పచ్చని గడ్డియును, గొల్లగ ధాన్యమును గనఁబడెను. రాజు పరమసుందరియును, సత్యాంత సుకుమారియును, గారాబు బిడ్డయునగు శాంతాదేవిని ఋష్యశృంగునకిచ్చి వివాహము కావించెను ఇది మునికాదు మనోహారిణియగు భగవన్మాయా స్వరూపిణి యనిఅప్పుడాతఁడు తెలిసికొనెను. ఇంతటి సుందరియగు భార్యనుగాంచి ముని అత్యంతానందమును జెందెను. ఆతఁడు రాజభవనమున సమస్తసుఖోపభోగ సామగ్రిని, సత్కారములనుబొంది శాంతతో గృహస్థధర్మమును బాలించుచుండెను. ముని యెట్లమాయకుఁడో, శుద్ధహృదయుఁడో హరిణ నేత్రములుకల శాంతయును నమాయకస్త్రీయే. శాంతాదేవి తన తను, మన, ధనములతోడను, సర్వస్వమును ముని చరణములకు సమర్పించెను. ఆమె నిష్కపట భావముతోఁ దన పతి పరమేశ్వరునిఁ బరిచర్యచేయసాగెను. తన సేవాశుశ్రూషల చేతను, వినయముచేతను అనుకూలాచరణముచేతను నామె

మునిని దన వశముకావించుకొనెను. వనమును మఱచిపోవు నట్లు మునియును నామె ప్రేమపాశమున బంధింపఁబడెను.

ఇప్పుడు విభాండక మహాముని తిరిగివచ్చి ఆశ్రమము నకు రాఁగానే అతనికి తనపుత్రుఁడు కన్పించకపోవుటచేఁ బరమ విస్మితుండయ్యెను. వెంటనే అతఁడు తనపుత్రుని నెవరో మోస గించిరని యనుమానించెను. అతఁడు దగ్గఱయున్న మునుల యాశ్రమముల నన్నిటిని వెదకెను. కాని పుత్రుని జాడ తెలియ లేదు. అతఁడు మిక్కిలి క్రోధముతోఁ దనపుత్రుని వెదకు చుండఁగా నొకవృక్షముని నవ్వి యిట్లనెను:– "నగరమునకుఁ బోయి చూడుము. నీకొడుకు నెవరును విక్రయింపలేదు."

ముని కనులెఱ్ఱఁజేసి యిట్లనెను:– "నాపుత్రుఁడమ్మఁదగిన వస్తువా యేమి?"

వృక్షముని యిట్లనెను:– "నీవు నీకొడుకును నీకాట వస్తువుగఁ జేసికొనినావు. అతనికి సాంసారిక జ్ఞానము నొసంగ లేదు. ఎవరితోఁ గలియనీయలేదు. అతనిఁ బ్రపంచమునకుఁ దెలియకుండఁ జేసితివి. అజ్ఞానములోఁ ద్యాగము లేదు. జ్ఞాన పూర్వకమగు త్యాగమే నిజమగు త్యాగము. అంధకారమును జూచిననే ప్రకాశముయొక్క మహత్త్వము తెలియనగును. రాత్రియొక్క జ్ఞానము కలిగిననే దినముయొక్క ఉపయోగము బుద్ధికి రాఁగలదు. ప్రవృత్తి మార్గముయొక్క

బ్రహ్మచర్యము చేసిన నివృత్తి మార్గము యొక్క ఉత్తమత్వమును గ్రాహ్య మెట్లు తెలియఁగలుగును? స్వాభావిక ప్రవృత్తులను పాత ప్రాకృతముగ నెట్లు నివారింపఁగలవు? సమావర్తనము, వివాహమోక్షములకు పూర్వము స్త్రీపరిచయము నొనర్పక నీవు పాపమొనర్చితివి. తపఃఫల స్వరూపముగ నంగదేశము నందు వర్షము కురియలేదు. నీవంగరాజుకడకుఁబోయి నీవు క్రొత్త పాఠమును దెలిసికొనుము"

ఇదంతయును నంగదేశపు రాజయొక్క పన్నాగమని యూహించి మునికిఁ దెలిసెను. అతఁడు క్రోధోద్రిక్తుఁడై శాప మొసఁగుట కుద్యుక్తుఁడయ్యెను. అంత మునులందఱును జేరి అట్లు చేయుట నడ్డగించిరి. శాస్త్రీయ ప్రమాణము నొసంగి వారతనికి నచ్చఁజెప్పిరి:— "నీవిట్లొనర్చుట అనుచితము నీవు ముందుగా నంగరాజు కడకుఁబోయి సమస్త విషయము లను తెలిసికొనవలయును. వారి విషయముల నన్నిటిని విని నీకెట్లుతోఁచిన నట్లు శాపమునో వరమునో యొసంగుము."

మునుల వాక్యములను విని విభాండకముని క్రోధోద్రేకుఁడై అంగదేశపు రాజధానియగు జంపాపురము (చంపారణ్యము) నకుఁబోయెను. ఈపన్నాగములో మునులకును భాగమున్నదని తోఁచుచున్నది. విభాండక మహాముని క్రోధమున వచ్చుచున్నాఁడను సంగతి రాజునకు ముందుగఁదెలి

సేసి అందమైన వారలను బాలకులై రాజకుమారులను
పంపి వారిని గ్రామములందు రాత్రికి స్వాగత సత్కారము
లొనర్చ నేర్పాటు గావించెను. ముని యే గ్రామమునకు బోయి
నను ఆ గ్రామములోని స్త్రీలును, బాలురును ఆతనికి మ్రొక్క-
లిడి యాదరించుచుండిరి. వస్తుప్రలక్ష్మిని నాతని కర్పించుచుండిరి
ముని యిట్లనుకొనుచుండెను:- "ఇవి యెవరి గ్రామములు" అప్పుడు
వారు సమాధానమును జెప్పిరి:- "స్వామీ! ఇవి ఋష్య
శృంగమహాముని గ్రామములు, రాజు తనపుత్రికా వివాహ
మున వరదానముక్రింద నొసంగినాడు" ఈవిధముగ నాయనన్ని
గ్రామములందును బూజింపబడుచు, సమ్మానింపబడుచుఁ
జంపాపురికిం జేరెను. రాజాతనికి గొప్పవైభవముగ స్వాగత
సత్కారములొనర్చెను. భగవానుండైనను వినయ పూజన
ములకుం బ్రసన్నుండగును. ఇంక మునిని యేమాయెను! ఆత
నికి ఉద్రేకము చెందిన రజోగుణము పోయెను. రాజాతని ముని
పుత్రుని భవనమునకుం గొనిపోయెను, స్వర్గమునం దిందుడను
న్నట్లు ఋష్యశృంగుం డత్యంతసన్మాన ప్రార్థకముగ రాజభవ
నమునందుండుటను గాంచెను, వేలకొలంది దాసదాసీ జనము
లాతని సేవలోనుండిరి. రాజకుమారియగు శాంత మెఱుగు
తీగవలె నటునుండి యిటు తన ప్రకాశముచే భవనమును
బ్రకాశింపఁ జేయుచు వయ్యారముగఁ దిరుగుచుండెను. తండ్రిని
జూడఁగనే ముని కుమారుఁడు లజ్జితుఁడై నిలువఁబడెను. పుత్రు

ఋ [illegible] మహర్షియగు ముని పాదములను బట్టుకొనెను.
అ[illegible] : బూజించి చేతులు జోడించుకొని నిలుచుండెను. ఇంతటి [illegible]ను, సుకుమారియును, రాజకుమారియునగు శాంత [illegible] ముని యొక్క కోపము కర్పూరమువలె కరిగి పోయెను. అతడు ప్రత్యుపకారముగా [illegible] శాంత [illegible] వారి [illegible] మూర్ఛనెను. వారికి పుత్రి [illegible] కలుగునట్లాశీర్వదించెను. అంగరాజగు రోమపాదుని గూడ అతడు కృపాదృష్టితో జూచెను. కొంతకాలము రాజా [illegible]మును స్వీకరించి [illegible] వదలి ముని తపస్సును చేయుటకు వనమునకు బోయెను.

ఇంతటి యశస్వియు తపస్వియు, సంయమియు, సరళుడునగు జామాతను గాంచిన రాజు యొక్క హర్షమునకు మేరలేకుండెను. కొలదికాలమునకు శాంతకొక పుత్రరత్నముదయించెను. దీనివలన రాజ్యమంతటను నానందము వ్యాపించెను.

ఒకదినమున శాంత సర్వసమర్థుడగు పతితో నిట్లనెను:- "ప్రాణనాథా! నాకు మీ యనుగ్రహమువలన సమస్త సుఖములును గలవు. కాని నాకు సోదరులు లేరు. ఈ మూలమున నా తల్లిదండ్రులును దుఃఖితులై యున్నారు. నాకును చింతగా నున్నది. నాకొక తమ్ముడుదయించు నట్టిదైన నుపాయమును గావింపుడు."

ఋష్యశృంగ మహాముని యిట్లనెను. "నేను ఇష్టి క్రమముగ బ్రాహ్మణుల చేతను జరిపించి దేవతాహ్వానమును గావించెదను. నేను ప్రత్యేకముగా ప్రధానదేవత యగు ఇంద్రునుగూర్చి పుత్రేష్టిని చేయించెదను. అతని అనుగ్రహము మహారాజునకు పుత్రప్రదానము గావింపగలదు."

ఇది వినగానే శాంత హర్షమునకు మేరలేకుండెను. ఆమె యీవృత్తాంతమును తన తల్లిదండ్రులకు చెప్పెను. రాజు తన శ్రేష్ఠులగు బ్రాహ్మణులను జాలమందిని పిలిపించి యజ్ఞము నకు కావలసిన యేర్పాటులన్నిటిని గావించెను. మహావైభవ ముగ యజ్ఞము జరిగెను. ఆయజ్ఞఫలము వెంటనే లభించెను. ఇంద్రుడు ప్రసన్నుడై రాజు పుత్రసంతానమునకు నాశీర్వ దించెను. మహారాణి గర్భవతియై నియత సమయమునకు ఆమె ఒక పుత్రరత్నమును ప్రసవించెను. రాజా కుమారునకు చతు రంగుడను పేరును పెట్టెను. చతురంగుడు శుక్లపక్ష చంద్రుని వలె దినదిన ప్రవర్ధమానుడగుచుండెను.

తన పుత్రికయగు శాంతయొక్క భర్త పుత్రేష్టిని చేయించు చుటలో మిక్కిలి నిపుణుడను విషయమును నయోధ్యాధి పతియగు దశరథ మహారాజునకు తెలియగానే ఆతండును ననునయ వినయములను గావించి శాంతాసహితుడైన ఋష్యశృంగునిని దనకడకు పిలిపించుకొనెను. రాజయొక్క

బలవంతము చేతను, వసిష్ఠుని సమ్మతిచేతను దశరథుని చేత కూడ ఋష్యశృంగ మహాముని పుత్రకామేష్టిం జేయించెను. దానికి ఫల స్వరూపముగ రవికుల మండనుండును, కౌశల్యానంద వర్ధనుండును విశ్వవంద్యుడగు రామచంద్రుడును, కైకకు సాకార స్వరూపుడగు భరతుడును, సుమిత్రానంద వర్ధనులగు లక్ష్మణ శత్రుఘ్నులును జన్మించిరి

శాంతకు భర్తయగు ప్రసిద్ధుండగు మునిపుంగవుడగు ఋష్యశృంగుడును రాజుకడ సన్మానముం బొంది మరల వనమునకుం బోయెను. ఇప్పుడు పాంచాల దేశమునందలి గంగాతీరమున కాన్యకుబ్జదేశమునకువచ్చి నివసింపసాగెను, శాంతయును రాజభోగములనువిడి ఆతనితోడనే నివసించుచు నాతని సేవించుచుండెను. ఋష్యశృంగ మహర్షి యొక్క ఆశ్రమము కాన్యకుబ్జదేశమందు గంగాతటమున ఫరుక్కాబాదు జిల్లాలో శృంగి రామపురమను పేర నిప్పటికిని గలదు అచ్చట గొప్ప యుత్సవము జరుగుచుండును.

ఈవిధముగ రోమపాదుని పుత్రిక ఋష్యశృంగునికిం బెండ్లాయెను. మహారాజు పుత్రుడగు చతురంగుడు మిక్కిలి ధర్మాత్ముడును గుణగ్రాహియునై యుండెను. ఆతనిపుత్రుడు పృథులాక్షుడు పృథులాక్షుని పుత్రులు బృహద్రథుడు, బృహత్కర్మ, బృహద్భానువను ముగ్గురు పుత్రులు కలరు.

వారిలో నందనుఁడెట్టఁ జ్యేష్ఠుఁడగు బృహద్రథునకు బృహద్భానుఁడు బృహన్మనుఁడు. అతనికి జయద్రథుఁడును, జయద్రథునకు సంభూతియను భార్యయందు విజయుఁడును పుత్రుఁడుదయించెను. విజయునకు ధృతి, ధృతికి ధృతవ్రతుఁడు. అతనికి సత్కర్మ. ఆసత్కర్మని పుత్రుఁడే సూతరాజగు అధిరథుఁడు.

అధిరథునకెవరును బిడ్డలులేరు. ఒకదినమున నాతఁడు గంగాస్నాన మొనర్చుచుండఁగా నాతనికి గంగాప్రవాహమున నొక పెట్టె కొట్టుకొని పోవుచుండెను. పట్టినాఁడతఁడే నాతఁడా పెట్టెను తెప్పించెను. దానిలో నొక సుందర బాలకుఁడుండెను. ఆతని శరీరకాంతి దేవకుమారునివలె నుండెను. కర్ణములందాతనికి స్వాభావిక దివ్యకుండలములుండెను. రాజాతనిని దన యింటికిఁ గొనివచ్చి వానిని దన పుత్రునిఁగా భావించుచు వానిని బోషించుచుండెను. ఈతఁడు కన్యావస్థయందు కుంతీగర్భమున సూర్యభగవానుని ద్వారా ప్రసూతిన కానీనపుత్రుఁడు. రాజాతనిఁ దన పుత్రునిఁగా భావించెను. ఆతఁడు దనపత్నియగు రాధకొసంగెను, అందువలన నీతఁడు రాధేయుఁడనఁబడెను, అనంతరము అధిరథునకు పుత్రులింకను కలిగిరి. కర్ణునకును జాలమంది పుత్రులుదయించిరి. వారిలో వృషసేనుఁడు ముఖ్యుఁడు. ఇతనివలన నీతనివంశము విస్తరించెను. దానినెంతని చెప్పఁగలను. వ గ

దేశమునందును, బర్హిష్మతిను, పృథివియందును నిప్పటికిని చాలమంది క్షత్రసంశ్రేష్ఠులగు కాయస్థులు కలరు.

సూతుఁడిట్లనెను:– “మునులారా! ఈవిధముగనత్యంత సంక్షేపముగ నేను యయాతి మహారాజుయొక్క చతుర్థ పుత్రుఁడగు నణువంశ వర్ణనము గావించితిని. ఇప్పుడింకఁ ద్వితీయపుత్రుఁడగు ద్రుహ్యుని వంశమును నతి సంక్షేపముగ వర్ణించెదను వినుఁడు.”



# ద్రుహ్యు తుర్వసు వంశజులు.

(30వ)

శ్లో॥ ద్రుహ్యోశ్చ తనయో బభ్రుః సేతుస్తస్యాత్మజస్తతః
ఆరబ్ధస్తస్య గాంధారస్తస్య ధర్మస్తతో ధృతః

శ్రీభాగ ౯ స్కం. ౨౩ అ. ౧౪శ్లో.

"వ..... ద్రుహ్యునకు బభ్రుసేతువు బభ్రుసేతువునకు నారబ్ధుండు నారబ్ధునకు గాంధారుండు గాంధారునకు ధర్ముండు ధర్మునకు ధృతుండు నుదయించిరి."

శ్రీమదాంధ్ర భాగవతము.

ఏకులమందొక భగవద్భక్తుఁడుదయించినాఁడో ఆకులము తనవంశమునకటు యేడుతరములును నిటు యేడుతరములును, నేడు మాతృకుల తరములను దరింపఁజేయును. అట్టియెడ నేకులమందైనను భక్తభావనుఁడగు వాసుదేవ భగవానుఁడు ప్రకటమైనచో నింకఁ జెప్పవలసినదేమున్నది? ఆకులమంతయును ధన్యమగును. సూర్యవంశమున కింతటి మహిమ యేలవచ్చినది? దానిలో రవికుల తిలకుఁడగు శ్రీరాఘవుఁడవతరించుట చేతనే. ఆజన్ముఁడయ్యును నాతఁడు సూర్యవంశమున జన్మించెను. అందువలన నాకులము పరమపావనమైనది,

చంద్రవంశమునకు నింతయే చంద్రవంశమందొకరికి మించిన వారొకరుగ శూరవీరులును, యశస్వులును, ప్రతాపవంతులగు రాజులుండినను, వారందఱును మరణధర్మము కలవారే ఈవంశమునకు మహత్త్వము యాదవేంద్రుఁడగు శ్రీ కృష్ణచంద్ర భగవానుని యవతార కారణమునఁ గలిగెను. యయాతి జ్యేష్ఠ పుత్రుఁడగు యదుమహారాజు తండ్రిశాపముచే పితృరాజ్య సింహాసనహీనుఁడైనను భగవంతుఁడవతరించుటచే దేవతలకుఁగూడ ఆకులము పరమ వందనీయమైనది. భగవంతుని సంబంధముచే సమస్త యాదవుల కులములన్నియును బరమ కీర్తనీయములైనవి.

సూతుఁడిట్లనెను:- "మునులారా! నేను యయాతియొక్క పంచమ. చతుర్థపుత్రులగు పూరు, అనువంశములను గూర్చి చెప్పితిని. ఇప్పుడత్యంత సంక్షేపముగ నాతని తృతీయపుత్రుఁడగు ద్రుహ్యునివంశమునుగూర్చి చెప్పెదను. వీరు హిమాలయముల కిటునటునుగల అనార్యమ్లేచ్ఛ (పార్వత, టిబ్బతు, కాబులు, కంధారము, రష్యా, చీనా, జపాను) దేశములకు రాజులైరి. వీరు వర్ణాశ్రమ దేశపు హద్దుల కావలనుండుటచే సంస్కారహీనులైరి మ్లేచ్ఛసంసర్గముచే వారితో వివాహాది సంబంధములను జేసికొనుటచే వీరును మ్లేచ్ఛప్రాయులైరి. కావున నీకులములోఁ గొందఱు రాజులనుగూర్చియే నామమాత్రముగఁ జెప్పెదను.

మహాప్రస్థుని ప్రత్యేకము జన్మించెను. అతనికి సేతుప్రుడు, సేతుప్రున కారబ్బుండును. అతనికి గాంధారుడను పుత్రుడుదయిం చెను. ఈగాంధారుని పేరనే గాంధార (కాబూలు-కందహారము) దేశము ప్రసిద్ధి వహించెను. ఈదేశములో ఫలములెక్కువగ పండును. అచ్చటి దానిమ్మపండ్లు చాల ప్రసిద్ధములు. ఈదేశ ములోని అశ్వములును ప్రసిద్ధి కలవియే. గాంధారరాజగు గాంధారు నకు ధర్ముడును, ధర్మునకు ధృతుడును, అతనికి దుర్మదు డును, దుర్మదుని పుత్రుడు ప్రచేతుడయ్యెను. ప్రచేతునకు జనమ పరాక్రమవంతులగు నూర్గురు పుత్రులుదయించిరి. వీరు పర్వతములను, సముద్రములను దాటి గొప్పగొప్ప ద్వీప ములకు పోయిరి. వారచ్చటి తమ యధీనదేశముల నేర్పరచు కొనిరి. ద్విజులకు దూరముగ నుండుటచేతను, శీతప్రాయప్రదే శములందుండుటచేతను శరీరరంగు మారిపోయెను. వీరు నానాప్రకార హీనులైరి. పిదప యీదేశములన్నియును ప్రాచీన మానవశాస్త్రానుసారముగ భారతవర్షమందే యున్నను, వర్ణా శ్రమ ధర్మానుయాయులున్నంతవఱకే భారతవర్షమని పిలువ బడుచుండెను. అనగా హిమాలయము మొదలు కన్యాకు మారి వఱకును అటక నదిమొదలు కటకము (జగన్నాథపురి) వఱకును. తరువాత గాంధార దేశమును భారతవర్షమునుండి విడివడెను. ఇప్పుడును భారతదేశములోని కొన్నిప్రాంతములు యవనాధిక్యతచే దాము భారతదేశమునకు వేఱుగనుంటిమను

పున్నాడు. ఈ వంశము కాలక్రమమున భారతదేశపు సరిహద్దు నంతయు నిండియున్నది. నేను కన్నడు యయాతి పుత్రుడగు ద్రుహ్యు వంశము వర్ణించితిని. ఈవంశము శర్మిష్ఠకుఁ బుట్టిన యయాతి యొక్క మూడవ కుమారుల వంశమును నేను జెప్పితిని. ఇప్పుడు దేవయాని వలనఁ బుట్టిన యయాతియొక్క ద్వితీయ పుత్రుడగు తుర్వసుని వంశముఁ జెప్పెద వినుఁడు.

తుర్వసు మహారాజు కుమారుఁడు వహ్ని, వహ్ని పుత్రుఁడు భర్గుఁడు. భర్గునకు భానుమాంతుఁడు జన్మించెను. భానుమాంతుని పుత్రుఁడు త్రిభానుఁడు. ఈత్రిభానునకే పరమ యశస్వియును, ఉదారబుద్ధియునగు కరంధమ మహారాజుద యించెను ఈకరంధముని పుత్రుఁడే మరుతుఁడు. అతఁడు గొప్పయజ్ఞమును గావించెను. అతనికి సమానముగ వైభవముతో యజ్ఞముసు గావించిన రాజింతవఱకును లేఁడు. ఈ మరుతుఁడు పుత్రహీనుఁడయ్యెను. ఈతఁడు పురువంశీయుఁడగు దుష్యంతునిఁ బుత్రునిగా భావించెను, అతనికి ముందుగాని వెనుకగాని తండ్రికి వేఱుగాఁ బుత్రులు లేకపోవుటచే నీతఁడు రాజ్యలోభముచే మరలఁ బూరువంశమందే కలిసిపోయెను. తరువాత నీతనివంశము నడిచినది లేనిది తెలియుటలేదు.

ఇదివిని శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఇప్పుడు తెలియ నిండు తెలియకపోనిండు మేమీ వంశావళిని వినివిని విసుగున

జెంపితిమి మత్స్యమత్స్య నీవ్రుచెప్పు మంచివాంచి సదాచా-
ఖ్యానములను విన మనస్సు ఉవ్విళ్లూరు చున్నది; కాని
యాతని కాలపు ప్రస్తావనయు, ఇతరుల ప్రస్తావనయు చెప్పు
చున్నప్పుడు నేను నేనుమున్ముందుగా గమనించని సందేహ
పానము పెచ్చుచున్నాను. ఇప్పుడు నీవు రాజర్షి యయాతి
యొక్క కల్పుసప్రశస్తిల సంగతి చెప్పితివి నీవు మహాభార
తని చాల సందేహమునకు చెప్పితివని యొప్పుకొనుచున్నాను.
కాని చెప్పినంతకంటె చాలును. ఇప్పుడు నీవు యయాతి మహా
రాజుయొక్క శ్రేష్ఠ, శ్రేష్ఠ ప్రతిష్టలను యమునకుంచుకు
గూర్చి వర్ణింపుము. వినులోను జాలముక్యముఖ్యులైన ప్రసి
ద్ధులైన రాజులను గూర్చియో వర్ణింపవలెను. ఇప్పుడు శ్రేష్ఠ
కథను గూర్చి చెప్పుము. సంచారందమువి కమలీయ శ్రీకృష్ణ నిన
పింపుము ప్రజమునకలిగియు, ముఖ్యముండలిని శ్రీకృష్ణు
దలిసియు భగవానుని శ్రీకృష్ణుని లీలలను వర్ణింపుము. కర్ణ
ముల సార్థకత దీనిలో వేళ్లలకు ఆశ్చర్యకరమా లోభముచేతనే
మేము క్షేత్రములో నిమా కథలను వినుచున్నాము.
కాని ఆవస్తుప్రశ్రేణి దానినే చెప్పవలయును."

వైశంపాయనుడనెను:- "సరియే స్వామీ! ఇప్పుడు నేను
యమునంతరస్నముకు గానించెదను. కొంచెము నీవు శ్రద్ధగా
వానిని గానింపుడు. అంతేయును చనమేకదా. దానిలో
త్రాక్క, త్రోలు సంజయుండకు"

# యదువంశ వర్ణనము.

శ్లో॥ యయాతేర్జ్యేష్ఠ పుత్రస్య యదోర్వంశం నరర్షభ।
వర్ణయామి మహాపుణ్యం సర్వపాపహరం నృణామ్॥
యదోర్వంశం నరః శ్రుత్వా సర్వపాపైః ప్రముచ్యతే।
యత్రావతీర్ణో భగవాన్ పరమాత్మా నరాకృతిః॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౩ అ. ౧౮-౧౯ శ్లో॥

చ॥ అనఘ యయాతి పెద్దకొడు
కైన యదుక్షితిపాలు వంశమున్
వినినఁ బఠించినన్ నరుఁడు
వెండియుఁ బుట్టఁడు ముక్తిఁబొందు న
య్యనుపమమూర్తి విష్ణుఁడు న
రాకృతిఁబొంది జనించెఁగావునన్
వినుము నరేంద్ర నావలుకు
వీనులు పండువు గాఁగఁ జెప్పెదన్॥

శ్రీమదాంధ్ర భాగవతము.

ఏకులమందు భగవదవతారము వచ్చినదో ఆకులమత్యంత పావనమైనదియును, సర్వశ్రేష్ఠమునై యున్నది. భగీరథుఁడు తన తపోబలముచే గంగను భూతలమునకుఁ దెచ్చి

నాఁడు; కాని దానిలో సగర చక్రవర్తి అసమంజసుఁడు. అంశు మంతుఁడు, దిలీపుఁడు వీరందఱయొక్క తపస్సును కేవలము సమ్మిళితమైయున్నది. అయినను తరువాతను భగవత్ త్రిపథ గామినియగు గంగ ప్రసన్నయై భక్త వత్సలుఁడగు భగీరథునివెను వెంటవచ్చినది. అదేవిధముగ శ్రీదేవకీ వసుదేవులయొక్కయు నంద యశోదలయొక్కయు పుణ్యప్రభావముచేఁ బ్రభువవత రించెను, కాని యింతలో యదువంశములోని సమస్తరాజుల పుణ్యము సమ్మిళితమైయున్నది. ప్రభు ప్రాకట్యము పుణ్యమును వలనఁగాని, ఇంకేసాధనము వలనఁగాని కాదు. ఆతఁడు స్వయ ముగ ననుగ్రహించి యేకులమును పావనము చేయఁదలఁచునో ఏవంశమునకు గొప్పతన మొసఁగఁదలఁచునో దానిలోఁ బ్రక టమగును. ఆతని నేసాధనలును బంధింపఁజాలవు. ఆతఁడు ప్రేమపాశమున బంధింపఁబడి నాట్య మొనర్పఁగలఁడు. ఈ అష్టావింశతి మన్వంతరమున ద్వాపరయుగాంతమం దాతఁడు యదుకులము ననుగ్రహించెను. అందువలన నిప్పుడు యదు కుల చరిత్రము చెప్పఁబడుచున్నది,

సూతుఁడిట్లనెను:— "మునులారా! ఇప్పుడు నేను యయాతి మహారాజుయొక్క జ్యేష్ఠ శ్రేష్ఠ పుత్రుఁడును శుక్ర తనూజయగు దేవయాని గర్భమునఁ బ్రథమమున జనించిన వాఁడునగు యదువంశవర్ణన మొనర్చెదను. ఆవంశమందే అజన్ముఁడగు వాసుదేవుఁడు నరరూపమున నవతరించినాఁడు.

యయాతి దేవయానుల కేవిధముగ యదువు జన్మించి నదియును, నవిధముగనే శుక్రశాపముచే వృద్ధావస్థను గ్రహించి పుత్రునిచే క్షత్రియధర్మాభివృద్ధిని గాంచినదియును నేని పూర్వభాగమున యయాతి చరిత్రమందును జెప్పియుంటిని. ఇక్ష్వాకుని తరవాత వంశమును వినుడు. యదుమహారాజునకు నలుగురు కుమారులు కలిగిరి. వారు చతుర్విధ పురుషార్థములో, నాలుగు వేదములో, నాలుగువర్ణములో, నాల్గాశ్రమములో మూర్తీభవించినట్లుదయించిరి. వారి పేర్లు సహస్రజిత్, క్రోష్ఠ, నల, రిపులనునవి వీరిలో సహస్రజిత్, క్రోష్ఠుల యొక్క వంశములను వర్ణించెదను.

సహస్రజిత్ కుమారుఁడు శతజిత్తు. ఈశతజిత్తునకు ముగ్గురు కొడుకులుదయించిరి - మొదటివాఁడు మహాహయుఁడు, రెండవవాఁడు వేణుహయుఁడు, మూఁడవవాఁడు హైహయుఁడు. వీరందఱిలోఁ జిన్నవాఁడును మూఁడవవాఁడగు హైహయుఁడు మిక్కిలి పరాక్రమవంతుఁడును బ్రభావశాలియునై యుండెను. ఈతని పేరున హైహయవంశము నడచెను. హైహయ వంశక్షత్రియులు మిక్కిలి బలవంతులుగ నెన్నఁబడుచుండిరి. హైహయునకు ధర్ముఁడును. ఆతనికి నేత్రుఁడునుదయించిరి. నేత్రుని పుత్రుఁడు కుంతి. కుంతికి సోహంజి, సోహంజికి పరమయశస్వియగు మహిష్మంతుఁడుదయించినాఁడు. ఆతఁడు నర్మదాతీరమునఁ దన నామముచే

మహిష్మతీపురమును పాలించు ప్రభువు [illegible]. వానికి రాజ్ఞి నిగా కౌసల్యదేవి సుఖముగ రాజ్యము చేయుచుండెను. మహిష్మంతునకు భద్రసేనుడను నామముండెను. ఇతనికి ధనకుండను కుమారుడుండెను. ధనకునకు నలుగురు కుమారులు. కృతవీర్యుడు, కృతాగ్ని, కృతవర్మ, కృతౌజులను పేర్లు గలవారై యుండిరి. పెద్దవాడైన కృతవీర్యుడు బల, బుద్ధి, పరాక్రమములందును, యశోఖ్యాతులందును సర్వశ్రేష్ఠుడయ్యెను. ఈతని పుత్రుడే సహస్రార్జునుడు. కృతవీర్యుని పుత్రుడగుటచే కార్తవీర్యుడను పేరుచేతను ప్రసిద్ధికెక్కెను. ఈ కార్తవీర్య సహస్రార్జునుడు చక్రవర్తియయ్యెను. ఈతని కాలమున భూమియందీతనికి సాటియైన రాజు లేకుండెను. సూర్యవంశ, చంద్రవంశపు రాజులందఱను జయించి యీతడు సప్తద్వీప చక్రవర్తియగు సమస్త పాలకుడు నేకాకిగ సుఖభోగించెను. అసమానమైన నీ రాజుతో యజ్ఞదాన, తపో, యోగ, విద్యా, వీర్యములందు పోలినవాడొక్కడును లేకుండెను. ఆత్రేయుని వద్ద యుక్తమునర్చిన సిద్ధుల విజయమును పొందవలసినదే ఈతనివెన్నంటు మృత్యువు కాలేదు. ఈతని బలమును దగ్గలేదు. ఈతనికి ధనైశ్వర్యము లెన్నడును కొదువలేదు. ఎనుబదియైదువేల సంవత్సరములీతడు సమస్తేంద్రియ భోగములను నవ్యాహతగతిచే భోగించుచుండెను. అసమానుడైన నీతడొక్కడే చక్రవర్తియగు రాజు.

శౌనకుఁడిట్లు పలికెను:- "సూతా! యదు వంశరాజులకు యయాతి శాపముచేఁ జక్రవర్తి సింహాసనముఁ గూర్చుండెడి అధికారము లేదు కదా? అట్టియెడ నీతఁడేకచ్ఛత్రాధిపతి యెట్లాయెను."

అందులకు సూతుఁడిట్లు పలికెను:- "స్వామీ! శాప పాపములు బలవంతుల నేమియును జేయఁజాలవు. భగవంతుని కెవరి పూర్ణ కృపకలదో ఆతనికి శాపములన్నియును సమాప్తము లగును. వీనికి శాపమొసఁగినది వీనికులములోని మానవులే కదా! భగవంతుని అంశావతారుఁడును, నవధూతయనగు దత్తాత్రేయు నీతఁడు చాల శ్రద్ధతో సేవించియుండెను. అత్యధికముగ సేవాశుశ్రూషలొనర్చి యీతఁడు దత్తాత్రేయ భగవానుని ప్రసన్ను నొనర్చుకొని, ఆతని వలన యోగవిద్యను, సమస్తములగు నణిమాది సిద్ధులను బొందెను. దత్త భగవానుని కృపచేతనే ఆతఁడు వేయిబాహువులను బొందెను దత్త భగవానుఁడీతని నాశీర్వదించుచు నిట్లనెను:- "భగవంతుఁడు తప్ప యింకెవ్వరియుండును నిన్ను యుద్ధమున జయింపఁజాలఁడు. సర్వత్రనీకు విజయముకలుగును." అందువలన నీతఁడే రాజుమీఁద యుద్ధమొనర్చినను నాతఁడు లొంగిపోవలసినదే. ఆతని సమ్ముఖమున నిలుచుట కెవరికిని సాహసములేకుండెను. చివరకు భగవంతుఁడు పరశురామ రూపమునఁ బ్రకటమై యీతని వధించినాఁడు. ఈ కార్తవీర్య సహస్రార్జునుఁడును

భగవంతునియొక్క కళావతారముగ చెప్పబడినాడు. పురాణములలో నీతని మహిమ విశేషకలదు. ఇతని కీర్తిగానము ప్రియము గలదు. ఇతని పరాక్రమము పవిత్ర ప్రసంగమున చెప్పబడియున్నది. కావున చాల మందికి చెప్పవలసిన పనిలేదు. ఆదిరములలో భూమియందలి క్షత్రియులందరును మదముతోనుండిరి. వారు విప్రులను బ్రాహ్మణులనవమానము చేయసాగిరి. ... చేయకుండిరి ఈసహస్రార్జునకు యోగబలముతో దానుండెను అష్టసిద్ధులను ప్రాప్తించెను. శరీరమందును అమిత పరాక్రమము కలదు ఇతడు సప్తద్వీపవతియగు పృథివికి చక్రవర్తి. ఇతనికి మహాబలశాలురగు వేయిమంది పుత్రులు గలరు. ఈ వస్తువులన్నియు నుండుటచే మహారాజు దర్పముండవలసిన దానికంటె నధికమయ్యెను. ఆదర్పమున నితడు పరశురాముని తండ్రియగు జమదగ్ని మహర్షియొక్క యజ్ఞీయ కామధేనువును హరించెను అంతట క్రోధమును వహించి పరశురాముడితని చంపుటయేగాక అతని పుత్రులను కూడ యమసదనమునకుం బంపెను. వేయిమందిలో దప్పించుకొని కేవలమైదుగురు మాత్రము బ్రతికిరి. వారు జయధ్వజ, శూరసేన, వృషభ మధు, ఊర్జితులనువారు. వీరివలననే తరువాత హై హ య వం శ వృద్ధియయ్యెను

ఈ హైహయులలో సంకటజనకుండు పెద్దవాఁడగు జయధ్వజునకుఁ దాళజంఘుఁడను గొప్ప ప్రభావశాలియును, బలియును నగు పుత్రుఁడుదయించెను. ఆతనికి నూర్గురు కొడుకులుదయించిరి వారందఱును దాళజంఘులను క్షత్రియులనఁబడిరి.

ఈ తాళజంఘులను క్షత్రియుల కాలములో నయోధ్యయందు సూర్యవంశీయుఁడగు బాహుక మహారాజు రాజ్యము చేయుచుండెను. వీరందఱు నయోధ్యమీఁదకు దండెత్తి, అయోధ్యారాజ్యమును జయించి తమ రాజ్యమందు గలుపుకొనిరి. బాహుకుఁడు తన భార్యలతోఁ గలిసి వనమునకుఁ బోయి ఔర్వమున్యాశ్రమమున నివసించుచుండెను. ఈతఁడు తన రాణి గర్భవతిగానుండఁగా మరణించెను. తరువాత నా రాణి గర్భమునుండి చక్రవర్తియగు సగరుఁడుదయించెను. సమర్థుఁడు కాఁగానే ఆతఁడు సైన్యమును గూర్చుకొని తాలజంఘులపైకి దండెత్తెను దానిలోఁ జాలమంది తాళజంఘులు చచ్చిరి. వారికి సహాయముగ వచ్చిన యవన, శక, బర్బర, హైహయాదులు సగరునిచే నోడిపోయిరి. వారందఱును సగరుని భయముచే భయభీతులరై ఆతని గురువగు నౌర్వుని శరణముఁ జొరఁబోయిరి. గురువు సగరునితో వారికి ప్రాణదానమొసఁగుమనెను. సగరుఁడు వారినిఁజంపక, ఆసమయమునఁ గల ఆచారము ననుసరించి వారిని వేదబాహ్యులను గావించి వర్ణాశ్రమ ధర్మమునుండి వెలివైచెను. వీరవర్ణాశ్రమ వేద

బాహ్యులగు ననార్యులని గుర్తింపఁ దగినవారుగ వారందఱును విచిత్రవేషములను ధరించిరి. తాళజంఘుని నూర్గురు పుత్రులలో నందఱికంటెఁ బెద్దవాఁడు వీతిహోత్రుఁడు. సగరచక్రవర్తి ఈతనివరాత్రియు కేవలబాహ్యులైన ర్వుక పైతృకరాజ్యము నీతనికొసంగినట్లు తోఁచుచున్నది. ఆవీతిహోత్రుని పుత్రుఁడే మహాయశస్వియగు మధువు. ఈతని కారణముననే యదువంశ యాదవులను మాధవులనియుఁ, మధు వంశీయులనియు సంజ్ఞ యేర్పడినది. ఈమధువునకును నూర్గురు పుత్రులుదయించిరి. వీరు నూర్గురులో వృష్ణియనువాఁడు జ్యేష్ఠుఁడును శ్రేష్ఠుఁడునై యుండెను. ఈవృష్ణి నామముచే యాదవులకు వృష్ణివంశీయులనియును వార్ష్ణేయులనియును పేరు వచ్చెను. యదువు, మధువు వృష్ణి-వీరీకులవారును మిగుల పరమకీర్తిమంతులైరి: అందువలన నీవంశము వారిని యాదవులనియు, మాధవులనియు, వార్ష్ణేయులనియును పిలువఁబడుచుండిరి ”

సూతుఁడిట్లనెను:_ “మునులారా! సంక్షేపముగ నేను యదుమహారాజునొక్క జ్యేష్ఠపుత్రుఁడగు సహస్రజిత్తుని వంశము లోని ముఖ్యముఖ్యులగు రాజుల నామములను చెప్పితిని. ఇప్పుడు నేను యదువునొక్క రెండవ కుమారుఁడగు క్రోష్టు వంశ వర్ణనము గావించెను. దానిని మీరు సమాహితచిత్తులరై శ్రవణము చేయుఁడు ”

# మహాయోగి, మహాభోగి శశబిందు మహారాజు.

(౭౨౪)

శ్లో॥ స్వాహితస్తో రుశేకుస్తస్య చిత్రరథస్తతః।
శశబిందుర్మహాయోగీ మహాభోగో మహానభూత్॥

శ్రీభాగ ౯ స్కం.. ౨౩ అ. ౩౧ శ్లో॥

"వ .....స్వాహితునకు రుశేకుండు రుశేకునకు చిత్రరథుండు చిత్రరథునకు శశిబిందుండుఁ బుట్టెను."

శ్రీమదాంధ్ర భాగవతము.

కలికాలరూపమగు దవానలము యోగ, జ్ఞానసిద్ధులను భస్మము కావించినవి. అందువలననే కలియుగమందు యోగులును, జ్ఞానులును, సిద్ధులును, శక్తిమంతులును గానబడరు. అందువలన గలియుగమందలి క్షుద్రబుద్ధికలవారలకు యోగసిద్ధులందు వెంటనే విశ్వాసము జనింపదు. ఫలాని ఋషి పదివేల సంవత్సరములవఱకు తపమొనర్చినారు. ఫలాని రాజర్షి యెనుబది వేల సంవత్సరములవఱకు రాజ్యమొనర్చినారనిననివి యతిశయోక్తులుగా దోచును. కాని యీ విషయము లసత్యములు కావు. అతిగభీర సత్యములు. మనలో శ్రద్ధావిశ్వాసము

లల్పముగనున్నవి మనుష్యుఁడేదైనను జేయఁగలఁడు. వానికి యోగశక్తు లనంతములుగఁ గలవు ఆతనిలో నసంభవములకు స్థానములేదు. అన్నియును సంభవములే అసంభవములేమైన నుండిన నవిశ్వాసులును బండితమ్మన్యులునగు మూర్ఖులను విశ్వసించుటయే, శ్రద్ధముందు. విశ్వాసమునందసంభవమను నదిలేదు.

సూతుఁడిట్లనెను – "మునులారా! నేనత్యంత సంక్షేపమున యదుమహారాజు ప్రథమ పుత్త్రుఁడగు సహస్రజిత్ వంశమునుగూర్చి వర్ణించితిని. ఇప్పుడు మీరు ఆతని ద్వితీయ పుత్త్రుఁడగు క్రోష్టుని వంశమునుగూర్చి వినుఁడు. క్రోష్టుని పుత్త్రుఁడు వృజినవంతుఁడు ఆతనిపుత్త్రుఁడు స్వాహి. స్వాహికి రుశేకుఁడు. ఆతనికిఁ జిత్రరథుఁడు, చిత్రరథునకు బరమయోగియును, బరమ సామర్థ్యవంతుఁడును, విషయముల నవ్యాహతిగతి ననుభవించువాఁడును, రాజరాజేశ్వరుఁడును, పరమైశ్వర్యశాలియునగు శశిబిందుఁడుదయించెను. మీరాతని యైశ్వర్యమును గూర్చియును. విషయభోగములను గూర్చియును వినినయెడల నాశ్చర్యచకితులయ్యెదరు. పృథివిపై మానవు లింతటి యైశ్వర్యశాలురెవరును గాఁజాలరు. ఇన్నిభోగముల ననుభవింపఁజాలరు."

శౌనకుఁడిట్లనెను:- "సూతా! శశబిందు మహారాజెంతటి యైశ్వర్యశాలి? అతని యైశ్వర్యమును గూర్చి కొంచెముగ వర్ణింపుఁడు."

సూతుఁడిట్లనెను:- "స్వామీ! నేనేమి వర్ణింపఁగలను? పృథివిపైఁ బదునాల్గు మహారత్నము లున్నవందురు. అనఁగా ఏనుఁగు, గుఱ్ఱము, రథము, స్త్రీ, బాణము, కోశము మాల, వస్త్రము, శక్తి, పాశము, మణి, ఛత్రము, విమానము— వీనికి మహారత్నములని సంజ్ఞ కలదు. ఈరత్నములన్నియును నీతని కడ నగణితములుగను, నసంఖ్యాకములుగను గలవు. ఏనుఁగులు లెక్కయే లేదు. అదేవిధముగ నశ్వములును, రథములును గలవు. ఈతనికడ నన్నియును దివ్యబాణములుకలవు. ఈతని కడనున్న సువర్ణమున కంతు లేదు, లెక్క లేదు. ఈతనిమాలలు దేవతల మాలలవలె దివ్యములు; అవి యెన్నడును వాడవు, జీర్ణములు కావు. ఈతనిశక్తి పాశములలౌకికములు. మణి మాణిక్యములు కొట్లనిండుగ గలవు. అన్ని ఋతువులందు ననుకూలముగనుండు ఛత్రమీతనిది. ఈతనికడ నసంఖ్యాకములగు విమానములుకలవు. అవి ఆకాశముపైఁ దిరుగుచుండును. ఈ రత్నములన్నిటిలో స్త్రీరత్నము సర్వశ్రేష్ఠముగఁ జెప్పఁబడినది. ఈతనికి రాణులు పదివేవురు. వారొకరికిమించిన నొకరు రూపవతులు సౌందర్యమందు స్వర్గస్త్రీలనుగూడ తిరస్కృతి నొనరింపఁగలరు."

ఇదివిని శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఇది చాల ఆశ్చర్యకరముగు విషయము. ఒక్క పురుషుఁడు పదివేవురు స్త్రీలకెట్లు పతి కాఁగలఁడు?"

ఇదివిని సూతుఁడిట్లనెను:- "స్వామీ! నేను మాటిమాటికిఁ జెప్పుచునేయున్నాను. సృష్టిలో నసంభవమనునది లేదు. మనబుద్ధిపైఁ దెలుపడినది, మనకు మనసామర్థ్యమునకు మించిన విషయము నూహింపఁజాలనంతటి సంకుచితాంతఃకరణము కల వారలమైతిమి, ఈయనంత బ్రహ్మాండయుతమైన విశ్వమందు దీని బ్రహ్మాండము మహాసాగరమున నొక్క బిందువంతైనను లేదు చతుర్దశ భువనయుతమగు బ్రహ్మాండము స్థితియే యట్లుండ నీక మానవుని అస్తిత్వమేమున్నది? ఒక కథకలదు. ఈ బ్రహ్మాండములోని బ్రహ్మ గర్వమును జెందియిట్లనెను:- "నేను సృష్టి నొనర్తును. బ్రహ్మాండములోని పనియెట్లు జరుగఁగలదో చూతము"

ఇంతలోనే ఆతఁడీ దృశ్యమును గాంచెను- చాలకంచర గాడిదలు బరువులు వేసికొని పోవుచుండెను. కోపమును జెందిన బ్రహ్మ సమీపమునఁ గూర్చుండిన నొక వృద్ధమునితో నిట్లనెను:- "మునివరా! ఇన్ని కంచరగాడిద లెచ్చటికి పోవుచున్నవి? వీనిమీఁద నేమి బరువును వైచినారు!"

ముని యిట్లనెను:- "ఓయీ బ్రహ్మా! ఈకంచర గాడిదలు విశ్వమందంతటను దిరుగుచుండును. ఈ బ్రహ్మాండ

సూక్ష్మములో అట్టి అసంఖ్యాకములగు బ్రహ్మాండములుగలవు ఆబ్రహ్మాండములయందు వేఱువేఱు బ్రహ్మలుకలరు. కొందఱకు నాలుగు ముఖములు, కొందఱకు పది, కొందఱకునూఱు, కొందఱకు వేయిముఖములు కలవు ఆ బ్రహ్మలందఱును ఈ కంచరగాడిదలవలెనే కలరు. ఒకానొక బ్రహ్మాండములోని బ్రహ్మకోటి సంచుకొనినా వీనినుండి తీసి అచ్చటనున్నవానిం బెట్టబడుచుండును ”

ఇంతవఱకు నీ బ్రహ్మ తానే బ్రహ్మయను కొనుచుండెను. అనేకసంఖ్యాకులగు బ్రహ్మల విషయము వినఁగానే ఆతని మోహము దూరమయ్యెను ఆతఁడు సకల సృష్టికార్యమందు లగ్నుఁడయ్యెను.

వాస్తవిక విషయమిది సూక్ష్మకణములోనివ్వరుగు ప్రపంచ మంతయు మడచుకొనెను. అది యేదో విధమున భగవదిచ్ఛచే బయలుపడి వచ్చినపుడే దానిని బ్రహ్మాండముగ భావించు చుందురు. పనసపండువంటి పండ్లనేకములు చెట్టునకున్నట్లును, అట్టిచెట్లు భూమిమీఁద నసంఖ్యాకములుగ నున్నట్లును తెలిసికొని ఆశ్చర్యమును చెందుము. ఈసృష్టికంతులేదు. యోగశక్తికంతులేదు. సౌభరిమహాముని యోగప్రభావముననే యేఁబదిమంది స్త్రీలను వివాహమాడి, యేఁబది రూపములను ధరించి వేఱువేఱుగ నివసించు భవనములందుండెడువాఁడు. ఇదేవిధముగ శశబిందు

మహారాజు దశసహస్రరూపములను ధరించి దశ సహస్ర ప్రాణు లను సంతుష్టిఁ జెందించెను.

అంత శౌనకుఁడిట్లడిగెను:– "అయితే సూతా! మహా యోగుఁడగు నారాజర్షి కెందఱు పుత్రులయిరి?"

సూతమహాయోగి యిట్లనెను:– "స్వామీ! పుత్రులవిషయ మును వినఁగలరు. మీరుకోరిన నట్లే. దీనిని యసంభవమందురు. మీరా శ్రీమంతులు, కలియుగములోని జీవులనుజూచి పలుకుచుందురు; కాని స్వామీ! నేను మరలఁ జెప్పుచున్నాను. యోగముకలన నసంభవమనునదిలేదు. యోగప్రభావముచేతనే విశ్వామి త్రుఁడు నూతన సృష్టిఁ గావించినాఁడు. శశబిందు మహారాజు యొక్క పదివేలమందిరాణులకు ఒక్కొకతెకు లక్షమందిపుత్రు లుదయించిరి అనఁగా మహారాజునకు మొత్తము పదికోట్ల మంది పుత్రులు పుట్టిరి"

ఇదివిని శౌనకుఁడిట్లనెను:– "ఇప్పుడు సూతా! నీముందు 'అవు' ననవలసినదే, కాని యీవిషయమును మా మనబుద్ధి నమ్మదు. ఒక్కనికి పదికోట్లమంది పుత్రులా! పోనిండు, యోగప్రభావముచే నేదోవిధముగ గుడ్లపిల్లలవలెఁ బుట్టి నారే యనుకొనుఁడు వారందఱునుండు టెచ్చట? ఇంత విశా లమగు మన భారతదేశములో స్త్రీలును, పురుషులును, పిల్ల లును, జల్లలను వృద్ధులును గలిసి నలుబదికోట్లమందిమాత్రమే

కలదు. ఏటను జనసంఖ్య పెరిగినదని మనమనుకొనుచున్నాము
గత అర్థశతాబ్దమునుండి రెట్టింపు పెరిగినది. ఇంతటి పెద్దదేశము
లోనే పేరుపట్టకుండిన ఒక్కనికే పదికోట్లమంది కొడుకులు
పుట్టిన నక్కడ నివసింపగలరు?"

సూతుడిట్లనెను:- "స్వామీ! ఈ విచారములన్ని
యును పంచభూతముల సంఘాతముచేతనే స్వతః సృష్టియైన
దను వారును, సృష్టియందు చైతన్య మవసరము లేదను వారును,
పృథివిని, గంగాది పవిత్రనదులను జడములనువారును బలుకు
పలుకులు. కాని పృథివిని మాతగా భావించువారలకును, చైతన్య
దేవిగా భావించి ఆమెను నుపాసించు వారలకును స్థానము
నకుం గొదువయుండదు. వారికి పృథివి యెంతపెద్దది కావల
యునని యంతపెద్దదగును ఎంతచిన్నది కావలయునని యంత
చిన్నదగును. ఎవరికెట్టి భావనముండునో అట్టిఫలమే లభించును
కంటికి కేరంగు టద్దములను పెట్టుకొనిన వస్తువులన్నియును నల్లే
కనంబడును. రాత్రింబవళ్లు ఎన్ని యెకరముల నేలయున్నది?
దీనిలో నెంత పంటపండును? ఎందరు నివసింపగలరు? అని
లెక్కలు వేసికొనువారల కట్టిఫలమే లభించును. యోగప్రభా
వముచే కల్పించు పృథివి నెంతపెద్దది కావలయునన నంత
పెద్దదిగ జేసికొనగలరు, ఎంతగా సంకోచమొనర్ప వలయు
ననిన నంత చిన్నదగును."

శౌనకుఁడిట్లనెను:— "శ్రీకృష్ణులోనే యదువంశము నశించెనని సూతా! నీమాటలు నొప్పుకొనవలసినదే; కాని రాజు కొడుకు ఆపదకోర్వలేనంత పెద్దవాడు కాదుకదా! అతని వంశజులెట్లు నశించిరి?"

సూతుఁడిట్లనెను:— "స్వామీ! వారివంశములు వృద్ధి చెందలేదు. కొందఱు యుద్ధమున మడిసిరి. కొందఱు వారిలో వారు భగవంతుని ప్రతిమలను రాళ్ళను కొట్టుకొని చచ్చి నట్లు కొట్టుకొనిచచ్చిరి. ఆపదకోర్ల మందిలో నాలుగురు ప్రధానులు. వారి వంశములే నడచినవి."

శౌనకుఁడిట్లనెను:— "సూతా! వాసుదేవ భగవానుఁడు జన్మించిన వంశములను గూర్చియే మాకుఁ జెప్పుము."

సూతుఁడిట్లనెను:— "స్వామీ! దానినే నేను చెప్పు చున్నాను. భగవానునకు యదునందనుఁడయు యాదవశ్రేష్ఠుఁ డనియు, యాదవేంద్రుఁడనియు, యదువంశ విభూషణుఁడనియు, యాదవవరాధ్యుఁడనియుఁ బలుకుదురు. అతనికి మాధవుఁడనియు, వృష్ణివంశావతంసుఁడనియు, వార్ష్ణేయుఁడనియు, వృష్ణికుల కమల మనియు పేరులు కలవు. కావున నత్యంత సంక్షేపముగ నేనీ కులములోని వారిపేరులను చెప్పెదను. ఇప్పుడు నేను శశిబిం దుని జ్యేష్ఠపుత్త్రుఁడగు పృథుశ్రవుని వంశవర్ణనము గావించె

జను. పృథుశ్రవుని పుత్రుఁడు ధర్ముఁడు. ధర్ముని పుత్రుఁడు ఉశనుఁడు, ఆతఁడు నూఱు అశ్వమేధయాగముల నొనర్చెను. ఉశనుని పుత్రుఁడు రుచకుఁడు. రుచకునకుఁ బురుజిత్తుఁడు, రుక్ముఁడు. రుక్మేషుఁడు. పృథువు, జ్యామఘుఁడను నైదుగురు పుత్రులు జనియించిరి. వీరిలో చిన్నవాఁడగు జ్యామఘుఁడు తన భార్యకు పరతంత్రుఁడు"

శౌనకుఁడిట్లనెను:- "సూతా! పరతంత్రుఁడనిన నేమి?"

సూతుఁడు నవ్వి యిట్లనెను:- "స్వామీ! నేనిదివఱకే చెప్పియున్నాను. మీరు మఱచియుండ వచ్చును. గారడి వాఁడొక పిల్లవానినుంచుకొనును, వానిని దన కిష్టమువచ్చినట్లు తనకు వశమొనర్చుకొని, తన కిష్టమువచ్చినట్లు పలికించును. అదేవిధముగ నాతఁడు తన భార్యకు వశుఁడై యుండెను. భార్య లెమ్మనిన లేచును; కూర్చుండు మనినఁ గూర్చుండును సారాంశమేమనిన నాతఁడు తన భార్య చెప్పినట్లాడుచుండును ఇప్పుడు వాని చరిత్రము వినుఁడు."

# శైబ్యాపతి జ్యామఘుఁడు

(౧౦౫)

శ్లో॥ పురుజిద్రుక్మరుక్మేషు పృథుజ్యామఘసంజ్ఞితాః।
జ్యామఘస్త్వప్రజోఽప్యన్యాం భార్యాం శైబ్యాపతిర్భయాత్॥

శ్రీభాగ ౯ స్కం. ౨౩ అ. ౩౫ శ్లో.

వ.....ఆ రుచకునకుఁ బురుజిత్తు రుక్ముండు రుక్మేషువు పృథువు జ్యామఘుఁడు ననువారేవురు పుట్టిరందు జ్యామఘుండు.

సీ॥ తొలుత నొల్లఁడు శైబ్య తోడి ప్రేమంబున
ననపత్యుఁడయ్యును నన్యభార్యఁ
గైకొనఁడొక కొంతకాలమునకు

.................

శ్రీమదాంధ్ర భాగవతము.

భార్యాభర్తలే గృహస్థ రూపమగు రథమునకు రెండు నొగలు. ఇద్దరును వారివారి స్థానములలో మంచిస్థితిలో నుండినచో గృహస్థాశ్రమమను రథము గబగబ చక్కఁగ దొర్లిపోవును; కాని యిద్దరును వారివారి కర్తవ్యములను మఱచి విపరీతాచరణము చేయుచుండినచో నష్టమను రథమాగిపోవును. ఒకవేళ

నడిపెదరు నత్యాంతకష్టముతో నడచుచు. పత్ని యింటిలో యజమానురాలు భర్త బయటకు భార్యయొక్క కార్యక్షేత్రము చిన్నదేకాని చాల మహత్త్వపూర్ణమైనది భర్తయొక్క క్షేత్రము విస్తృతమైనది; కాని దానిలో రాగ, ద్వేష, ఈర్ష్యా, ప్రతిస్పర్ధ, చింతాదులు కలవు స్త్రీ గృహమునకు యజమానురాలు. కావుననే ఆమెకు గృహిణియను పేరు వచ్చినది. పురుషుని పతనమునుండి రక్షించును గావునఁ బత్నియనఁ బరగినది. పురుషునకు సమస్త కార్యములందు దోడ్పడుటచే నర్ధాంగి యనఁబరగుచున్నది. పత్నిని, ఆమెకు పుట్టినవారినిఁ బురుషుఁడు పాలించును గావున నాతనికిఁ బతి యను పేరువచ్చినది. భరణపోషణ మొనర్చుటచే భర్తయనఁ బరగుచు. సత్పత్ని ప్రేమపూర్వక వ్యవహారమొనర్చి పతినిఁ దనవశము గావించుకొనును. పతి పత్నియొక్క ప్రేమ పాశమున బాధింపఁబడి ఆమెకు విరుద్ధముగ నాచరణమును గావింపఁడు. ప్రేమబంధనమందు మిక్కిలి సుఖముకలదు ప్రేమలేక గర్వమునఁబడి పతిని శాసించుచు, నాతనినిఁ దనకుఁ గ్రీడామృగముగఁ జేసికొని, తన యిష్టమువచ్చినట్లాడించు చుండు నడచుచు, పురుషుఁడను నట్లే నపుంసకుఁడై, స్త్రీ ముందఱ పిల్లివలెనై. తన పురుషత్వాభిమానమును బోనాడినచో నట్టి వారిద్దరికిని పతనము కలుగును. ఇట్టిపురుషుని పేరు స్త్రీజిత్ స్త్రీకి వశపడిన పురుషుఁడు జ్ఞానాధికారి కాఁడని శాస్త్రములు

చెప్పఁబడుచున్నవి. ఇట్టిపుత్రసంతతితో సంతానము నొందించుటయును నుచితము కాదు. ఇఁకనిట్టి స్త్రీవిషయమునఁ జెప్పఁదగిన దేమున్నది? ఆమె తనయిహపరలోకములను రెంటిని పాఁడుచేసికొనునది. ఏస్త్రీయొక్క పతివీర్యము వలనఁగాక భయముచే స్త్రీని గాంచి గడగడవణఁకుచుండినను. ఏ స్త్రీ పరాధీనులు, దాసులకువలె నుచ్చాసనము మీఁదఁ గూర్చుండి యనుచితానుచితములెఱుఁగక ఆజ్ఞలొసఁగుచుండునో, ఆమెముందుగా సంతానహీనయగును, ఒకవేళ సంతానము కలిగినను ఆడుపిల్లలు పుట్టుదురు. ఒకవేళ పుత్రులుదయించినను, వారు పిచ్చివారుగనో మూర్ఖులుగనో, వ్యభిచారులుగనో, నపుంసకులుగనో అగుదురు. సారాంశమేమనఁగా స్త్రీజితుఁడగువాఁడు సంతానసుఖమును బడయఁజాలఁడు, అతని జీవనము సదాభయగ్రస్తమై యుండును. ఇట్టి స్త్రీలిహలోకమునందును దుఃఖితలగుదురు, చచ్చిన నరకమునకుఁబోవుదురు.

సూతుఁడిట్లనెను:- మునులారా! ఇప్పుడు నేను రుచక మహారాజుయొక్క చిన్నకుమారుఁడగు జ్యామఘుని చరిత్రమును జెప్పెదను. అతఁడు భార్యకుదాసుఁడు. జ్యామఘుని భార్యపేరు శైబ్య. ఆమె అతిగయ్యాళి. ఆమెపతిని లెక్కచేయనేచేయదు. ఆమె దాసదాసీజనముల నెట్లుచూచునో రాజునుగూడ నట్లేచూచును. రాజునిలుచుండిన నామె పీఠము మీఁద

ప్రవర్తించి ఆజ్ఞలనొసంగుచుండును. సమయ్యా! నీవీపని చేయలేదేమని యడుగును.”

రాజుపట్టి అసమర్థుడు, ఆతడు భయపడుచునిట్లనును:-
“మహారాణిగారూ! అపరాధమైనది.”

ఆమె యింకను రోషమును ప్రకటించుచు నిట్లనును:-
“ఇంకేమున్నది. నీవి రెండుశబ్దములను నేర్చుకొనినావు, ఎప్పుడును అపరాధమైనది, అపరాధమైనది?” అనుటయే అపరాధమెందులకైనది? నీవు కడుపునకన్నము తినుటలేదా? నేనే పనిని చెప్పినదానిని జేయక తప్పించుకొనుటయేనా? ఫలాని మంత్రిని దొలగించివేయుము. ఫలానివానిని నాకడనుంచుము’

భయముచే రాజునకు ధోవతి పాడైపోవుచుండును. ఆమె చేసి చెప్పినదానిని అవును కాదు అనక చేయవలసినదే. ఇట్టి స్త్రీవలన సంతానమెట్లుకలుగును, అందువలన నామెకు సంతానమేమియును లేకుండెను. తనరాణిగారికి కొడుకైనఁగలిగిన జాలునని రాజనుకొనుచుండెను. ఆతడు తనకోరిక నెఱవేరుటకై యెన్నో జపములు, తపములు, యజ్ఞానుష్ఠానములను జేయించెను సంతానాపేక్షచే పితృగణమును, విశ్వేదేవతలను నారాధించెను. కాని అన్నియును వ్యర్థమయ్యెను. ఇసుకలో నుండి తైలమును దీయుటెట్లు వీలులేదో వంధ్యాస్త్రీకి సంతానము కలుగుటయును సంభవము కాదు. రెండవ వివాహమును

[illegible] రాక [illegible].
నాకు [illegible] వివాహము నకు చేసికొనుటెట్లు? అని ఆమె [illegible]
యాలోచించినది. [illegible] [illegible]
గలదు" అని యుక్తాలోచించుకొని. యువరాజు [illegible]
[illegible] వివాహము [illegible] [illegible]
[illegible] చెప్పుకొనెను. ఆమె
మెల్లమెల్లగా [illegible] నిశ్చయముతో నుండెను. రాజు [illegible]
వచ్చినప్పుడు [illegible] [illegible] రాజపుత్రి
తో మాటలాడుటగాని, సంభాషణగాని చేయునేమోనని ఆమె
మెల్లమెల్లగా [illegible] చేయుచుండెను. రాజునకు [illegible]
వివాహము చేసికొనవలయుననియున్నది. కాని, ధైర్యము
లేనిది ఆలోచనమునకు [illegible]. అందువలన వారిని
మనస్సులోని విషయము మనస్సులోనే జీర్ణించెను.

రాజునకు సహాయ [illegible] భోజరాజును నొకసారి [illegible]
ఏదో కారణమున నా రాజ [illegible] నీతనికి శత్రుత్వము కలిగెను.
రాజాతని రాజ్యముపై [illegible]. ఆ రాజు మిక్కిలి బలవం
తుడు. అతనిపై [illegible] శక్తియును [illegible] రాజు తన
కొడుకు [illegible] రాజును జయించెను. రాజు పరాజిత
శత్రునింట రత్నములను [illegible] సమయమున అతనికొక సుందర
యువతియగు రాజకుమారిని గాంచెను. ఆమె మహారాజునకు
మిక్కిలి ప్రియమైన సుకుమారియగు కుమార్తె. ఆమె వివాహ

హూ[illegible]యుండెను. రాజకుమారునియొక్క యిట్టియలౌకిక రూప లావణ్యములను గాంచి ముగ్ధులై, ఆ స్వాగతోత్సవమును దశరథము పైనుండి చూచుచుండిన వారలు, నగరమందు విజయమును ప్రక టించుకొనుచున్నారు.

ఈ రాజకుమారుడు శత్రువుమీఁద విజయమును సాధించి వచ్చుచున్నాఁడను సంగతినిఁ దెలిసికొని కైన్య సఖులతోఁగూడు కొని ప్రాసాదముకడకు వచ్చెను. రాజు వెంబడి అత్యంతసుకుమా రియు, [illegible]పతివ్రతయు, సుకుమారియునగు రాజకుమారినిఁ గాంచి క్రోధోద్రిక్తయయ్యెను. ఆమె రాజునకు స్వాగత సత్కారము లొనర్చుటను మఱచెను ఆతనిఁ గనుచుఁ గ్రోధ స్వరమున నిట్లనెను:- "ఓరీ కపటీ! నేను కూర్చుండవలసిన స్థానమున నెవతెనురా కూర్చుండఁబెట్టుకొంటివి? నాపై సవ తినిఁ దెచ్చుటకై నాకుసవతినిఁ దెచ్చితివా.?"

విజయమార్గమున నడచిపోవుచున్న రాజు తనరాణివలనఁ బలికినను వినసాహించుచుండ, నిప్పుడు వానికి బదులుగా నిట్లు వినఁబడునప్పటికి ఆతనికి గుండెలదరిపోయెను. ఎందఱనో నిను లన్నియు గెలిచి[illegible]వచ్చిన రాజు, ఒకనల్లని తలయూపెను గాని గడగడ వణఁకసాగెను. ఆమెయొక్కసారిగా రథముపై నెక్కి [illegible] త్రొక్కసాగెను. భయావేగ మునే రాజునోటినుండి వెంటనే యిట్టిశబ్దములు వెలువడెను:- "రాణీ! ఈమె నీసవతి కాదు. కోడలు."

ఇది వినఁగానే రాణికి ఎంతయో [illegible] క్రోధము వచ్చెను. ఆమె యిట్లనెను:– 'నేనెంతటి నిర్భాగ్యురాలను, [illegible] నేనెవ్వరు [illegible]. నాకు ప్రభువులు [illegible] కాని నేను [illegible]. రాజునకు [illegible] కార్యములున్నవి. [illegible] నాకు [illegible] [illegible]. నాకింకొక [illegible]. [illegible] నీవు నాకు [illegible] రాదేమి?"

రాజు [illegible], కాని దేవతలు [illegible] గాపాడిరి. [illegible] నాలుకచే [illegible]. తన [illegible] నాతఁడిట్లనెను:– "మహారాణీ! నీవు [illegible] ప్రత్యుత్తర నకేమి [illegible]గలదు"

రాజువాక్యములను దేవతలును [illegible] [illegible] [illegible]. దాసీ క్రోధము [illegible] [illegible] [illegible] యత్నములో ప్రత్యేకముగనైన భవనమున నుంచెను. ఇతరుల సంగతి [illegible] రాజునకు [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] లేక [illegible] [illegible]. ఆమె [illegible] [illegible] లోపలనే తాను [illegible].

భాగ్యము [illegible] నెరుఁగఁజాలరు. అది యెప్పుడు [illegible] [illegible] [illegible]? మనము

దేని సంరక్షణమును కోరుదుమో అది యసంభవమగును. దేని ప్రాప్తిగా నసంభవమని కోరుదుమో అదియే సంభవమగుచుం డును ప్రాచీనులు జన్మాంతరక్రియా మన్నదియును. సంతానా పేక్ష యున్న పదలుకొనఁబడినదియునగు శైబ్య కొన్ని దిన ములకే గర్భవతియయ్యెను. రాజ్యమంతటను నానందము వ్యాపించెను. పదవ నెలలో నామె రాజపుత్రరత్నమును ప్రసవించెను. వానికి విదర్భుఁడను పేరు పెట్టఁబడెను. తిరువాత విదర్భుఁడే గొప్పపరాక్రమశాలియయ్యెను. ఇతఁడు (బరార్) విదర్భరాజ్యమును స్థాపించెను.

ఇప్పుడు శైబ్య సంతృప్తురాలు. ఆమెకు పుత్రుఁడు కలిగెను. అందువలన సదృష్టము తెలియవచ్చుచుండును. భాగ్యశాలికి భాగ్యము వానికంటె ముందుముందుగఁ బోవుచుండును. శైబ్యకు పుత్రునిఁ బొందుకొను భాగ్యము లేదు; కాని రాజను మారితనకు భోగ్యదృష్టముచే నామెకు పుత్రుఁడు కలిగి నాఁడు. ఇప్పుడు భోగ్యాకాశకలిగెను:— "నేను జీవితాంతము వఱకును గౌరవమును పొందఁబడలేదు. నాపతినేఁ డుత్పన్నమైనాఁడు, పదునాఱు సంవత్సరములతరువాత వివాహ యోగ్యుఁడు కాఁగలఁడు." ప్రాణులందఱు నాశచేతనే జీవించుచున్నారు. ఆశయే లేకున్నచోఁ బ్రాణులింతకష్టమం దును నేల ప్రాణములను నిలబెట్టుకొందురు."

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెప్పఁబడియున్నది. బ్రాహ్మణునకు నాలుగు వర్ణముల స్త్రీలను గ్రహించు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వివాహమాడుటకు [illegible] [illegible] [illegible] కొనవలసిన ధర్మశాస్త్రము. [illegible] [illegible] [illegible] సప్తర్షులు [illegible] [illegible]. [illegible] [illegible] రాజకుమారి [illegible] [illegible] [illegible] [illegible] పెండ్లి చేయుదు; కాని స్త్రీ [illegible] [illegible] పురుషుల [illegible] ఎక్కువవారలు [illegible] [illegible] జరుగుచుండును. దేవ తనప్పుడే వివాహము [illegible] [illegible]. [illegible] ముప్పది [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] త్వరముతే కాని, వివాహమైనది! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible], [illegible] నారు.

వైశంపాయనుఁడనెను:– "మహారాజా! [illegible] [illegible] [illegible] వంశములను సంక్షేపముగాఁ జెప్పి [illegible] [illegible] ఇతర రాజుల యొక్కయు చరితములను చెప్పెదను"

# వృష్ణి వంశ వీరులు.

(౭౦౬)

శ్లో॥ వృష్ణేః సుమిత్రః పుత్రో௭భూద్యుధాజిచ్చ పరంతప।
శినిస్తస్యానమిత్రశ్చ నిఘ్నో௭భూదనమిత్రతః॥

శ్రీ భాగ. ౯ స్కం ౨౪ అ ౧౨ శ్లో॥

'వ...వృష్ణికి సుమిత్రుండు యుధాజిత్తును జన్మించిరందు యుధాజిత్తునకు శినియు ననమిత్రుండును జనించిరని అనమిత్రునకు నిఘ్నుండు జనించె.'

శ్రీ మదాంధ్రభాగవతము

తరించువారు రెండు రకములు— స్వయముగ నేకాకిగ నొంటరిగఁ దరించు వారొకరకము వారు; రెండవరకమువారు తాముతరించుటయే కాక, తమ వెంటఁజాలమందిని గొనిపోయి తరింపజేతురు. సర్పము, సింహము, స్వయముగఁదమ బాహు బలముచే నదిని దాటును: కాని నౌకను నడుపు పల్లెవాండ్రు తాముపడవమీఁదఁ దరించుటయేకాక యిట్టివారిని ఈదలేని వారినిఁజాలమందిని దాటించెదరు. సృష్టిలో నిద్దరు నవసరమే ఇద్దరును శ్రేష్ఠులే. అభిమానమునఁబడి యెవరిని నిందింపరాదు ఒకభక్తుఁడు కొంతద్రవ్యమును దీసికొని ఒకవర్తకుని కడకు బోయి యిట్లనెను:— స్వామీ! ఇదిగో రూపాయలు. వీని నేదైన

ధర్మకార్యమునందు వినియోగించుచుండెను.” మహాత్ముఁడిట్లనెను:- “స్వామీ! నీవు మాకు గొప్ప సహాయము కావించి విరాళపు ధనా- జనులు చేర్పించుటకు. కొన్నిచోట్ల ప్రశస్తముగా పనులు చేయుట ములోనున్నటువంటి మా కుటుంబ పోషణ జరుగుచున్నది. ఈ రూపాయ లన్నియు తీసికొనిపొమ్ము.”

భక్తులు కొందఱు పరీక్ష చేయుచుండిరి. వారు మహాత్ములను పరీక్షించుచుండుట అనువలన నా తండ్రి రూపాయలను దీసికొని యింకొక సాధువు కడకు పోయెను. ఆతని కడనుండి వచ్చు మహాత్ములు కలరు. వచ్చినవారికి స్వాగత సత్కారము లొనర్చుచుండెను. సాధుభక్తుల సుఖము లక్ష్యపెట్టి యథాశక్తిగ నాదరించుచుండెను. నా తండ్రి భక్తుఁడు వారి సమీపమునకు వచ్చి యిట్లనెను:- “స్వామీ! ఈ రూపాయలను నేమి పనికి వినియోగించు మందురు?” మహాత్ముఁడిట్లనెను:- ‘ఎన్ని రూపాయలున్నవి?’ ఆతఁడిట్లనెను:- “అయిదువేల రూపాయలుకలవు.” మహాత్ముఁడిట్లనెను:- “నాలుగు వేలతో విద్యార్థులకొక భవనమును గట్టించుము. ఒక వేయితో వారికి తిండి నేర్పాటు గావించుము” ఇట్లు నేమి చేయఁగలము. భక్తుఁడా రూపాయలను వెచ్చించి యిట్లనెను:- “స్వామీ! నే నా సాధువుకడకు బోయితిని. ఆతఁడు రూపాయలను జూడఁగానే కోపపడెను. ఆతఁడు చాలగొప్పవాఁడు స్వామీ! మేమా మహాత్ములను బరీక్షింపలేము వారి ప్రశంసను లోకులు వ్యర్థముగా జేయుచుందురు.”

మహాత్ముఁడిట్లనెను.- "అట్లు కాదయ్యా అట్లనకుము. మనకు శక్తి భక్తి త్యాగములను మహాత్ములవలననే లభించును. వారు త్యాగముయొక్క ఆదర్శమును జూపించెదరు."

మరల నాభక్తుఁడా విరక్తుఁడగు మహాత్ముని కడకు పోయి యిట్లనెను:- "స్వామీ! మీరారూపాయలను దుచ్ఛముగ భావించి కాలఁదన్నితిరి; కాని యామహాత్ముఁడు వెళ్ళఁ నావే ఎన్నటికిఁ దీసికొనెను. ఆమహాత్ముని విషయము నాకు తెలియుటలేదు."

అదివిని మహాత్ముఁడు నవ్వి యిట్లనెను:- "నాయనా! నీవు వానిని నిందింపవలదు. మేము సర్పమువలె నొంటరిగ సం[illegible] ఒంటరిగాదాటి పోయెదము. ఆమహాత్ములు తరణ తారకులు. వారు స్వయముగఁ దరించెదరు. అసంఖ్యాకులను తరింపఁజేయుటకు భగవానుఁడు వారినాకార్యములకే పంపి యుండును. వారు మాకంటెను శ్రేష్ఠులు."

ఈప్రసంగమును జెప్పుటయొక్క యుద్దేశ్యమేమనఁగా ఈయ[illegible] సంసారమును స్వయముగ సాధనముల ద్వారా తరించినవాఁడు సర్వశ్రేష్ఠపురుషుఁడే, అతఁడు మానవ జీవనమును సార్థకముచేసి కొనినవాఁడే. కాని చాలమందిని వెంటఁ బెట్టుకొని సంసారమును దాటువాఁడంతకంటెను శ్రేష్ఠుఁడు.

[illegible]డిట్లనెను:- "మహారాజా! నేను [illegible] యొక్క [illegible] కనుక [illegible] అతనికి [illegible] దయించెను. విదర్భునకు [illegible] క్రథుడు, రోమపాదుడు [illegible] యించిరి. రోమపాదుని [illegible] సింహాసనారూఢుడయినాడు. రోమపాదునకు బభ్రువు, కృతి, ఉశికుడు, చేది. చేదికి చైద్యులని ఖ్యాతి గణనీయమయింది. వారు మిక్కిలి విస్తరించిరి.

విదర్భుని కుమారుడగు క్రథుని వంశమందు క్రమముగా ఈ రాజులుదయించిరి. క్రథునకు, కుంతి, ధృష్టి, నిర్వృతి, దశార్హుడు, వ్యోముడు, జీమూతుడు, వికృతి, భీమరథుడు, నవరథుడు, దశరథుడు, శకుని, కరంభి, దేవరాతుడు, దేవక్షత్రుడు, మధువు, కురువంశుడు, అనువు, పురుహోత్రుడు, ఆయువు. ఆయువు పుత్రుడు సాత్వతుడు. ఈ సాత్వతుడు గొప్ప [illegible] యశస్వి, ప్రభావశాలి. ఈతని మూలముననే యీ వంశము సాత్వతవంశమని పిలువబడినది. శ్రీకృష్ణభగవానుని నామము సాత్వతాంపతియని కలదు. ఈతని సంబంధము ప్రసిద్ధమైనది.

సాత్వతునకేడుగురు పుత్రులుదయించిరి. వారి పేర్లు భజమానుడు, భజి, దివ్యుడు, వృష్ణి, దేవావృధుడు, అంధకుడు, మహాభోజుడు. అందులో పెద్దవానికిద్దరు భార్యలు కలరు. వారికి ముగ్గురు ముగ్గురు పుత్రులుదయించిరి, వారు

నిమ్లోచి, కింకణ, ధృష్టి, శతాజిత్, సహస్రజిత్, అయుతా జిత్తను వారలు.

సాత్వతసుతుఁడు దేవావృధుఁడు తరణ కారణుఁడు. ఈతని పుత్రుఁడు బభ్రుఁడును దండ్రివలె మహాయోగి, పరమ జ్ఞాని, ఆచార్య కోటిలోనివాడు, ఈపితాపుత్రుల విషయములో నొక పౌరాణిక సూక్తి ప్రసిద్ధముగఁగలదు. చాలమంది చెప్పుట గొప్పగాఁ జెప్పుటయే కాని చేయునదేమియునుండదు పర్వతములు దూరమునకు నునుపుగనుండును. దగ్గఱకుఁబోయిన రాళ్లు, గుండ్లు. దూరముగనుండి హోరుమోఁత వినిన నదియెంతో గంభీరముగ నుండును; కాని దగ్గఱకుఁ బోయి దాని లోపలిస్థితినిఁగాంచిన నది డొల్లయని తేలిపోవును. అదే విధముగఁ జాలమంది విషయము దూరముననుండి వారి ప్రశంసలను వినిన నెంతోయుండును, కాని దగ్గఱకుఁబోయి చూచిన వారి నిజస్థితి అంత ఉన్నతముగ గోచరింపదు. చాలమంది కృతులను గాంచి వారెంతో ఉచ్చకోటికి సంబంధించిన మహాపురుషులనుకొందుము. వారి దగ్గఱకుబోయి చూచినచో వారు వ్రాసినది వారి జీవితమునఁ బరిణమింపఁ జేసికొనలేక పోయిరని తేలగలదు. అట్టివానిని నిర్జీవయంత్రముగ భావింప వలయును. కొందఱు చెప్పినదేమో చేసితీరెదరు. వారికి లోపల నెంతో బయటకునంతే. వారినిఁగూర్చి దూరమునవినిన నెంతో దగ్గఱకుఁ బోయిన నంతే. వారే మహాపురుషులు; వారే పూజ

నీయులు, వందనీయులు, ఆదరణీయులు. దేవావృధుఁడును, బభ్రువును శ్రేష్ఠులు తండ్రికొడుకులు, ఇద్దరును మనుష్యులలో శ్రే అందుకనియే పెద్దల విషయములో సిద్ధాంతీకరించిరి ప్రసిద్ధి చెందినవి. మేము దూరమునుండి యేమి వింటిమో దగ్గర వచ్చి దానినే చూచితిమి." బభ్రువు పుత్రులలో ముఖ్యుఁడు ఆతని తండ్రి దేవావృధుఁడు దేవతలతో సమానుఁడు ఈ తండ్రి కుమారుల యొక్క ఉపదేశమును పొంది పదునాలుగు వేల అఱువదియైదు మంది మానవమును పొందిరి. వారందఱు తత్త్వలాభమును సంపాదించిరి. ఈవిధముగ సాత్త్వతపుత్రుఁ డగు దేవావృధుఁడు తన బభ్రువుకొడుకు ద్వారా అజరామరుఁ డయ్యెను.

సాత్త్వతుని సుతులలో మహాభోజుఁడను వాఁడును నొకఁడుండెను. అతనివలన భోజవంశజులగు యాదవులుత్పన్న మైరి ఇప్పుడు సాత్వత పుత్రుఁడగు వృష్ణి వంశమును గూర్చి వినుఁడు.

వృష్ణికి సుమిత్రుఁడు, యుధాజిత్తు అను పుత్రులు కలిగిరి. వీరిలో యుధాజిత్తునకు శిని, అనమిత్రులను పుత్రులుదయించిరి. అనమిత్రుని పుత్రుఁడు నిమ్నుఁడు. నిమ్నునకును ఇద్దరు పుత్రులుండిరి– సత్రాజిత్తు, ప్రసేనుఁడు. సత్రాజిత్తునియొక్క కుమార్తె సత్యభామ వివాహము శ్రీకృష్ణచంద్రునితో నయ్యెను

ఈ వివాహసంతతియును స్యమంతకమణికథలో శ్రీకృష్ణచరిత్ర చూడ రాఁగలదు. యుధాజిత్తుని సుతుఁడగు ననమిత్రునకు శిని యనుకుమారుఁడింకొకఁడుకలఁడు. అతనిపుత్త్రుఁడు సత్యకుఁడు. సత్యకునకు యుయుధానుఁడు. సాత్యకియును బుత్రులైరి. సాత్యకునకు జయుఁడు అతనికి కుణి. కుణికి యుగంధరుఁడుదయించెను. అనమిత్రునకు మూఁడవకుమారుఁడు వృష్ణి. అతని పుత్త్రులు శ్వఫల్కుఁడు, చిత్రరథుఁడు, లనువారు శ్వఫల్కుఁడు గొప్పధర్మాత్ముఁడు. కాశీరాజు రాజ్యములో వర్షములేండెను ఆరాజు ధర్మాత్ముఁడగు శ్వఫల్కుని పిలిపించి తనపుత్త్రియగు గాందినిఁబిలిపించి వివాహముచేయఁగా నప్పుడింద్రుఁడు వర్షమును గురిపించెను. గాందినీ గర్భమునుండి అక్రూరుఁడు, ఆసంగుఁడు, సారమేయుఁడు, మృదురుఁడు. మృదువిత్తు, గిరి, ధర్మవృద్ధి సుకర్ముఁడు. క్షేత్రోపేక్ష, అరిమర్దనుఁడు, శత్రుఘ్నుఁడు, గంధమాదుఁడు, ప్రతిబాహువను పదమువ్వురు పుత్త్రులుదయించిరి వీరిలో నక్రూరుఁడు పరమభగవద్భక్తుఁడు, శ్రీకృష్ణచరిత్రమందీతని భక్తిప్రసంగము రాఁగలదు, అక్రూరునకు సుచీరయనుచెల్లెలుకలదు. దేవవంతుఁడు,ఉపదేవుఁడను పుత్త్రులుండిరి. మిగిలిన సోదరులందఱకును జాలమంది పుత్త్రపౌత్త్రులుండిరి. వారివంశములనుబూర్తి యెంతనివర్ణింపఁగలను ఈతనిపినతండ్రి చిత్రరథునకును బృథు, విదూరథాది పుత్రులనేకులుకలరు వారికిని చాలమంది పుత్త్రులుదయించిరి. యాదవవంశము నెవరులెక్కింపఁగలరు,?

సాధువులారా! సావధానముగనుండుఁడు. వెనుకటికథను జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనుఁడు. నేను సాత్వతుని కొడుకుల పుత్రుల వంశమును గూర్చి చెప్పుచున్నాను. వారిలో నొకని పేరు అంధకుఁడు. ఆతనికి కుకురుఁడు, భజమానుఁడు, శుచి, కంబలబర్హిలను నలుగురు పుత్రులుదయించిరి. వీరంధక కుకురులని పిలువఁబడిరి. వీరిలో నొకఁడగు పెద్దవాఁడు కుకురుఁడు. ఆతనివంశమందు క్రమముగ పెక్కురాజులైరి. కుకురుఁడు, వహ్ని, విలోముఁడు, కపోతరోముఁడు, తుంబురు సఖుఁడగు అనువు, ద్వితీయాంధకుఁడు, దుందుభి, అవిద్యోతుఁడు, పునర్వసు. పునర్వసునకు ఆహుకుఁడను పుత్రుఁడును, ఆహుకి యను పుత్రియును గలిగిరి. ఆహుకుని పుత్రులు దేవకుఁడు, ఉగ్రసేనుఁడు. దేవకునకు దేవవానుఁడు, ఉపదేవుఁడు, సుదేవుఁడు, దేవవర్ధనుఁడను నలుగురుపుత్రులుదయించిరి.”

శౌనకుఁడిట్లనెను;- “సూతా! దేవకునకు పుత్రికలును నుండిరా?”

సూతుఁడిట్లనెను:- ఆపుత్రికల గూర్చియే యింతవరకు చెప్పవలసియున్నది. దేవకునిపుత్రి పేరు దేవకి. ఆమెకే ఆనందకరముగను శ్రీకృష్ణచంద్రునకు జననియగు సౌభాగ్యమబ్బినది. దేవకి కాక దేవకునకు ధృతదేవ, శాంతిదేవ, ఉపదేవ, శ్రీదేవ, దేవరక్షిత, సహదేవ యనునార్గురు చెల్లెండ్రుకలరు. వీరేడుగురును వసుదేవునకు భార్యలైరి.

ఉగ్రసేనుని వివాహము విదర్భదేశాధీశుఁడగు సత్యకేతువిపుత్రియగు పద్మావతితో నయ్యెను. ఆమెగర్భమునుండి కంస. కంసవతి కంక. శూరభూ, రాష్ట్రపాలికయను పుత్రికలుదయించిరి, పిదపవీరిని వసుదేవుని తమ్ములను బెండ్లాడిరి.

శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఉగ్రసేనునకు బుత్రులుండిరా?

నవ్వి సూతుఁడిట్లనెను:- "స్వామీ! మీకంతయును దెలియును. ఇంత అమాయకముగఁ బ్రశ్నించెదరే యెఱుఁగని వారివలె.

ఈయుగ్రసేనునకే కాలనేమి యను నసురుఁడు కంసరూపమున నుదయించినాఁడు. ఈతఁడు యాదవులతో వైరమును బెట్టుకొనినాఁడు. ఈతని నిమిత్తముగఁ జేసికొనియే భగవానుఁడవతరించినాఁడు. ఈదుష్టుఁడు యదువంశీయులను మిక్కిలిగ బాధించినాఁడు. ఇట్టి క్రూరఅసురపుత్రుని కారణమున మహారాజు మిక్కిలి దుఃఖితుఁడై యుండెడివాఁడు తాను కాలనేమియను నసురుఁడని కంసునకుఁ దెలియును, పూర్వజన్మమును విష్ణువు తన్నుఁజంపెననియును దెలియును. అందువలననాతఁడు యదువంశీయులను తన తండ్రియగునుగ్రసేనుని ద్వేషించుచుండెను ఆతఁడందఱిని బీడించుచుండెను. ఈతఁడు కాక ఉగ్రసేనునకు సునాముఁడు న్యగ్రోధుఁడు, కంకుఁడు.

శంకుఁడు, సుహూ, రాష్ట్రపాలుఁడు, సృష్టి, తుష్టిమానుఁడను నెనిమిదిమంది పుత్రులు కలరు ”

అంత శౌనకుఁడిట్లడిగెను:- “సూతా! ఉగ్రసేనుఁడు మిక్కిలి ధర్మాత్ముఁడే అట్టివానికిట్లు తనవారిని బాధించు క్రూర స్వభావముగల అసురుఁడేల యుద్భవించినాఁడు ”

ఇదివిని సూతుఁడిట్లనెను:- “స్వామీ! ఇదంతయును మాతృదోషముచే నేర్పడినది. సంతానమునకు తల్లిదండ్రుల యొక్క స్వభావమును, సదాచారమును బాగుగా నబ్బును. పతికిదూరముగనుండి స్త్రీలు స్వచ్ఛందముగనుండుట మిక్కిలి అనర్థహేతువు. పరమార్థహీనులగు పాశ్చాత్యజాతి యీ రహస్యము నెఱుఁగఁజాలరు. వారికి శారీరకసుఖమే సమస్తమునై యున్నది. కాని అధ్యాత్మవాదులైన వారలు రజోవీర్యముల విశుద్ధతయందెక్కుడు దృష్టియుంచవలయును. పతి దూరముగ నుండిన యువతులగు స్త్రీలకు చాంచల్యము వృద్ధియగును. ఉగ్రసేనుఁడటువంటి ధర్మాత్మునకిట్టి క్రూరకర్ముఁడగు పుత్రుఁ డుదయించుటకు కారణమయ్యెను. ఈవిషయమున నొక పౌరాణికగాథకలదు. దానిని మీకు జెప్పి తరువాత మిగిలిన కథను జెప్పెదను.”

# కాలనేమి కంసుఁ డెట్లయ్యెను?

(౨౦౮)

శ్లో॥ ఆత్మానామిహ సంజాతం జానన్ప్రాగ్విష్ణునా హతమ్।
మహాసురం కాలనేమిం యదుభిః స వ్యరుధ్యత॥

శ్రీభాగ. ౧౦ స్కం., ౧ అ. ౬౮ శ్లో॥

క॥ నారదుమాటలు విని పె
ద్దారాటముఁ బొందియదువు లనిమిషులనియున్
నారాయణకర ఖడ్గ వి
దారితుఁడగు కాలనేమి దాననియు మదిన్॥

శ్రీ మదాంధ్రభాగవతము

ప్రాణులకు విషయములందు సహజానురాగము కలదు. ఈ జీవజగత్తునకు జనకుఁడగు వాఁడొక్కఁడే స్వతంత్రుఁడు. అందువలన సందఱును స్వభావమున స్వతంత్రులు కాఁగోరుచుందురు. పరతంత్రతవలన దుఃఖమును, స్వతంత్రతయందందఱకును సుఖానుభవమును గలుగును; కాని ఒకానొక బంధములో నున్నవాఁడే స్వతంత్రానుభవమును బొందఁగలఁడు. బంధనానుభవమును బొందనివాఁడు విముక్తి సుఖము నెట్లనుభవింపఁగలఁడు. కావున ధర్మ బంధమును, ప్రేమబంధనమును సుఖమునకుఁ బరమహేతువులగును. ధర్మబంధనములో బంధిం

పడఁబడనివాఁడు పరమాత్మ నెట్లు పట్టుకొనఁగలఁడు. ప్రేమ బంధనమున బంధింపఁబడి, తన తను, మన, ధనాది సమస్త శారీరక మానసిక చేష్టలను, తన సర్వస్వమును తన ప్రేమా స్పదునకర్పించకుండిన వాఁడు ప్రేమ రహస్యము నేమి యెఱుఁగినట్లు? పతివ్రతయగు పత్ని తన సర్వస్వమును పతిచరణముల కర్పించి అఖిలసృష్టికిని స్వామియగు నట్టి పతివ్రతకు విరుద్ధాచరణము జేయఁగలవారెవరు? తన పతికి తన సర్వస్వ మనుకొనక శారీరక సుఖములందే పడియుండువానికే పరమ పురుషులు తలయెత్తి చూడఁగలరు. దానికే బలాత్కారము గాని, మోసముచేయుటగాని జరుగును.

సూతుఁడిట్లనెను:- "మునులారా! ధర్మాత్ముఁడను నుగ్రసేనమహారాజునకు దుష్టాత్ముఁడును, నసురపుంగవుఁడు నగు కంసుఁడెట్లుద్భవించెను సంగతిని మీకు చెప్పెదను. ఈ ప్రసంగము వలనఁగాలనేమి యెట్లుగ్రసేనునకుఁ బుత్రరూపమున నుదయించెనో తెలియఁగలరు."

మాధుర మండలమునకు రాజగు ఆహుకుని కుమారుఁడు ఉగ్రసేనుఁడు ధర్మపూర్వకముగఁ బ్రజాపాలన మొనర్చుచుండెను. ఆతఁడు సకల ధర్మవేత్త, శూరవీరుఁడు, దాత, సమస్త సద్గుణసాగరుఁడు. ఆతని వివాహము విదర్భాధీశుండగు సత్యకేతుని పుత్రిక పద్మావతితో నయ్యెను. పద్మావతి పేరు

సకలసద్గుణోత్కృష్ట గుణవతి ఆమె పద్మావతియనునది. మహారాజట్టి సుందరియును సర్వగుణ సంపన్నయునగు భార్య బొంది పరమ ప్రముదితుఁడయ్యెను. భార్యాభర్తలిద్దరకును గొప్ప ప్రేమ కలదు.

పద్మావతి తన తండ్రికేకైక పుత్రిక. అందువలనఁ దల్లి దండ్రులకు ఆమె మీఁద నత్యధికానురాగము కలదు. అందు వలనఁ గొలఁది దినములు గడువఁగానే తల్లిదండ్రులు తమ పుత్రికనింటికిఁ బిలిపించుకొనువారు. ఒకసారి పుత్రిక అత్త వారింటికిఁబోయి చాలకాలము గడిచెను. విదర్భరాజాధీశ్వరి తనపతితో నిట్లనెను:– "ప్రాణనాథా! నేను పద్మావతిని జూచి చాలదినములైనది. ఆమె నాకు మాటిమాటికి జ్ఞాపకమునకు వచ్చుచున్నది. ఆమెను శీఘ్రముగ మీరు కొన్నాళ్లుండు నట్లు పిలిపించవలెను."

ఇదివిని సత్యకేతునిట్లనెను:– "ప్రియా! నాకును పద్మావతి చాలగఁ జ్ఞాపకమునకు వచ్చుచున్నది, నేను నేఁడే మధురకు దూతను బంపెదను, ఉగ్రసేన మహారాజు నేను చెప్పిన నవశ్యము పంపఁగలఁడు."

ఇట్లని మహారాజు వెంటనే దూతలను, దనకుల పురోహితునిఁ బద్మావతినిఁ దెచ్చుటకు మధురకుఁబంపెను. కుల పురోహితుఁడుపోయి అందఱికుశలము నడిగి రాజు సందేశము

సుగ్రీవ మహారాజునకు విన్నవించెను. అతని ప్రాణ ప్రియయగు పద్మావతి పెక్కేండ్లైన నాతని విడిచియుండుటచే చక్రసేనసంకష్టము లేకున్నను మామగారి స్నేహ సాహాయ్యములకై దన యుదాంతిని, వినయ భక్తులను జూపుటకై ఆతడు సంతోషముతో సమస్త యోగ్యతలను గావించి తనవార్తను బంపెను. పద్మావతి ప్రత్యేకించి వెళ్ళు విషయమును విని మిక్కిలి యానందమును జెందెను. ఆమె అత్యంతోత్సాహముతోఁ బుట్టింటికిఁ బోయెను. కొలఁది కాలమునకే ఆమె విదర్భదేశమునందు తన తల్లిదండ్రులకడ వచ్చెను. తల్లిదండ్రులకుఁ బ్రణామముగావించి ఆమె వేడ్కొనసాగెను. రాజు, రాణి ఆమె శిరస్సును మూర్కొని కౌఁగిలించుకొనిరి.

అత్తవారింట నామె కోడలిగ నుండవలయును. సదా చాటుననే యుండవలయును. ఎవ్వరితోడను మాటలాడెడిది కాదు. ముసుఁగున నుండెడిది, కోడలుకదా? ఇప్పుడిచ్చట దండ్రియింట పరిస్థితి వేరు. తలపైనుండి ముసుఁగు తీసివేసినది అందఱితో నామె నవ్వుచు మాటలాడుచుండెడిది. సఖులతో వనవసంతోత్సవ మొనర్చుచుఁ గ్రీడించుచుండెడిది. తన సౌభాగ్యమును జూపుటకై పెండ్లినాటి సుందర వస్త్ర భూషణములను ధరించెడిది. ఆమె వైభవముగ పోషణ కాలము గడుపుకొని తన సఖులయొక్క నేనే మధురాలాపములకు మహారాణిని, నాకిప్పుడు అపాయము నైశ్వర్యమున్నదని బుజ్జ

చేసెనిది. తండ్రియింటికి వచ్చినతరువాత భర్తకు దూరముగ నుండి స్త్రీలివిధముగ నలంకరించుకొని శృంగారముగ నుండఁ గూడదనియు, ఇంత స్వచ్ఛందముగఁ గ్రీడించుటయును, హాస వినోదములొనర్పరాదను సంగతిని మఱచిపోయెను. ఆమె తన తండ్రికి గారాబు పుత్రిక. ఇంటికి వచ్చినతరువాత నామె అతి చపల చంచల బాలికవలెనయ్యెను. తన సఖులతో వనోపవనములకును, సరితా సరోవరములకునుబోయి క్రీడించుచుండెడిది. ఆడుచుఁ బాడుచు వనవిహారానందమును జూరఁగొనుచుండెను.

ఒక దినమున నామె బాగుగా నలంకరించుకొని, షోడశశృంగారము లొనర్చుకొని సఖులతో నొక సుందరసరోవర నికటమునకు గ్రీడానిమిత్తమైపోయెను. ఆమె తన సఖులమధ్య మెఱుఁగు తీఁగవలె వెలుఁగుచుండెను. వసంతఋతువు వనశ్రీయును నేఁడు సముచిత శృంగారమును గావించుకొనెను. ఆమె క్రీడింపఁబోయిన సరోవరమునకు సర్వతోభద్రమని పేరు. దాని సమీపముననే దట్టమైన అరఁటితోటకలదు. అది దట్టమైన లతావితానములచే సుశోభితమై యుండెను ఒకవైపునఁ బచ్చనైన చిన్నకొండకలదు. రెండవవైపు అతి సుందరమనోహారమగు వనస్థలికలదు వివిధరంగులుగల పుష్పములచ్చట నవ్వుచు నానందమున నూగుచుండెను. సఘన ద్రుమముల యొక్క శాఖలూగుచు భూమిని ముద్దిడుకొనుచుండెను. ఈ

వనశోభను గాంచి సుకుమారీమణులందఱును నానందించిరి అచట
తోఁ కేళియాడువారు. ఆచ్చట నెవరును పురుషులు లేరు. ఎవ్వరి
కిని సంకోచము లేదు. ఏకాంతస్థానమును బొంది అందఱ హృద
యములందు సరసతా సంచారము కాసాగెను. సాధారణముగ
స్త్రీలు స్వభావముచేఁ జంచలులుగ నుందురు. అందులో
యువావస్థ. అందఱకును చిన్నవయస్సే. అందువలన నిశ్శంక
సాహసములనే యొనర్చుచుండిరి. అటునిటుగల విప్పపూలను గోసి
చీకి వానిలోని రసపానము నొనర్చుచుండెను. కొందఱు గాన
ముచేయుచుండిరి కొందఱు నృత్యమును జూపుచుండిరి. కొం
దఱు వాద్యముల నొనర్చుచుండిరి. ఈవిధముగ వారుకేళిసల్పి
నవ్వుచు నలసిపోయిరి. ముఖకమలములనుండి స్వేద బిందువు
లును రాలుచుండెను. పద్మావతి యిట్లనెను:– "ఇప్పుడు జల
విహారం మొనర్చెదము." ఇంకేమున్నది! అందఱును దమ తమ
వస్త్రములనూడ్చి సరోవరమున మునికిరి ఒకతె యింకొక
తెను ముంచును. వేఱొకతె నీటిని జిమ్మును. ఇంకొకతె
యింకొకయామెను భుజములపై నెక్కించుకొని జలములందుఁ
ద్రోయును. దీనిని గాంచి అందఱును నవ్వుచు నవ్వుచుఁ బొర
లాడుచుండిరి. ఒకతె యింకొకయామె భుజముపై నెక్కెను.
మఱియొకతె యిద్దరను బడద్రోయును. ఈవిధముగ వారా
నంద వినోదములను. హాస్యతరంగములఁ దేలియాడుచుండిరి.

ఆసమయమున నచ్చటికి దైవయోగమున లోకపాలుం డగు కుబేరుని సేవకుఁడగు గోభిలుఁడను దైత్యుఁడచ్చటకు వచ్చెను. ఆయువతులు జలక్రీడలో నిమగ్నులగుటను గాంచి కరబద్ధుఁడై నిలుచుండెను. అతని దృష్టి పద్మావతి మీఁదఁ బడెను. ఆమె రూప, యౌవన, సౌందర్య, లావణ్యములను గాంచి దైత్యుఁడు కామాతురుఁడయ్యెను. అతఁడిట్లనుకొనెను: “ఈసుందరి యెట్లు లభింపఁగలదు?” గోభిలుఁడు శక్తిమంతుఁడు. అతఁడు ధ్యానమున నీమె విదర్భరాజ కుమార్తె యనియు, మధురానరేశుఁడగు నుగ్రసేనుని భార్యయనియుఁ దెలిసికొనెను కాని యీమె తన పతినిఁదప్ప పరపురుషునిఁ గోరదు. ఈమెతో నేను సంగమించుటెట్లు? ఈవిషయమును గూర్చి అతఁడు నిలుచుండి ఆలోచించుకొను చుండెను. వెంటనే అతని మనస్సునకొక విషయము తట్టెను:- “నేను మాయచే నుగ్రసేనుని రూపము నేల ధరింపఁగూడదు?”

ఈయాలోచనము రాఁగానే అతనికి మిక్కిలి ఆనందము కలిగెను, అతఁడు వెంటనే ఉగ్రసేనుని రూపము ఉన్నదున్నట్లుగ ధరించెను. అతఁడు తన దానవమాయచే నీతఁడు మధురేశుఁడగు నుగ్రసేనుఁడు కాదని అనుమానింపకుండునట్లు రూపమును ధరించెను. ఇట్టి సుందర రూపము ధరించి ఆతఁడా సరోవర సమీపమున నొక సుందర సఘన అశోక

వృక్షముక్రిందఁ గూర్చుండి స్వరసహితముగ వేణువు నూదు
చుండెను. సఖీజనులును మాయురమోగువల్లు కర్ణప్రియముగు
సంగీతమును వినరెను. ఆదైత్యేంద్రుఁడు సుందర సులలిత కంఠ
ముతోఁ దాళ, లయ, స్వరాది సహితముగఁ బాడుచు వేణు
వునూదుచుండెను. సఖుల మధ్యను గూర్చుండిన పద్మావతి
చిత్తమును హఠాత్తుగఁ దనవైపునకు నాకర్షించు సంగీతమును
వినెను. అచ్చటనే కూర్చుండి తన చెలికత్తెలతో నాసంగీత
మును గూర్చి ప్రశంసించుచుండెను సంగీత తరంగములువచ్చి
ఆమె హృదయమును నున్మత్త మొనర్చు చుండెను. ఇప్పుడామె
తన స్థానమునఁ గూర్చుండఁజాలకపోయెను కుతూహల వశమున
సంగీత స్వర సహాయమునఁ దన సఖులతో నాదిక్కునకుఁ
బోయెను. అశోకవృక్షముక్రింద నొకవ్యక్తి కూర్చుండి వేణువు
నూదుచున్నాఁడనియు నదేస్వరమున గీతమును బాడుచున్నాఁ
డనియుఁ దెలిసికొనెను. కొంచెము సమీపమునకుఁబోఁగానే
ఆమె యాశ్చర్యమునకు మేరలేకుండెను ఈతఁడు నాప్రాణ
నాథుఁడగు మధురాధీశ్వరుఁడే కాని ఆమె మాటిమాటికిట్లు
తలంచుచుండెను:– "ఆతఁడు వచ్చి సూచన యేమియుఁ జేయ
లేదే అంతఃపురమునుండి యాతండిట్లు వెంటనే యెట్లు రాఁగ
లఁడు? ఈతఁడింకొకఁడేమో! నాకు భ్రమకలిగినదా యేమి?"
ఈవిధముగ సంశయములోఁబడి పద్మావతి యిదంతయును
నాలోచించునంతలో నాదుష్టుఁడగు గోభిలుఁడిట్లు పలికెను:–

"ప్రియా! నీవు నాకడకురమ్ము. నేను నీవులేక వ్యాకులతను జెందుచున్నాను."

ఇప్పుడు పద్మావతి కేమియును సందేహము లేకుం డెను. ఆమె పరువిడి ఉగ్రసేన రూపమునన్న నాదైత్యుని సమీపమునకుఁబోయి, ప్రణామ మొనరించి యిట్లడిగెను:- "ప్రాణనాథా! మీరెప్పుడు వచ్చితిరి?"

మాయావియగు దైత్యుఁడిట్లనెను:- "ప్రియా! నాకు నీవులేకుండిన క్షణమొక యుగముగనున్నది. నేను నీవిరహ మును నధికముగ సహింపఁజాలకపోయితిని. అందువలన నారా జ్యమును వదలి నీసమీపమునకు వచ్చితిని. దేవీ! నీవులేకున్న నాజీవనమసంభవము. నీవిరహమున నాకు వ్యాకులముగ నున్నది. అనంగుఁడు తన కుసుమ శరీరములతో నన్ను జర్ద రునిఁ గావించినాఁడు."

పద్మావతి సఖులాతఁడుగ్రసేనుఁడని గ్రహించి అచ్చటి నుండి తొలగిపోయిరి. ఆదుష్టుఁడు నానాప్రకారములగు సరస ములును, స్నేహాభరితములునగు వాక్యములను బలికి రాజకు మారిని దట్టమైన వనములో నొకయేకాంత ప్రదేశమునకుఁ గొనిపోయి తనకోరికను నెఱవేర్చుకొనెను. ఉగ్రసేనునకు విశి ష్టాంగమున విశిష్టచిహ్నము కలదు ఆయంగముననాచిహ్నము లేకపోఁగాఁ బద్మావతికి వానిపైసందేహము కలిగెను. ఆమె

యిట్లనుకొనెను:- "నానాఁటి దృష్టి వచ్చునా? ఆతని దృష్టి చంచలత్వము నెన్నడును జూపింపలేదు. ఏమైనఁగానిండు ఈతఁ డొక దైత్యుఁడై యుండవలయును మాయచే నీతఁడీ వస్త్ర వేషమును ధరించినాఁడు. ఈతఁడు నా పతి కాఁడు."

ఈవిచారము రాఁగానే ఆమె తన వస్త్రములను ధరించి, కన్నెఱ్ఱఁజేసి యిట్లనెను:- "ఓరీ దుష్టా! నిజముగ జెప్పుము. నీవెవఁడవు?"

దైత్యుఁడు తన యథార్థరూపమును ధరించియిట్లనెను:- "నేను గోభిలుఁడను దైత్యుఁడను. కుబేరుని అనుచరుఁడను"

క్రోధముతో వానిని దగులఁబెట్టునట్లుగఁ బద్మావతి యిట్లనెను:- "ఓరీ దుష్టా! నీవు నాయెడల నధర్మమును గావించితివి. నేను నీకు శాపమునొసఁగి భస్మము గావించెదను."

గోభిలు డైశ్వర్యముతో భయపడకయే యిట్లనెను:- "దేవీ! నేనేమియు నధర్మము నొనర్పలేదు. కపట మోసములచేఁ దమ కోరికలను నెఱవేర్చుకొనుట అసుర, దానవులకు ధర్మమే. నేను నదియే చేసితిని. దీనివలన నధర్మము జరిగెనని నేనను కొనుటలేదు. నేను నాధర్మమునే చేయుచున్నాను. నీవు నీధర్మమందున్నావో లేదో నీవే యాలోచించుకొనుము."

పద్మావతి యిట్లనెను:- "ఓరీ నీచా! నీకు పతివ్రతల ప్రభావము తెలియదటరా?"

దైత్యుఁడిట్లనెను:- "బాగుగా నెఱుఁగుదును. పతివ్రిత అసంభవమును సంభవము కావింపఁగలదు. సూర్యచంద్రుల గతినస్తగింపఁగలదు సుమేరువును భస్మము కావింపఁగలదు. సప్తసముద్రిములను సంకల్పమాత్రిము నెండింపఁగలదు. శరీరము సంగతి నట్లుంచుఁడు; ఎవఁడునునామెను మనస్సుతోనైన దూషితను గావింపఁజాలఁడు."

పద్మావతి యిట్లనెను:- "నీకింత దెలిసియుండిన నింత సాహసకార్యము నేలఁజేసితివి?" నేను నిన్ను శపించి భస్మ మొనర్పనా.

దైత్యుఁడిట్లనెను:- "ఏలఁ జేయఁజాలవు? నీవు నిజ ముగఁబతివ్రితవగుచో నవశ్యము చేయఁగలవు"

ఉపేతాన్వరమున గోభిలుఁడిట్లనెను.- "నాకు సందేహము లేదు. నీవు పతివ్రితవు కావని పూర్ణ విశ్వాసమున్నది. అందువలన నాకు నీశాపభయమునులేదు. నీవు పతివ్రతవై యుండినచో నీవిధముగఁ బ తి ని వ ద లి యిచ్చట వనవిహార మొనర్పవు. పతివ్రత పతిలేక ఒక్క క్షణమైన నుండఁగలదా?"

పద్మావతి యిట్లనెను:- "ఓరీనీచా! నేనెచ్చటికిని బయ టకుఁబోలేదు నన్ను నాతండ్రి ప్రేమపూర్వకముగఁ బిలిచి నాఁడు స్త్రీయుండుటకు రెండేస్థానములుకలవు-పతి గృహము,

పితాగృహము. నేను పతికి శారీరకముగ దూరముగ నుంటిని గాని మనస్సాతనిఁ జింతించుచునే యున్నది."

గోభిలుఁడిట్లనెను:— "నీవు మనస్సుతో నీపతిని జింతించుచుండిన నీవు నన్ను గుర్తింపలేవేమి? ఇదియారంభదశ. పతివ్రతాధర్మములు నీకు తెలియవు. నీవు దైన్యముతో వినుము. కోపపడకుము. అట్లైన నేను నీకు పతివ్రతా ధర్మములను జెప్పెదను. ఆలక్షణములు నీలో నున్నచో నాకు నీవు శాపమొసంగ ధర్మమొనర్పుము. అవి లేకున్నచో మెదలక నీయింటికి నీవు పొమ్ము."

పద్మావతియిట్లనెను:— "మంచిది, పతివ్రతా ధర్మములను జెప్పుము."

గోభిలుఁడిట్లనెను:— "దేవి! సావధానవై శ్రవణ మొనర్పుము"

పతివ్రత— నిత్యమును మనోవాక్కాయ కర్మములచేఁ దన పతినే సేవించుచుండును.

పతివ్రత— పతిసంతోషమే తన సంతోషముగ గొనును.

పతివ్రత— పతి కోపించినను దాను గోపింపదు.

పతివ్రత— పతి తిట్టినను బ్రత్యుత్తరమీయదు.

పతివ్రత- పతి పరిహార మొనర్చినను దిరిగివానిని రోష భరితదృష్టితోఁ జూడదు.

పతివ్రత- సదా తన పతియొక్క సుఖదుఃఖములందు వెంటనుండును. పతిని సుఖిగానుంచుటయే ఆమెకు జీవితలక్ష్యముగానుండును. పతి దోషములవైపు ఆమె ధ్యానముంచదు. గుణములవలననే ఆతని నాదరింపదు. పతి సురూపుఁడైనను, కురూపియైనను, సర్వాంగుఁడైనను, హీనాంగుఁడైనను, స్వస్థుఁడైన మహారోగ యుక్తుఁడైనను సమస్తవిధముల నామె ఆతని సేవ యొనర్చును.

పతివ్రత- పతిలేని సమయమున శృంగార మొనర్చుకొనదు గ్రామ్య సుఖముల ననుభవింపదు; హాస పరిహాసములు, వినోదములు, మనోరంజనము, చంచలత్వము నొనర్పదు.

పతివ్రతకు పవిత్రత, శుచిత్వము, అలంకారము, శృంగారము, హాస్య పరిహాసములు, శారీరక మానసిక చేష్టలన్నియును పతి ప్రసన్నతకొఱకే యుండును. ఈలక్షణములన్నియును నీలోఁగలవా? నీవుపతిని దేవతగా భావించుచున్నావా? నీవు కులటాస్త్రీవి కావా? కావలయుననినఁ గులటాలక్షణములను సూచి చెప్పెదను.''

ఇదివిని మంజీవణి పద్మావతి యిట్లనెను:- "ఓసీ! దుష్ట దైత్యా! నీవధికముగా వాగుచున్నావు సిగ్గులేనిదానా! పతినే సర్వస్వముగ భావించు నన్నుఁ గులట యనుచున్నావా? నీవు నాలో నేమి కులటాలక్షణములను జూచితివి రా?"

ధైర్యముతోడను, కాని కోపస్వరముతను గోభీలుఁడిట్లె నను:- "పతి లేనప్పుడే స్త్రీ లోలుపతావశమున గ్రామ్యభోగ ముల ననుభవించునో అదికులట. భర్తనువదలి అన్యపురుషుల మీఁద మనస్సును లగ్నమొనర్చునదో, అదికులట. మంచిది, రాణీ! నీవు పతివ్రతననే యనుకొనుచుండినఁ బతిలేని సమయ మున నీవిన్నోసము శృంగారించుకొంటివేల? ఈయసితనీలాలకము లగు కురులలో నీబహుమూల్యమగు సుగంధతైలమునేల నెవరి కొఱకు రాచుకొంటివి? ఈసుందరములగు వెండ్రుకల నెవరి కొఱకు గొప్పఁబెట్టి యలంకరించుకొంటివి. ఎవరిఘ్రాణేంద్రియ మును దృప్తిపరచుటకై ధమ్మిల్లమునందు సుగంధయుక్తమగు నీమాలతీమాలను ముడుచుకొంటివి. అనేక సుగంధ పదార్థము లతోఁ గూడుకొనిన సితతాంబూలమును నెవని ఘ్రాణమందు సుగంధితశ్వాసను గుప్పించుటకు సేవించితివి. వక్షస్థలమందు కేసర, కస్తూరి కర్పూరాదులతోఁ గూడుకొనిన సుగంధమును నేపురుషుని చేతులను సుగంధమొనర్చుటకై అలదుకొంటివి? వాస్త్రములందగరు గంధమును, కాళ్లకు పారాణి యెవరిమనస్సు నాకర్షించుటకై పెట్టుకొంటివి? పతివ్రత కిన్నిటినిఁ బతిని

ప్రసన్నునిఁ జేసికొనుటకై చేయును. ఆమె స్వయముగఁ దనను క్షమఁగోరుటకై శరీరము నలంకరించుకొనదు. నీభర్త యిచ్చటికి నాల్గువందల క్రోసులదూరమున నున్నాఁడు నీవో యిచ్చట భోగవిలాస మొనర్చుచున్నావు. ఇదేనా నీపాతివ్రత్యము! దుష్టురాలా! నాకు శాపమొసంగుట యట్లుంచి ఒక్కపారి నీ పాపమును జూచుకొనుము, మానవులు తమ దోషములను జూచుకొనరు. ఇతరులమీఁద నెపము లెన్నుచుందురు. నీపతి యుద్ధములోనున్నాఁడు. నీవో విదర్భదేశములో భోగవిలాస మొనర్చుచున్నావు. మదమత్తవై గంతులు వేయుచున్నావు. పైఁగా నేను పతివ్రతను పతివ్రతనని చెప్పుచున్నావు. నీవు బందవు. నేను నిన్ను వ్యభిచారిణి స్త్రీగా భావించుచున్నాను నీయందు తేజ, ఓజ, బల తప, శక్తి సామర్థ్యములును, పాతివ్రత్యప్రభావమున్నచో దానిని నాకు జూపింపుము. ఇదిగో, నేను యెదుట నిలిచియున్నాను. నాకు నష్టము కావింపఁగలిగినఁ గావింపుము మేము పురుషులము, మాకిట్టి స్త్రీలెచ్చట లభించిన నచ్చటికిఁబోయి, వారికిష్టమున్నను లేకున్నను, కపట మోసములచే, కళా కౌశలముచేతను, మాయాదులచేతను మోహింపఁజేసి, మాకోరికను నెఱవేర్చుకొని పోయెదము. నేనునీయుదరమున నమోఘవీర్యమును స్థాపించితిని. దీనిలోనికి గాలనేమియను రాక్షసుఁడు సంకల్పముచే వచ్చినాఁడు. అతఁడు నీకడుపునఁబుట్టి నీభర్తయొక్క వంశమువారిని బాధింపఁగలఁడు" అని యిట్లుపలికి ఆదానవుఁడచ్చటినుండి వెడలిపోయెను.

పద్మావతికి తన పొరపాటు తెలిసెను. ఆమె శరీరమం తయును బాధచెందుచుండెను. నేత్రములనుండి అశ్రుధారలు ప్రవహించుచుండెను. లజ్జా, దుఃఖ ఆత్మగ్లాని, శోకకారణ మున నామె వెక్కివెక్కి యేడ్చుచుండెను. ఆమెసఖులు దూర ముగనుండిరి. రోదన శబ్దమును విని వారందఱును దగ్గఱికి వచ్చిరి. వచ్చి చూడఁగా పద్మావతి అత్యంత దుఃఖితయై ముఖమును గప్పుకొని ఉచ్చైస్స్వరమున నేకాకియై రోదనము చేయుచుండెను.

వచ్చి అందఱును భయముతో నిట్లడిగిరి:— "రాజకు మారీ! మహారాజెచ్చటికిఁ బోయినాఁడు? నీవింత దుఃఖితవై యుంటివేల?"

ఏడ్చుచు రాజకుమారి యిట్లనెను:— "అక్కలారా! నాప్రాణనాథుఁడు మఱల తిరిగివచ్చుటకు రాలేదు. అతఁడెవఁడో దుష్ట దానవుఁడు. అతఁడు ఛద్మవేషమును ధరించి నాసతీత్వ మును జెఱిపినాఁడు! ఇప్పుడు నేనేమి చేయుదును? ఎచ్చటికిఁ బోదు? నేను తెప్పగా మోసగింపఁబడితిని. ఎచ్చటను నుండక పోయితిని. నేను లోకమునకు ముఖము నెట్లు చూపఁగలను? నాపాపము నెట్లు దాఁపఁగలను? అమ్మో! నేనేజన్మములోఁ జేసినపాపముదయ మైనదో? ఇప్పుడు నేను నా తల్లిదండ్రుల కడకుఁబోను. నేనిచ్చటనే ఆత్మహత్యను గావించుకొని మరణించె దను." ఈవిధముగ రోదనమొనర్చుచు విలపించెను.

సఖులామెను వివిధవిధముల నోదార్చిరి. కర్మభోగములనుగూర్చి చెప్పి. ఏదోవిధముగ ధైర్యమును జెప్పి విదర్భాధీశుని భవనమునకుఁ గొనిపోయిరి. అచ్చటికిపోయి పద్మావతి తన తల్లికీసమాచారమునంతను జెప్పెను తల్లి తన పతియగు సత్యకేతునకీ సమాచారమునంతను జెప్పెను. మహారాజునకుఁ గూడ మిక్కిలి చింతకలిగెను. తన మానమర్యాదలను, కులకీర్తిని నిలుపుకొనుటకై రాజు వెంటనే పురోహితుని, సేవకులనిచ్చి పద్మావతిని దనభర్తయింటికిఁ బంపివైచెను.

ఉగ్రసేన మహారాజు తన పత్నిప్రియాగమనమునకుఁ బరమ ప్రసన్నుఁడై అత్తగారింటి కుశలము నడిగెను. రాణి ఆవిషయము ను భర్తకడఁజెప్పలేదు. ఆమె ఆగర్భమును దీసివేసికొనుటకనేక ప్రయత్నములొనర్చెను. కాని, అదిపోయెడు గర్భముకాదు. అసురుఁడామెయుదరమునఁ బ్రవేశించియుండెను. రాణి గర్భమునుధరించి సంవత్సరమైనది; కాని ప్రసవచిహ్నములేవియును గనఁబడలేదు. ఈవిధముగఁ బదిమాసములకుబదులు పదిసంవత్సరములయ్యెను. అదుష్టుఁడు బయటకురాలేదు. చివరకు పదవసంవత్సరములో నాకాలనేమి దైత్యుఁడు పద్మావతిగర్భమునుండి యుత్పన్నమయ్యెను. మహారాజు చాలవైభవముగ నాతనికి జన్మోత్సవమును గావించెను. ఆతనికి కంసుఁడను పేరు పెట్టఁబడెను. కంసుఁడేయేకార్యము లొనర్చినది ఆవర్ణనము శ్రీకృష్ణచరిత్రమునందు రాఁగలదు.

సూతుండిట్లనెను:- “మునులారా! నేను వృష్ణివంశపు రాజులచరిత్రమును సంక్షేపముగ వర్ణించితిని. అందుచేతనే ప్రత్యేకముగ వృష్ణికి స్వఫల్కుండు, చిత్రరథుండును సత్యకప్రముఖు లుండిరని నేనిదివఱకే చెప్పియుంటిని. స్వఫల్కునకు అక్రూరాదులు పదముగ్గురు పుత్రులని నేనిదివఱకే చెప్పియుంటిని. వారి పేర్లనుగూడ నేనిదివఱకు చెప్పియుంటిని. ఇప్పుడిక చిత్రరథుని వంశమును జెప్పెదను. చిత్రరథుని పుత్రుండు విదూరథుండు. విదూరథుని పుత్రుండే శూరుండు. ఈశూరుని కారణముననే కృష్ణభగవానునకు శౌరియను పేరువచ్చినది. ఈవంశముననే వసుదేవుండుదయించినాడు. కావున నిప్పుడు శౌరి వంశవర్ణమును గావించెదను.”



# ఆనకదుందుభి వసుదేవుడు.

(౩౦౩)

శ్లో॥ దుందుభయో నేదు రానకా యస్య జన్మని।
వసుదేవం హరేః స్థానం వదంత్యానక దుందుభిమ్।

శ్రీభాగ. ౯ స్కం. ౨౪ అ. ౩౦ శ్లో॥

ఉ. శ్రీ మహితాత్ముఁడైన వసుదేవుఁడు పుట్టిన వెంట నింటిపై
నానక దుందుభుల్ మొరసె నచ్చ్యుతుఁ డీతనికిం దనూజుఁడై
పూనఁగఁ బుట్టునంచు గరిమంబున దేవతలుబ్బ రాజవం
శానన తన్నిమిత్తమున నానకదుందుభి యయ్యె వాఁడిలన్.

శ్రీమదాంధ్ర భాగవతము.

భగవానుఁడు సర్వవ్యాపకుఁడు, సర్వాంతర్యామి, చరాచరములందు సమానరూపమున వ్యాపించియున్నాడు. ఈవిధము శాంతరసోపాసన మొనర్చు యోగులకే భగవంతుని సర్వవ్యాపకునిగాను, విరాట్టుగను భావించి అశాంత చిత్తమును నిర్మలముగను శాంతముగను నుంచుకొనుటయే శాంతరసోపాసన ఫలము. శాంతరసోపాసకులగు జ్ఞానులు విరాట్టు నుపాసించెదరు. ప్రపంచములో నున్నదంతయును భూమాపురుషుని విలాసమాత్రమే. ఆతఁడే అనేకరూపములం దుఁగనఁబడుచుండును. ఆతఁడే సత్యము, నానారూపము

ఇంతయు కనఁబడు ప్రపంచ మగును. కాని [illegible] తో సంబంధము నాపాదింపరాదు. అతఁడు సర్వదా సూక్ష్మము. ఇంతయు వారలకు జగత్తుయొక్క సత్యత్వకారణ మగును. భగవంతునితో సంబంధము కలవస్తువైయున్నది [illegible] తత్వము సత్యస్వరూపమే. భగవంతుని యుపయోగమునకు వచ్చు వస్తువులన్నియును సత్యములే, చిన్మయములే. భగవంతునితో సంబంధములేని వస్తువులన్నియును వాతఁడు పరిహరము [illegible] మని చెప్పవలెను. సత్యమునకే [illegible] జ్ఞానముచే [illegible] ప్రకాశించిన [illegible] లు ఎవరివలన నాతఁడు ప్రకాశించుచున్నాఁడో వాఁడను ప్రకాశ స్వరూపుఁడే. ఏభూమియందాతఁడు నివసించినాఁడో అది సత్యమైనది, సుజ్ఞానమైనది. వాఁడు సదా లేఁడు తిరుగాడుచున్నాఁడు అందువలననే వాఁడు [illegible] ప్రభువు నివసించు స్థానమునకు వసుదేవుఁడందురు. వసుదేవుని [illegible] వాసుదేవుఁడతఁడే ఒకేఆత్మ.

సూతుఁడిట్లనెను:— "మునులారా! చిత్రరథునకు విదూరథుఁడు జనించినాఁడని నేనిదివఱకే చెప్పియుంటిని. ఆతనికి శూరుఁడను పుత్రుఁడుదయించెను. శూరునియొక్క పుత్రులు భజమానుఁడు. ఆతనికి శివి, శివికి స్వయంభోజుఁడు, స్వయంభోజుని పుత్రుఁడు హృదీకుఁడు. హృదీకునకు ముగ్గురు పుత్రులుదయించిరి— దేవబాహువు (దేవమీఢుఁడు) శతధను, కృతవర్మలు

హృదీకుని పెద్దకుమారుడగు దేవబాహువునకు దేవమీఢుడను పేరుగల కొడుకు కలఁడు. ఈదేవమీఢునకొక గొప్ప తేజస్వియగు పుత్రుఁడుదయించెను. అతఁడు శూరునివలె పోరకాఁడు. అందువలన నందఱును నాతనిని శూరుఁడనిరి. శూరకుమారుఁడు పెద్దవాఁడు కాఁగానే మారిషయను రాజకుమారిని బెండ్లాడెను. ఆమారిషయను భార్యయందీతఁడు పదిమంది పుత్రులను గనెను. ఈపదుగురిలో నందఱికంటెఁ బెద్దవాఁడు వసుదేవుఁడు

వసుదేవుఁడు పుట్టినప్పుడు పృథివియంతటను నానందము వ్యాపించెను. స్వర్గమందలి దేవదుందుభులు వానికవియే మ్రోగసాగెను. వాయింపకయే వాద్యములన్నియును మ్రోగఁగా దేవతలకు మిక్కిలి ఆశ్చర్యము కలిగెను. వారందఱును తమకు రాజగు శచీపతియగు శతక్రతువును వెంటఁబెట్టుకొని లోకపితామహుఁడగు బ్రహ్మకడకుఁబోయి యిట్లనెను:- స్వామీ! మన దేవదుందుభులు వాయింపకయే మ్రోగుచున్నవి. ఇది మిక్కిలి ఆశ్చర్యకరముగ నున్నది. ప్రపంచములో నట్టి విచిత్రసంఘటన మేమిజరుగనున్నది? నేఁడు చరాచర ప్రపంచమంతయును సుస్మితమైయున్నది. అందఱకు నట్టి యానందము కలుగనలసియున్నది.

బ్రహ్మ యిట్లనెను:- "దేవతలారా! మీకు తెలియదా! నేఁడు సత్యాంగతానంద సముద్రము. ప్రజావత్సలుఁడును, సర్వప్రి

యుఁడును, సర్గావహృదయుఁడునగు చక్రవర్తి వచ్చుచుండెను. అతనిఆగమనమును వినఁగానే అందఱకును మిక్కిలి యుత్సాహము కలుగును అందఱు సత్యంతోత్కంఠతచే నాతని యాగమనమును గూర్చి ప్రతీక్షించుచుందురు. దినములను లెక్కించుకొనుచుందురు. అతని స్వాగత సత్కారములకొఱకు స్థానము నేర్పఱచెదరు. అతని నివాసమునకు స్థానము నేర్పఱచఁగనే అతఁడు తప్పక రాఁగలఁడని అందరకును నాశజనించును. అదేవిధముగ భగవానుఁడు జన్మించుటకు స్థానము వసుదేవుఁడు. ముందుగా వచ్చిఅతఁడు వసుదేవుని యంతఃకరణమునఁ బ్రవేశించును. నేఁడావసుదేవుఁడు జన్మించినాఁడు. ఆయానందముచే దుందుభులు స్వయముగ మ్రోగుచున్నవి "

ఇది వినఁగానే దేవతలు సంతోషించిరి. వారుబ్రహ్మకు బ్రణామమును గావించి, తమ తావులకువచ్చి ఆనందోత్సవమును జేసికొనసాగిరి వసుదేవుని తరువాత శూరునకు దేవభాగుఁడు, దేవశ్రవుఁడు, ఆనకుఁడు, సృంజయుఁడు, శ్యామకుఁడు, కంకుఁడు, శమీకుఁడు, వత్సకుఁడు, వృకుఁడను తొమ్మిదిమంది పుత్రులుదయించిరి. వీరందఱును భగవానునకు పిన తండ్రులు. భగవంతుఁడు క్రీడించునప్పుడే కాకి గాఁ గ్రీడింపఁడు. తనకు సంబంధించినవారినిఁ జాలమందినిఁదెచ్చి అతఁడు ఖేలన మొనర్చును; ఏలనఁగా ఖేలనము, నాటకము, అభినయము ఒకరిద్దఱితో నయ్యేదికాదు. దానికి చాలపాత్రలు కావలసి

యుండెను. ఆతనికి పినతండ్రులు తొమ్మిదిమంది యేకాని పిన్నమ్మలసంఖ్యకు లెక్కలేదు. ఈతనికి సవతితల్లులు పదముగ్గురు పిల్లలకందరికంటె చిన్నది దేవకి. ఈతనికి మేనత్తలైదుగురు. నేను సంక్షేపముగ నందరివంశములను గూర్చి చెప్పవలసియున్నది ఇప్పుడు మీకు ముందుగ భగవానుని పినతల్లుల విషయము, పినతండ్రి కొడుకులపేర్లు చెప్పమందురా, ఈతని మేనత్తల పిల్లలవిషయమును జెప్పమందురా?"

అంతశౌనకుండిట్లనెను:- "సూతా! అది నీకే తెలియవలెను. నీవు వారి వంశములను గూర్చియే చెప్పుచుండినచో మాకు శ్రీకృష్ణలీలలను వినుట ఆలస్యమగుచున్నది మేము శ్రీకృష్ణలీలలను విన నుత్సాహపడుచున్నాము. కాని నీవు వినవు శ్రీకృష్ణలీలాభూమిక నేర్పడుటకై నీవారంభించిన శ్రీకృష్ణలీలలతో నచ్చటచ్చట వివరింపగము వచ్చుచుండునని తోచుచున్నది అందుకనియే నీవు ముందుగా నందరి పరిచయము నొసంగుట మంచిదని భావించినట్లున్నది. మంచిది. ముందుగా భగవానుని మేనత్తల వంశములను గూర్చి చెప్పుము. భగవానుని అయిదుగురు మేనత్తలెవరు?"

సూతుడిట్లనెను:- "స్వామీ! ఇంక వినుడు వసుదేవునకు పృథ, శ్రుతదేవ, శ్రుతకీర్తి, శ్రుతశ్రవ, రాజాధిదేవి-యను నైదుగురును అక్కలు శూరునకు మొదట నైదు

గొను ప్రతీకలును, తదనంతరము జరిగిన ప్రతులను బుద్ధి నట్లు తోచుచున్నది ప్రతీకలలో దాగిన సిద్ధాంతి కృష్ణ. ప్రతులలో నుండునట్టి సిద్ధాంతములు పరిశీలింతుము.

శూరుని మేనత్త కుమారుడు కుంతిభోజుడు. వయస్సులో కుంతిభోజుడు శూరునికంటె పెద్దవాడు; వారిద్దరికిని విడదీయలేని స్నేహముకలదు. ఒకనాడు కుంతిభోజుడు శూరునింటికి వచ్చెను. శూరుడు తన మేనత్త కుమారునకు స్వాగత సత్కారములను గావించెను. ఆదినములలో మహారాణియగు మారిష ప్రత్యక్షముగ గర్భధారణమును గావించెను. కుంతిభోజునకు సంతానహీనుడను మాటలసందర్భములోని ప్రసంగమువచ్చెను. కుంతిభోజునకు సంతానములేకపోవుటచే నాతడు దుఃఖితుడును, చింతాతురుడునై యుండెను. అందువలన స్నేహభావమున మహారాజగు శూరుడిట్లనెను:-"అన్నా! నీవింత దుఃఖితుడవయ్యెదవేల? మేము నీవారమే. నీ మరదలు గర్భవతియైయున్నది నాకుగలుగు ప్రథమ సంతానమును నేను నీకొసంగెదను"

అదివిని కుంతిభోజుడు పరమ ప్రసన్నుడయ్యెను. కొంతకాలమునకు మారిషగర్భమునుండి ఒక పుత్రిక జన్మించెను. శూరుడామెకు పృథయను పేరునుబెట్టెను. పృథ ఒకటి రెండేండ్ల వయస్సుపిల్లకాగానే శూరుడు తన ప్రతిజ్ఞను సార

ముగ నామెను కుంతిభోజునికడకు బంపెను. ఇంతటి సుందరి యగు ప్రతీకను గాంచి కుంతిభోజుడు పడిన యానందమునకు మేర లేకుండెను. అతడామెను పుత్రికగ భావించుచు నత్యంత ప్రేమతో నామెను బాలన పోషణ మొనర్చు చుండెను. ఒక శైల ఖండమునుండి కతలది నీలతనుపీకి వేఱొక ఖండమునం జొక్కి చో నచ్చట సుందరజలమును, బురదను గ్రహించు నటు తను దాటిలో వాడిపోవును. తర్వాత నది పచ్చబడి ప్రఫుల్లిత మగును. అదేవిధముగ మధురలోని భవనములనుండి వచ్చి నప్పుడు మార్గమునం బృథ దుఃఖించెను. కాని, కుంతిభోజుని భవనమునకు రాగానే మరల ప్రఫుల్లితయయ్యెను. ఆమె తన పురాతనపు గృహమును మఱచిపోయెను. శుక్లపక్ష శపాక రుసవలెం బృథయును పెరుగుచుండెను. కుంతిభోజుని పుత్రియ గుటచే నామె పేరిప్పుడు కుంతియయ్యెను ఆమెకు వయస్సు పెరిగినకొలంది గుణములుకూడ పెరుగుచుండెను. ఆమె త్రైలో క్యసుందరియగు కన్య. తండ్రి ఆమెను జూచుకొని తానుపరమ భాగ్యశాలిననుకొను చుండెను. ఆకన్యకనుజూచినవారందఱును నామె గుణములకు ముగ్ధులగుచుందురు. ప్రపంచమును వశము సర్చుకొనుటకు మహామంత్రములు మూడేకలవు— మధుర వాణి, సేవ, పరనింద యొనర్పకపోవుట. బాలుడుకానిండు, బాలిక కానిండు, స్త్రీ కానిండు, పురుషుడుకానిండు— ఎవరైనం గానిండు ఈమూడు మంత్రముల నెవరు గ్రహింతురో వారు

విశ్వమును దమవశము చేసికొనఁగలరు. కుమారియగు కుంతి యీమూఁడు మంత్రములను గ్రహించినది. అందువలన నామె అసంభవ విషయములనుకూడ సంభవమొనర్చుకొనినది. అందఱకును దురారాధ్యుఁడైన దుర్వాసునిఁ దన శుశ్రూషాబలమునఁ బ్రసన్ను నొనర్చుకొని, సంతుష్టునిఁగావించి మానవులకే కాదు దేవకన్యలకును దుర్లభమగు వరమును బొందినది. ఈకుంతీగర్భమునుండియే కన్యావస్థలో దానవీరుఁడగు కర్ణుఁడు జన్మించినాఁడు"

ఇది విని శౌనకుఁడిట్లనెను:— "సూతా! మేము ప్రసంగానుసారముగ నిచ్చట దానవీరుఁడగు కర్ణుని జన్మకథనుగూడ వినఁగోరుచున్నాము. కృపతో దానినిగూడ సంక్షేపముగఁ జెప్పుము తరువాత భగవానుని మి గి లి న మేరుత్తరలకథను జెప్పవచ్చును."

సూతుఁడిట్లనెను.— "మంచిది, స్వామీ! నేను మహాత్ముఁడగు కర్ణునికథను వినుటకుత్సహించుచున్నాను; కాని మీ భయముచేఁ బ్రసంగమును సాగించుటలేదు. ఇప్పుడు మీరే ప్రశ్నించితిరి కావున నిపుడు కర్ణోత్పత్తికథను జెప్పెదను."

# వసుదేవుని సోదరి కుంతీపుత్రుఁడు కర్ణుఁడు.

(౨౦౯)

శ్లో॥ కుంతేః సఖ్యుః పితా శూరో హ్యపుత్రస్య పృథామదాత్।
సాపి దుర్వాససో విద్యాం దేవహూతీం ప్రతోషితాత్॥
తస్యా వీర్య పరీక్షార్థ మాజుహావ రవిం శుచిమ్॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౪ అ. ౩౨ శ్లో॥

క॥ తన చెలికాఁడగు కుంతికి
దనయులు లేకున్నఁ జూచి తనతనయఁ బృథం
దనయఁగ నిచ్చిన శూరుఁడు
దనయుఁదలి మైత్రి నిచ్చె ధరణీనాథా!

వ. అయ్యింతి కుంతి భోజునింటం బెరుగుచుండ నొకనాఁడు దుర్వాసుండరుగుదెంచిన నమ్మహాత్మునకుఁ గొన్ని దినంబులు పరిచర్యలుసేసి వేల్పులం జేరంబిలుచు విద్యం బడసి యావిద్యలావెఱుంగ నొకనాఁడేకాంతంబున వెలుంగుఱేని నాహ్వానించిన నాదేవుండువచ్చినం జూచి వెఱఁగుపడి యిట్లనియె.

శ్రీ మదాంధ్ర భాగవతము,

సమాజ బంధమే లేకుండినచో మానవుఁడు పశువుగా హైనసగును లేకున్న దేవతయగును. సాధారణులు లోకలజ్జా

దేశమున హృదయమునంగీకరించని పనులు చేయ వలసివచ్చును. కాని సమాజము తనకాధారమగు వ్యక్తి యొనర్చు కొన్నట్టి అప్రియ కార్యములనుగూడ చేయించుచుండును. సమాజము హార్దిక భావముల నాదరింపదు. దానికి మస్తిష్కము కలదేకాని. సమాజము వేఱువేఱుగా నంతర భావముల నెఱుంగుట అసంభవము. దానికి సంఘటనమే ప్రమాణము. ఏవ్యక్తి యైనను తన విశిష్టగుణములచే సమాజమున కున్నతికిఁ బోయినను నాశిషయము వేఱు. కాని సమాజమొనరిచి క్షమింపదు. దేశకాల సమయమునుబట్టి తమ తమ సదాచారానుసారముగ సమాజమందుండు వారిని అది నిందా, స్తుతిరూపమున దండన మొసంగుచుండును. అందువలనఁ జాలవఱకు అపరాధములు సమాజభయముచే జరుగవు. ప్రకటము కావలసిన విషయములుకూడ సమాజ నియమానుసారముగఁ బ్రకటము కావు. సమాజమును సామాజిక వ్యవస్థను పాలించుట సర్వసాధారణులకు హితకరమైనదే. దీనివలన సమాజముయొక్క విశృంఖలత నుండి కొంతవఱకు తప్పించుకొనవచ్చును.

సూతుఁడిట్లనెను:– "మునులారా! కుంతిభోజమహారాజు పృథను గైకొని పెంచి ప్రముదితుఁడయ్యెను. ఆమెకచ్చట కుంతియను పేరు ప్రసిద్ధమయ్యెను. కుంతి వివాహయోగ్యకాఁగానే రాజు తగిన వరునన్వేషింపఁదొడఁగెను. ఆతనికి కుంతియెడల నత్యంతానురాగము కలదు. తన కుమార్తెకు

ఉత్తమ వంశములోనివాఁడు వరుఁడు కావలయునని ఆతని ఆకాంక్ష. రాజిట్లు చింతించుచుండునంతలో దుర్వాసమహర్షి రాజభవనమునకు వచ్చెను. దుర్వాసునిగాంచి రాజు తన పత్ని, పురోహిత, మంత్రి సచివాదుల సహితముగ లేచి నిలువఁబడెను. ఆతఁడు మునికి యథోచిత సత్కారములను గావించి కుశలమడిగెను. పరస్పర కుశలప్రశ్నలైన తరువాత ముని యిట్లనెను:– "రాజా! ఈసారి చాతుర్మాస్య వ్రతము మీకడనుండి చేయవలయునని కలదు. దీని విషయములో నీ యభిప్రాయమేమిః?"

అత్యంతానందమును బ్రకటించుచు రాజిట్లనెను:– "స్వామీ! నామీఁద నింతటి కృపనుజూపినారు. ఇది నాయదృష్టము. స్వామీ! ఒక్కక్షణము సాధుసంగము లభించినను కోట్లజన్మములందలి పాపతాపములు నశించిపోవును. అట్టియెడ మీరు నాలుగునెలలు తమ దేవదుర్లభ దర్శనముచే నన్ననుగ్రహించుచున్నారు. ఇంతకంటె నాకానందింపఁదగిన విషయమేముండును?"

రాజయొక్క ఆనంద పూర్వకానుమతినిఁబొంది ముని అచ్చటనే చాతుర్మాస్య వ్రతమునొనర్ప నిశ్చయించుకొనెను. కుంతిభోజమహారాజు దుర్వాసుని స్వభావము నెఱుఁగును. దుర్వాసుఁడు రుద్రావతారమని లోకులందఱకును దెలియునని ఆతనికేమి తెలియును. క్రోధమాతని పెదవులమీఁదఁ దాండవ

మాటాడుచుండును. ఆతఁడు కోపములేక మాటలాడకనే మాట లాడఁడు. ఇట్టి యుగ్రస్వభావముగల మునిని నాలుగు నెలలు ప్రసన్నునొనర్చుట అసంభవకార్యము. తన్నుఁదాను వదలు కొని సర్వాత్మభావముతో నాతని వాఁడైనఁ దప్ప అతని దశా యింపులను సహింపఁజాలరు. ఎవరిమనస్సులోఁ గొంచెమైనను రోషము కలదో, ఎవని చిత్తమందు తామున్నామను వ్యక్తిత్వభావము దాగియున్నదో అట్టివారు దుర్వాసునిసేవను జేయఁజాలరు సేవాధర్మము పరమ గహనమైనది. సేవకుఁడు సుఖమును గోరియుండిన నాతఁడు నిజమైన సేవకుఁడు కాఁడు, వానివలన సేవజరుగదు. స్వామి యెడలఁ బూర్ణశ్రద్ధ లేకున్నను, సర్వాత్మభావముతో నాతని కనుగుణులు కాకున్నను సేవాకార్యమసంభవము.

ఒక స్వామికడ చాలమంది సేవకులుండిరి. కాని ఆతని కొక్కనిపై నత్యధికానురాగము కలదు. ఇది యితర సేవకులకుఁ జెడ్డగాఁ దోఁచుచుండెను. వారిట్లనుకొనిరి:- "మనమును రాత్రింబవళ్ళు సేవను జేయుచున్నాము, మనమును మన రక్తమును నీరు జేసికొని రాత్రిందినములు సేవలో నిమగ్నులమై యున్నాము. ఆసేవకుని మీఁద నున్నంతప్రీతి స్వామికి మనమీఁదలేదే." ఒకదినమున నొక సాహసి యీ విషయమును స్వామికిట్లు నివేదించెను:- "ప్రభూ! మీరు ఫలానిసేవకుని

యందు మనస్సును బెట్టుకొనియున్నారు. మాకూఁడ నంత గా లేదేమి? ఏమి. మేము మీసేవకులము కామా? మాసేవలో నేమైన లోపమున్నదా?''

స్వామి యిట్లనెను:- "మంచిది, దీనికి జవాబు తను వారేఁ జెప్పెదనులే.'' ఈవిధముగ విషయము పాతబడిపోయెను.

ఒక దినమున నొకవస్తువు నాయడిగిన సేవకుఁడు దారి లోఁ బెట్టెను. స్వామి అటునుండివచ్చి తెలిసి తెలిసియే దానిఁ దన్నెను. ఆవస్తువు పగిలిపోయెను. అప్పుడు స్వామి క్రోధముతో నిట్లనెను:- "మీ రెంత బుద్ధిహీనులురా? ఈవస్తువును దారిలోఁ బెట్టితి రేలరా? ఇది పగిలిపోయినది.''

సేవకుఁడిట్లనెను:- "స్వామీ! ఇందులో నాదోష మే మున్నది? ఇంత వెడల్పుమార్గము కలదుకదా! మీరు తొలఁగిపోవచ్చునుగదా! మీరు కావలయునని దానినిఁదన్నితిరి.''

స్వామి యిట్లనెను:- "నీవు దానిని మార్గములోఁ బెట్టితి వెందులకు?''

సేవకుఁడిట్లనెను:- "స్వామీ! ఎచ్చటనో అచ్చటదాని నుంచవలయునుగదా! వస్తువు మార్గములోఁ బెట్టఁబడినది. తొలఁగి పోవలయునని మీరనుకొనవలసినది'' స్వామి యిం కేమి మాటలాడుచు, మెదలక వెడలిపోయెను.

చాలదినముల తరువాత నొకదినమున నొక పాకీమీఁద నొక గాజుపాత్ర పెట్టఁబడియుండెను. ఈయజమాని యేసేవకునియెడల ననురాగమును జూపుచుండెనో అతఁడును వచ్చుటనే చిమ్ముచుండెను. ఇతరులందఱును దగ్గఱలోఁ కూర్చుండియుండిరి. స్వామి యాగాజుపాత్రను దీసికొని, చేతినుండి జారవిడిచెను. పాత్ర రాతిమీఁదఁబడఁగానే ముక్కలు ముక్కలయ్యెను. ఈసారి స్వామి కన్నులెఱ్ఱఁజేసి తనకు ప్రియపాత్రుఁడైన సేవకునిఁబిలిచి కసరుటకుఁ బ్రారంభించెను అతఁడిట్లనెను: “పాత్రనేల పగులఁగొట్టితివిరా?”

అతఁడు చేతులు జోడించుకొని దీనతతో నిట్లనెను.– “స్వామీ! అపరాధము. నన్ను క్షమింపుము. ఇఁకనుండి నేను జాగ్రత్తగ నుండెదను.” ఇతర సేవకులందఱును నిట్టి ప్రత్యుత్తరమువిని యాశ్చర్యచకితులైపోయి అతనితో నిట్లనిరి:– “ఏమీ! అబ్బాయీ! ఇందు నీయపరాధమేమున్నదిరా? నీవు పాత్రను దాకనైన తాకలేదుకదా! అది స్వామిచేతినుండి జారిపడియే పగిలిపోయినది.”

అతఁడు నమ్రతతో నిట్లనెను:– “స్వామి కోపపడినప్పుడు నిశ్చయముగ నేనేదో అపరాధమును జేసియుందును; ఎన్నఁడును స్వామి నాయనిష్టము గోరఁడని నాకు పూర్ణవిశ్వాసము కలదు. ఆతని కార్యములన్నియును నామేలుకొఱకే యుండును.

స్వామి కార్యములలో లోపములెన్నుట సేవకునిధర్మముకాదు నాయపరాధమే లేకయుండినచో నాతఁడెన్నఁడును నన్నుఁగన పడు ఆయన అపరాధము లేకయే నన్నుఁగసరినను దానిలో సేవారహస్యముండి యుండవలెను. దీనిలో నా కల్యాణభావన యిమిడియున్నది."

అతని ప్రత్యుత్తరమును విని స్వామి యిట్లనెను:– "ఈతనికిట్టి భావము కలదు కావననే నాకీతనిపై నింతయధికముగ ననురాగము కలదు. ఈతఁడు స్వత్వమును వదలుకొని సర్వాత్మ భావముతో ననుగతుఁడై సేవించుచుండును అంతఃకరణ మొకటియే ఆతఁడు నాపైనింత విశ్వాసముంచినప్పుడు నేను పాషాణ హృదయుఁడను గానుగదా! నాకును నాతనిపైఁ బూర్ణానురాగము కలదు. వీనికీయరాని వస్తువేదియును లేదు. సేవద్వారా యీతఁడు నన్ను వశపఱచుకొనినాఁడు. సేవను మీరును జేయుచున్నారు, కాని సేవకులమను నభిమానముతోఁ జేయుచున్నారు. మేము స్వామికి పరిశ్రమ సేవకులమనుకొనుచుందురు మీరువ్యవహారము ననుసరించి పరిశ్రమించుచుందురు; మీయాత్మల నర్పించి సేవింపరు. అందువలన నాకును మీ మీఁద వ్యావహారిక ప్రేమయేకలదు."

సూతుఁడిట్లనెను:– "మునులారా! స్వామియందుపూర్ణ శ్రద్ధయుండవలెననియు స్వామియొక్క సమస్త చేష్టలందును కల్యాణమునే జూచువాఁడు మాత్రమే నిజమగు సేవచేయఁ

గలఁడనునదియే యీకథయొక్క సారము. కుంతిభోజ మహారాజిట్లనుకొనెను:- "నాపుత్రిక పరమ సుశీల. ధర్మమందీమెకు రుచికలదు ఈమెకెన్నఁడును గోపమురాదు. కటువాక్యములను బలుకుట ఆమెయెఱుఁగదు. ఈమెనే దుర్వాసమునిసపర్యకై నేవత్రో నియోగించెదను. మునియెంతటి కోపమును బ్రదర్శించినను నీమె యెన్నఁడును గోపింపదు" ఇట్లాలోచించుకొని ఆతఁడిట్లనెను:- "అమ్మా! ఇప్పుడు నీసహనశీలతకును, ధైర్యమునకును బరీక్షాదినము దుర్వాసమహాముని గొప్పకోపి. నాలుగు నెలలు నీవు నీశారీరక సుఖములన్నిటికిఁ దిలాంజలి నొసంగి యాతనిని సేవింపవలయును. ఆతని కార్యమునందెన్నఁడును నీవు లోపము నెన్నరాదు. సర్వాత్మభావముతో నీతని ననుగమింపవలయును. ఆతఁడేది చెప్పిన దానిని నీవు వెంటనే అవ్యగ్రభావముతోఁ జేయవలయును."

చేతులు జోడించుకొని కుంతి యిట్లనెను:- "నాయనగారూ! ఇది నాయదృష్టము. నేను బ్రాణపణముగ మహర్షిని సేవించెదను."

రాజు పుత్రికయొక్క శిరస్సుమీఁద చేతితో నిమురుచు నిట్లనెను:- "అమ్మా! నీకల్యాణముకూడ కాఁగలదు."

ఇట్లుపలికి రాజు ముని సేవాకార్యమును కుంతికి సప్పగించెను. కుంతి శ్రద్ధగా మునిసేవను జేయుచుండెను. ముని

కుంతి ధైర్యవతి కనుక ఊరకే నిలిచియుండెను. అతఁడు ప్రతివిషయములోను లోపములెన్నుచుండెను. ఒకప్పుడు మంచి భోజనమును తయారుచేసిన, దానిలో దోషము నెనిపి వదలివేయును. కుంతి మాటలాడక మఱియొక భోజనమును తయారుచేయుచుండును. ముని దానిలోఁగూడ దోషము నెన్నిన మూఁడవ మారు తయారుచేయును. ఒక్కొక్కప్పుడు పగలురాఁడు. అర్ధరాత్రివేళకు వచ్చి వేడి వేడి అన్నము కావలయుననును. కుంతి అప్పుడే సిద్ధపరచును. సారాంశమేమనఁగా నాతఁడు కుంతిని వివిధవిధములఁ బరీక్షించెను. కాని కుంతి యెప్పుడును గోపమును జెందలేదు. ఆమె సమస్తమును ధైర్యముతో సహించుచుండెను. చివరకు ముని ప్రసన్నుఁడై ఆమెనువరము గోరుకొనమనెను. కుంతి చేతులు జోడించుకొని యిట్లనెను:- "ప్రభూ! నాకేమియును వరమవసరములేదు. నాకు మేలు దేనిలోఁగలదో స్వయముగ మీరే దానిని నాకొసంగుఁడు.''

ముని యిదివిని యింక నధికముగఁ బ్రసన్నుఁడయ్యెను. కుంతియొక్క పతి శాపవశమున సంతానోత్పత్తి చేయఁజాలఁడను సంగతిని అతఁడు ధ్యానమునఁ దెలిసికొని కుంతికి దేవహూతియను విద్యనొసంగెను అతఁడు కుంతికొక మంత్రమును జెప్పియిట్లనెను:- "నీవెప్పుడే దేవతను బిలువ వలయుననిన నప్పుడాతని రూపమును ధ్యానించి ఈ మంత్రమును బఠించుచో దేవతలు వెంటనే నీసమ్ముఖమునకు రాఁగలరు.''

చేతులు జోడించుకొని నమ్రతతోఁ గుంతి యావిద్యను గ్రహించెను. ముని యిచ్ఛానుసారముగఁ జాతుర్మాస్య వ్రతమును సమాప్తము కావించి వెడలిపోయెను.

కుంతి యింకను బిల్లయే. మంత్రమును బఠింపఁగానే దేవతలు మూర్తిమంతులై యెట్లువచ్చెదరో చూచుటకామెకు కుతూహలము గలిగెను. ఒక్కసారి యేదో ఒక దేవతను బిలిచి మంత్రపరీక్ష నొనర్చుట మంచిది! దేవత లేరూపమున వచ్చెదరో చూతము.

దైవ వశమున నదే సమయమునకుఁ గుంతి తండ్రి యింట ఋతుమతియై యుండెను. ఆసమయమున నామె శరీర మందేదో విచిత్రముగనుండెను. ఋతుస్నానమొనర్చి, ఒక్క స్థానమును స్వచ్ఛమొనర్చి అలికి మంత్రపరీక్ష నొనర్చుటకుఁ గూర్చుండెను. ఆమె యిట్లనుకొనెను:—"ఏ దేవతను బిలుతము?"

ఆసమయమున భువన భాస్కరుఁడు తూర్పుదిక్కున రక్తాంచలమును దాలిగించుకొని ఉదయించెను. కుంతి యిట్లనుకొనెను:— "సర్వకర్మసాక్షియును, ప్రత్యక్షదేవుఁడునగు నీ సవిత్రు నేల నాహ్వానింపఁగూడదు?"

ఇంకేమున్నది? సూర్యనారాయణుని ధ్యానించి ఆమె దుర్వాసదత్తమగు మంత్రమును బఠించెను. మంత్రమును పఠిం చఁగానే సూర్యదేవుఁడు తత్కాలమున నచ్చటికి వచ్చియుం

చెను ఆతని యసహ్య తేజమునకు కుంతి కన్నులు మిరుమిట్లు గొలిపెను శుద్ధస్వరూపమున సూర్యుఁడు సశరీరుఁడై మూర్తి మంతుఁడగుటను గాంచి చకితచిత్తయై కుంతి యిట్లనెను:- "స్వామీ! బాల చాంచల్య వశమున మంత్రమును పరీక్షించు నుత్సాహముతో నేను మిమ్మాహ్వానించితిని. నేను మీకు నివేదించునదేదియును లేదు. నాచాపల్యమును మీరు లక్ష్య పెట్టకుఁడు. ఈయపరాధమునకు నన్ను క్షమింపుఁడు. నేనకార ణముగ మీకు కష్టమును గలిగించితిని, దీనివలన మీరునాపైఁ గోపపడక తమ యిచ్ఛవచ్చినట్లు దయచేయుఁడు."

సూర్యదేవుఁడిట్లనెను:- "దేవీ! ఈ మంత్రముయొక్క ప్రభావనేమనఁగా నేదేవతను నీవాహ్వానించితివో, ఆతఁడు వచ్చి నీకు గర్భాదాన సంస్కార మొనర్పఁగలఁడు నేను నీ యందు గర్భస్థాపన మొనర్చుటకే వచ్చితిని."

చెవులరెంటిపైఁ జేతులు నిడుకొని ఆశ్చర్య. భ్రమ, భయ. లజ్జా, దీనతాస్వరముఁ గుంతీదేవి యిట్లనెను:- "జగత్పతీ! కర్మసాక్షీ! మీరు ప్రాణిమాత్రులకు ధర్మసాక్షు లై యుండియును నెట్టియధర్మవిషయమును బలుకుచున్నారు. స్వామీ! నేను కన్యకను. కన్యకకు గర్భస్థాపన మెట్లు కాఁగలదు?"

సూర్యదేవుఁడిట్లనెను:— "దేవీ! నాదర్శన మమోఘ మైనది. అది యెన్నఁడును వ్యర్థము కాదు, సుందరీ! నీవు చింతింప వలదు. నేను గర్భస్థాపన మొనర్చక తిరిగి పోను. దీనిలో నాకును, దుర్వాసమహాముని విద్యకును నవమానమును నని ష్టమును గాఁగలదు. కావున నేను నీయందు గర్భస్థాపనమొన ర్చితీరెదను. కాని నాప్రభావముచే నీకు కన్యాత్వము చెడకుం డును గాక! పుత్రుఁడు పుట్టినను నీవు కన్యకగనే యుండెదవు. నీయోని దూషితము కాదు."

కన్యయగు కుంతి వివశయయ్యెను. ఇంతటి గొప్ప దేవు నిం జూచి యామె యేమియును మాటాడఁజాలక పోయెను, అతనికి తనయందు గొప్ప క్రోధము వచ్చుచుండెను. లజ్జా, గ్లాని, సంకోచకారణమున నామె తనశరీరమందే ముడుచుకొనియుం డెను. సూర్యదేవుఁడామె నాభిని స్పర్శించి, గర్భాధాన సంస్కారమును గావించెను. తేజస్వియును, నమోఘమునగు దన యమోఘవీర్యమును స్థాపించి సూర్యదేవుఁడు తనలోక మునకుఁబోయెను. కుంతీదేవి వెంటనే పరమ తేజస్వియును, నత్యంత సుందరుఁడును గవచకుండల ధారణ మొనర్చి ద్వితీయ సూర్యునివలెఁ బరమ ప్రభావంతుఁడైన నొక పుత్రునిఁ గనెను. పుత్రుని ముఖము చూచినంతవఱకు ఆమెకు గ్లాని, దుఃఖము, ఘృణ, ఆత్మనిర్వేదము వీనిమూలమున సంకోచ ముండెను. ఇప్పుడు పుత్రుని ముఖమును జూచినప్పటికి ఆమెకు మాతృ

ప్రేమ ముప్పొంగెను. మాటిమాటికిని పిల్లవాని ముఖమును ముద్దుపెట్టుకొనుచుండెను. వానినిఁ గౌఁగిలించుకొనుచుండెను. స్తనములలోనికి చేఁపువచ్చెను. వానికి పాలు కుడిపెను.

రాజ మహలులో నత్యంతయేకాంత స్థానమున నా కుంతీదేవి పుత్రునిఁ బ్రసవించెను. ఆవిశాల భవనమందున్నది. ఆమెయును, వృద్ధురాలగు నామె దాసియును. రాత్రి సమయమునఁ గుంతి యా సూర్యసుతునిఁ గనెను. ఆమె మనస్సున ననేక భావములుప్పొంగుచుండెను. ఒక్కొక్కప్పుడిట్లనుకొనుచుండును:— "ఈపిల్లవానినిఁ దీసికొని నన్నెఱుఁగకుండు నట్టిదైన దూరదేశమునకుఁ బోయెదను. అచ్చట భిక్షమెత్తుకొని పొట్టబోసికొందును. ఈపిల్లవాని నెట్లైన బ్రదికించుకొందును. లేదా యెవరికైన సేవచేయుదును." మరల నిట్లనుకొనును:—"నేనెన్నడును భవనములను దాటి బయటకుబోలేదు. ప్రాతఃకాలముఁ దండ్రి నలువైపులకును దూతలనుబంపును. నన్నుఁబట్టుకొందురు. వారికీసంగతి తెలిసినదా ప్రాణము పోవలసినదే. ఏమి చేయుదును? ఎచ్చటికిఁ బోవుదును? అయ్యో! రాజపుత్రినయ్యు నాకు నేఁటెట్టి క్లేశము సంభవించినది!" ఇట్లాలోచించుకొని కుంతీదేవి యేడ్వనారంభించెను. మరలఁబిల్లవాని ముఖముఁజూచి ముద్దుపెట్టుకొనును. వీఁడెంతటి సుందర శిశువు. తన తండ్రివంటివాఁడే. ప్రపంచము చాల నిర్దయ

మైనది వీఁడు జగత్పతియగు సూర్యదేవుని పుత్త్రుఁడని యెవరు విశ్వసించెదరు? ఇప్పుడు నేనీ పిల్లవానియందు మోహమును విడువవలసినదే. ఈతఁడు జగత్పతి పుత్త్రుఁడు. తనయదృష్టమునను, దన ప్రారబ్ధవశమునను నెచ్చటనున్నను సుఖముగనుండఁగలఁడు.' ఈవిచారధారలందు మాతృత్వము తగ్గఁజొచ్చెను.

వర్షర్తువు. నిశీథపువేళ. నలువైపులను నిశ్శబ్దముగ నుండెను. చిన్న చిన్న చినుకులు పడుచుండెను. మేఘములు క్రమ్మియుండెను. మెఱపులు మెఱయుచుండెను, మధ్యమధ్య మేఘములుఱుముచుండెను. దాసి యిదివఱకే ఒకచక్కని పెట్టె నేర్పఱచియుండెను. ఆపెట్టెయొక్క పనితనమెట్లున్నదనఁగా, దానినెంతటి జలములో ముంచినను నది మునుఁగదు దానిలోనికి గాలిపోవు మార్గముకూడా కలదు. దానిలో మెత్తని పరుపులు పరుపఁబడియుండెను. చాలదిండ్లు కలవు ఆటవస్తువులు గలవు. దాసి వానికిఁ గుంగుమబొట్టును బెట్టెను. నూలుతో వానినిఁజుట్టెను. పసుపు, గరిక, పోకలు. అక్షతలు, దధ్యామంగళ ద్రవ్యము లందుండెను. వానినెత్తుకొని దాది రాజకుమారితో నిట్లనెను:- 'అమ్మాయీ! వెళ్లుదమువద భయపడకుము ''

చాల కష్టముతోఁ దనహృదయములోని ముక్కను గట్టిగాఁగౌఁగిలించుకొని, నల్లనిచీరను గట్టుకొని, నల్లనిదుప్పటినిఁ గప్పుకొని, యేడ్చుచు గుంతీదేవి వృద్ధదాసి వెనువెంట

మెదలక మెదలసాధ్యకుండా పోయెను. ప్రపంచమంతయును ప్రగాఢనిద్రయందు నిద్రించుచుండెను. కేవలమిద్దరే మేల్కొని యుండిరి. ఒక్కతె కుంతి, రెండవది వృద్ధదాసి. కుంతిపుత్రుఁడు తల్లి చంకలో నామెను గట్టిగాఁబట్టుకొని కునుకుచుండెను. భవనములకు దూరముగ నొక వర్షాకాలపువాగు కలదు. నేఁడది మిక్కిలి వేగముతోఁ బ్రవహించుచుండెను. అది చర్మణావతీ (చంబల్) ఉపనది. కుంతి తన దాసితో నానదీ తటమునకుఁ జేరుకొనెను. నదీవేగమును గాంచఁగనే ఆమె హృదయము బ్రద్దలు కాసాగెను. ఆమె యేడ్చుచు నేడ్చుచు మిక్కిలి కష్టముతోఁ బిల్లవానికిఁదన స్తనములలోని పాలను ద్రావించి, విలవిల నేడ్చుచు నిట్లనెను:- "వత్సా! నీవింతటి గొప్ప దేవతకుఁ బుత్రుఁడవయ్యును నొక రాక్షసీగర్భమున నేల జన్మించితివి? అయ్యో! తన ప్రాణముల కంటెఁబ్రియమగు నీహృదయకలికను నేహృదయహీన అగాధజలమందు నిరాధారముగ విడువఁగలదు? వత్సా! పొమ్ము ఏభాగ్యవతి గర్భమునైననిఁవుము. నిన్నుఁ బుత్రునిఁగా భావించి పెంచుకొను నాతల్లి ధన్యతనొందఁగలదు. నాముద్దుబిడ్డా! సమస్త ప్రాణులకును బ్రహ్మ మొనర్చు నీతండ్రియగు సూర్యుఁడు నిన్ను సర్వత్రా రక్షించుచుండుఁ గాక! నేను నిన్ను వరుణదేవుని హస్తములకు నప్పగించుచున్నాను, శాశ్వతముగ నప్పగించుచున్నాను. జీవితములో నీవు మరల నన్నుఁ గలిసికొందువో లేదో భగవంతునకుఁ

"తెలియనలయును" ఇట్లు పలుకుచు, నేడ్చుచుఁ దల్లి యా పెట్టెలోఁ బిల్లవానిని నిద్రఁబుచ్చి నదీప్రవాహమున విడిచెను కుంతీశోకాశ్రువులను దన జలములందు గలిపికొనుచు నాపవిత్ర పేటికను నాట్యమాడించుచుఁ దీసికొనిపోవుచుండెను ఆపెట్టె కనఁబడునంతవఱకు తల్లి యేడ్చుచునట్లే నిలుచుండెను. అది కన్నులకు కనఁబడక పోఁగానే ఆమె తెగిన లతవలె మూర్ఛితయై క్రిందఁబడెను. వృద్ధదాసి తన కంపిత వాక్యములతో నామెను లేవఁదీసి, ధైర్యధారణము కావింపఁజేసి. మాటిమాటికి నోదార్చుచు నిట్లనెను:— "అమ్మా! ఇప్పుడు శోకించినఁ బ్రయోజనములేదు. నీపుత్రుఁడు సామాన్యుఁడు కాఁడు. వాని ప్రారబ్ధమే వానిని సదా రక్షింపఁగలదు." ఈ విధముగ నోదార్చి దాది కుంతిని రాజభవనమునకుఁ గొనిపోయెను. ఈఘటనము నెవరు నెఱుఁగరు.

కుంతీ పుత్రునిఁ బరుండఁబెట్టిన పెట్టె అశ్వాయను చిన్న నదిలో వదలఁబడెను ఆనుఁజూడ కొట్టుకొని పోవుచుఁ జర్మణ్వతీయను నదిలోనికి వచ్చెను. అశ్వానది ఆపెట్టెను చర్మణ్వతీ నదికి నప్పగించెను ఇప్పుడు చర్మణ్వతి దానినిఁ దీసికొనిపోవుచుండెను. చర్మణ్వతీనది (ఇటావా సమీపమున) శ్రీయమునా నదిలోఁ గలియుచున్నది అందువలన నది యమునానదికి సమర్పించెను ఇప్పుడా బాలకుఁడు పెట్టెలోఁ బరుండి యమునా నదిలోఁ గొట్టుకొని పోవుచుండెను. యమున తీర్థరాజమగు

ప్రయాగకు వచ్చి గంగలోఁగలిసెను. కావున యమున ఆపె
ట్టెను గంగకు సమర్పించెను. గంగ వానిని దీసికొనిపోయి అంగ
దేశపు రాజధానియగు చంపాపురి (చంపారన్) సమీపమున
నకుఁ గొనిపోయెను. అచ్చట సూతరాజగు నధిరథుఁడు స్నాన
మొనర్చుచుండెను ఆతఁడు పుత్రహీనుఁడు. ఆతఁడు పల్లె
వాండ్రచే నా మంజూషను జలములనుండి బయటకుఁ దీయిం
చెను. దానిలో నత్యంత సుందరుఁడగు శిశువును గాంచఁగనే
ఆతని హర్షమునకు మేరలేకుండెను. వాని నాతఁడప్పటినుండి
తన పుత్రునిఁగా భావించుచు వానిని దన పత్నియగు రాధ
కొసంగెను. రాధయొక్క రిక్త గర్భము నిండిపోయెను. కర్ణుఁడు
కౌంతేయుఁడు కాక రాధేయుఁడయ్యెను. భాగ్యము యొక్క
విడంబనమును గాంచుఁడు దేవపుత్రుఁడయ్యును భాగ్యవశ
మున సూతపుత్రుఁడనఁబడెను. ఈకారణముననే అడుగడుగు
నకును నవమానము జరుగుచుండెను ఇంతటి బలవంతుఁడును,
శూరవీరుఁడును, దాతయు, తేజస్వియు, తపస్వియునై యుండి
యును భాగ్యవిధాతనికిఁ బ్రతికూలముగనుండెను. ఈతఁడు భగ
వానునకు మేనత్త కుమారుఁడు. అర్జునునితల్లి గర్భమునుండియే
యుదయించినాఁడు. భాగ్యవిపరీతముచే వీరిద్దరును నాతనికి
వ్యతిరేకులైరి. ఇద్దరును యుద్ధమందాతని నన్యాయముగఁ
జంపిరి. భగవానుఁ డన్యాయ మొనర్చెఁడుగదా, ఆతని నన్యా
యముగ నేలఁ జంపినాఁడు - ఇది వేఱుకథ. అవతారమును

గ్రహించి ఆతఁడు సమస్తమును చేయఁగలఁడు. ఆటలో దెబ్బలాటలు, తిట్లాటలు మొదలగున వన్నియును జరుగును. ఇది వేఱువిషయము. పాత్రముల మనస్సులలో నాటకము లేవియును బడవు. ఆట విషయములలో సత్యత్వముండదు. నాటకము సమాప్తము కాఁగానే ఆవిషయములన్నియును సమాప్తము కాఁగలవు.

సూతుఁడిట్లనెను:— "మునులారా! నేను దాటితప్పితిని, నేను మీకు భగవానుని మేనత్తల వంశములనుగూర్చి చెప్పుచున్నాను గాదా? నేను వసుదేవుని అయిదుగురు తోఁబుట్టువులనుగూర్చి చెప్పుచున్నాను. వారందఱలోఁ బెద్దది పృథ. ఆమెనే ఆమె తండ్రియగు శూరుఁడు తన పెత్తల్లి కుమారుఁడగు కుంతిభోజునకొసంగెను. ఆమెకు కన్యావస్థలో సూర్యసుతుఁడగు కర్ణుఁడుదయించినాఁడు. ఆమెను బరీక్షిన్మహారాజుయొక్క ముత్తాతయగు రాజరాజేశ్వర పాండు మహీపతికిచ్చి వివాహమొనర్చిరి. ఆమె ఉదరమునుండి యుధిష్ఠిర, భీమార్జునులుదయించిరి. ఇప్పుడు మీకు పృథ చెల్లెండ్రి వంశములను గూర్చికూడ అత్యంత సంక్షేపముగ వినుఁడు."

పృథయొక్క చెల్లెలు శ్రుతదేవ కరూశ నరేశుఁడగు వృద్ధశర్మను బెండ్లాడెను. ఆమెపుత్రుఁడు దంతవక్త్రుఁడు. ఈతఁడు పూర్వజన్మమున దితిపుత్రుఁడగు హిరణ్యాక్షుఁడు. ఇప్పుడా

తఁడు భగవానునకు మేనత్త కుమారుఁడై పుట్టెను. కాని, భగవానునకు స్వపరభేదములేదు. ఆతనిని మేనత్త కుమారుఁడని వదలలేదు. వానిఁజంపి మరల వైకుంఠమునకుఁ బంపెను.

భగవానుని మూఁడవ మేనత్త శ్రుతకీర్తి వివాహము కైకయనరేశుఁడగు ధృష్టకేతువుతో నయ్యెను. ఈమెకైదుగురు పుత్రులుదయించిరి. వారిలో సంతర్దనుఁడందఱకంటెఁ బెద్దవాఁడు. వీరందఱును కైకయ రాజకుమారులని పిలువఁబడిరి.

నాల్గవ మేనత్త రాజాధిదేవి వివాహము అవంతి నరేశుఁడగు జయసేనునితో నయ్యెను. ఆమెకు విందాను విందులను నిద్దరు పుత్రులుదయించిరి. వీరు మహాభారతములోనికి వచ్చిరి. ఈమె కొక్కకుమార్తెయును గలదు. ఆమె పేరు మిత్రవింద. భగవానుఁడామెను బెండ్లాడెను ద్వారకానగరమునకుఁ బోయి యాతఁడు దాక్షిణాత్యపద్ధతి ననుసరించెను. అందుకనియే మేనత్త కుమార్తెను తన భార్యగాఁ జేసికొనినాఁడు.

భగవానుని అయిదవ అత్త శ్రుతశ్రవ చేదిదేశపు రాజగు దమఘోషుని వివాహమాడెను ఆతనికి శిశుపాలుఁడను పుత్రుఁడుదయించెను ఈతఁడే పూర్వజన్మమున హిరణ్యకశిపుఁడు. ఈతఁడును నిప్పుడు మేనత్త కుమారుఁడయ్యెను. భగవానుఁడీతనికిఁగాఁబోవు పిల్లను బలవంతముగహరించి తనకు

భార్యగాఁ జేసికొనెను. ఈతని శిరస్సును ధర్మరాజు రాజసూయ యాగమునఁ దెగఁగొట్టెను. ఈ ప్రసంగము ముందు శ్రీకృష్ణ లీలాప్రసంగమున విస్తారముగ వర్ణింపఁబడును.

సూతుఁడిట్లనెను:— "మునులారా! నేను సంక్షేపముగ భగవానుని మేనత్తల వంశములను వర్ణించితిని. ఇఁక నిప్పుడు భగవంతుని పినతల్లి పెత్తల్లి బిడ్డలను గూర్చి వినుఁడు."



# శౌరసుతుల సంతతి

(౨౧౦)

శ్లో॥ యదా యదేహ ధర్మస్య క్షయో వృద్ధిశ్చ పాప్మనః
తదా తు భగవానీశ ఆత్మానం సృజతే హరిః॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౪ అ. ౫౬ శ్లో॥

క॥ దుష్ట జన నిగ్రహంబును
శిష్ట జనానుగ్రహంబు సేయుటకొఱకై
యష్టమ గర్భమున గుణో
త్కృష్టుఁడు దేవకికి విష్ణుదేవుఁడు పుట్టెన్.

శ్రీమదాంధ్ర భాగవతము.

వనమాలియొక్క పిల్లనగ్రోవి యే వెదురు చేతఁ జేయఁబడినదో, ఆ వెదురు పొదలోని వెదుళ్లు మనవంశములోఁ బుట్టిన వంశము మురళియై భగవానుఁడగు వాసుదేవుని యధరసంబంధము కలిగియుండుటచేఁ దాము భాగ్యశాలుర మనుకొనుచుందురు జడములగు వెదుళ్లకే తమ వంశజులకు భగవత్సంబంధము కలిగినదని పులక, రోమాంచాది సాత్త్వికభావములు కలుగుచుండఁగా జడములుగాక, చైతన్యములై స్వయముగ శ్రీహరి సాక్షాత్తుగ నెవరివంశములో నుత్పన్నమైనాఁడో వారి

యోగానందమునుగూర్చి చెప్పవలసిన దేమున్నది? ఆకులమంత యును పావనమగును. ఆవంశీయులందఱును వందనీయులును కీర్తనీయులు నగుదురు.

సూతుఁడిట్లనెను – "మునులారా! నేను మీకొక కథను జెప్పెదను ఒక పండితుఁడు కలఁడు. అతనికొక యమాయకపు కుమార్తె కలదు. తండ్రి ఆమెకు చాలయుపదేశములిచ్చుచుండెడివాఁడు. భగవత్సేవకు సంబంధించిన యుపదేశములను జాల శ్రద్ధతో వినుచుండెడిది; సాంసారిక విషయములను బెడచెవినిఁ బెట్టునది పండితుఁడామె వివాహము నొక పిల్లవానికిచ్చిచేసెను వీడ్కోలు సమయమున నాయమాయకపు పిల్ల తండ్రి దగ్గఱకువచ్చి కూర్చుండెను. తండ్రి ఆమెకిట్లుపదేశించెను:– "అమ్మా! పతిని పరమేశ్వరునిఁగ భావించి అతనిని బూజింపవలయును. అత్తమామల నాదరింపవలయును ఆడుబిడ్డలతోడను, తోడికోడండ్రతోడను, స్నేహముగ నుండవలయును. మఱఁదులకును బావలకును దన పతికిఁ బెట్టినట్లు పెట్టవలయును గాని పంక్తిభేదము చేయరాదు. పనులు చేయని మఱఁదినెన్నఁడును గటిన వచనములు పలుకరాదు. అత్త, ఆడుబిడ్డల మాటలను ధైర్యముతో వినవలెను. పెద్దవారు వచ్చినప్పుడు వారినిఁగాంచి తప్పుకొనవలయును. ఈవిధముగ ననేక విషయముల నాతఁడు చెప్పెను చివరకాతఁడిట్లడిగెను :– "అమ్మా! నీ బుద్ధిలో నేవిషయమైనను నిలిచినదమ్మా"

ఆపిల్ల సరళముగ నిట్లనెను:- "అవును. తండ్రీ! నిలిచియున్నది"

తండ్రి యుల్లాసముతో నిట్లడిగెను:- "ఏ విషయ మమ్మా?"

ఆపిల్ల యిట్లనెను:- "ఇదిగో తండ్రీ! నీవు చెప్పుటప్రారంభించినప్పటినుండి యీ చీమలపుట్టలోనుండి ఒకలక్ష ముప్పది రెండువేల అయిదువందల యిరువదైదు చీమలు వచ్చినవి"

తండ్రి యీవిషయమును విని నెత్తి బాదుకొని:- 'అయ్యో! నాయుపదేశమును నీవు విన్నదింతయేనా? నేను చెప్పుమాటలమీఁద ధ్యానముంచక యీమె చీమలను లెక్కపెట్టుచుండినది. అట్లేస్వామీ! నాకును నట్లే తోఁచు చున్నది. నేను భక్తులయొక్కయు, భగవంతునియొక్కయు నాఖ్యానములను జెప్పితినా మీరు శ్రద్ధతో ధ్యానపూర్వకముగ వినుచుందురు; కాని నేను వంశావళినిఁ జెప్పునపుడు మీరన్యమనస్కులరై వినుచుందురు మాలను త్రిప్పుచుందురు.'

శౌనకుఁడిట్లనెను.- "సూతా! దీనిని నీవెట్లనుచున్నావు? మేము మీకథను మిక్కిలి శ్రద్ధగా వినుచున్నాము"

అంత సూతుఁడిట్లనెను:- "మంచిది స్వామీ! మీరకథను శ్రద్ధగా వినుచుండినఁజెప్పుడు భగవానునకు మేనత్తలెందఱు? వారి పేర్లేమి?"

ఇట్లని శౌనకుఁడు నిట్లనెను:– సూతా! మా ముఖ్యార్థ విషయమును వినుము. భగవంతుని మేనత్తల పేర్లు జ్ఞాపకమునకు వచ్చుటకై మేము వారిచ్చిన పాయసములను త్రావ లేదు. వారిపిండివంటలను, బూరె భక్ష్య పరమాన్నములను నెరుఁగఁ జేయలేదు మేము భగవాను నెఱుఁగుదుము, ఆతని తాత దేవకుని, ఉగ్రసేను నెఱుఁగుదుము. ఆతనితల్లి దేవకి నెఱుఁగుదము ఆతనిమామయగు కంసునిగూడ నెఱుఁగుదుము. ఆతని మేనత్తలు, అత్తలు, పినతల్లులు, పెత్తల్లులు వీరందఱి ప్రయోజన మేమున్నది? నీవు కథావాచకుఁడవు కావున నీ కందఱి పేర్లను జ్ఞాపకముంచుకొనుట అవసరము. కావున నీవు కథను జెప్పఁబోవుచుండుము. మేము వినుచుందుము. వేనిని మేము జ్ఞాపకముంచుకొన వలయునో వానిని జ్ఞాపకముంచుకొందుము."

అంత సూతుఁడిట్లనెను.– "స్వామీ! మీరు చెప్పినది సత్యము, కాని స్వామీ! మేమేదైనను గథను జెప్పవలసి యుండిన దానికి ముందుగా భూమిక నేర్పఱచు కొనవలయును దానికి గావలసిన సామగ్రినంతను నేర్పఱచు కొనవలసియున్నది. శిల్పియేదైన యంత్రమును దయారుచేసి కొనవలయు నని చిన్నవి పెద్దవియగు పనిముట్లను సిద్ధము చేసికొనవలయును. ఏసమయమున కే పనిముట్టు కావలసియుండునో కదా! ఒక్కొక్కప్పుడు కూర్చుకొన్న వానితోఁబని పడక పోవ

చ్చును. కావున శ్రీకృష్ణ చరిత్రమునకు నేను సామగ్రినంతయును ప్రోవుచేసికొనుచున్నాను. అత్యంతసంతోషముగ భగవానుని పినతండ్రుల యొక్కయు పినతల్లుల యొక్కయు వృత్తాంతమును జెప్పినమీఁదట భగవచ్చరిత్రము నారంభించెదను.”

శౌనకుఁడిట్లనెను:- “మంచిది సూతా! భగవానుని తొమ్మిదిమంది పినతండ్రుల వంశముల నొకేశ్వాసలోఁ జెప్పివేయవలయును.”

సూతుఁడిట్లనెను:- “వినుఁడు, మహారాజా! చెత్తను జెప్పుచున్నాఁడని మరల పలుకకుఁడు. దేవభాగుఁడొకఁడు, రెండవవాఁడు దేవశ్రవుఁడు, మూఁడవవాఁడానకుఁడు, నాల్గవవాఁడు సంజయుఁడు, ఐదవవాఁడు శ్యామకుఁడు, ఆఱవవాఁడు కంకుఁడు. ఏడవవాఁడు శమీకుఁడు, ఎనిమిదవవాఁడు వత్సకుఁడు, తొమ్మిదవవాఁడు వృకుఁడు. ఈ తొమ్మిదిమందియును భగవానుని పినతండ్రులు. కంసా, కంసవతీ, కంకా, శూరభూ, రాష్ట్రపాలికా అను స్త్రీలైదుగురును భగవానుని పినతల్లులు. వసుదేవుఁడిట్లనుకొనెను:- ఇప్పుడిచ్చుటవలె క్రొత్త అత్తవారింట్ల నేర్పఱచుకొందును. తన సోదరుల వివాహముకూడ తన అత్తవారింటనే అయినచో బాగుండునని, తన యైదుగురు మఱదండ్రను తన అయిదుగురు సోదరులకిప్పించి పెండ్లిచేసెను.

ఇంకను నలుగురు మిగిలిరి వారి నలుగురిని కలిపి ఒకయింటివారి నొసఁగెను. అందువలన భగవానున కైదుగురు పినతండ్రులు అయిదుగురు పినతల్లులుకలరు. పెద్దపినతల్లి కంసయొక్క వివాహము పెద్దపినతండ్రియగు దేవభాగునితో జరిగెను వారిద్దరికిని భగవానునకుఁ జిత్రకేతు బృహద్బలులను యిద్దరు పినతండ్రి సోదరులుండిరి. కంకవతియను పినతల్లి వివాహము, దేవశ్రవుఁడను చినతండ్రితోనయ్యెను ఆతనికి సువీరుఁడు, ఇషుమంతుఁడను యిద్దరు పుత్రులుదయించిరి. ఆనకుఁడను చినతండ్రికి కంకయనునామె పత్నియయ్యెను వారిగర్భమునుండి సత్యజిత్, పురుజిత్తులనువారు జన్మించిరి సృంజయుఁడను పినతండ్రికి రాష్ట్రపాలిక భార్యయయ్యెను. వారికి వృష, దుర్మషణాది చాలమంది పుత్రులుదయించిరి శ్యామకుఁడను పినతండ్రి శూరభూమి యనునామె గర్భమునుండి హరికేశుఁడు, హిరణ్యాక్షుఁడను యిద్దరు పుత్రులుత్పన్నమైరి. ఇప్పటికి పిన్నతల్లులైపోయినారు. ఇంక నల్గురు పి న త ం డ్రు లు మిగిలిరి. వారిలో వత్సకుఁడను చినతండ్రి ఒక మిశ్రకేశియను నప్సరసను వివాహమాడెను. ఆమెవలన వృకాది పుత్రులనేకులుదయించిరి. వృకునకును దుర్వాక్షియను నప్సరస పత్నిగానుండెను. ఆమెవలనఁ దక్ష, పుష్కల, శాలాది చాలమంది పుత్రులుదయించిరి. శమీకుఁడను చినతండ్రికి సుదామినియను రాణి కలదు, ఆమెవలన సుమిత్ర, అర్జునపాలాది పుత్రులనేకులుద

యించిరి. కంకుఁడను పినతండ్రియొక్క భార్యపేరు కర్ణిక. ఆమె వలన ఋతధాముఁడు జయుఁడను నిద్దరు పుత్రులుదయించిరి. నేనిప్పుడత్యంత సంతోషముగ వసుదేవుని తమ్మునివంశములను వర్ణించితిని. ఇప్పుడు మీరు వసుదేవుని వంశమును గూడ వినుఁడు."

శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఈవంశవిస్తార మేమైనను సమాప్తమగునా లేక అట్లే చెప్పుకొనుచుఁ బోయెదవా? మహాభాగా! ఇప్పటికి చాలఅయిపోయినది, మాకు శ్రీకృష్ణ చరిత్రను వినిపింపుము."

సూతుఁడిట్లనెను:- "ఇఁకనైనది స్వామీ! అఖరైనది. ఇంకఁ గొంచెముగఁ గలదు. ఇప్పుడు మీరే యాలోచించుఁడు భగవానుని కొఱకెన్ని వంశములను వర్ణింపవలసి వచ్చినదో. భగవానుని సోదరుల పేర్లను జెప్పకుండినచో సముచితము కాఁగలదు. చాలగలేవు. వసుదేవునకు బదముగ్గురుకదా భార్యలు. పౌరవి, రోహిణి, భద్రామదిరా, రోచనా, ఇలా, అనువారలాఱుగురు. ధృతదేవ, శాంతిదేవ, ఉపదేవ, శ్రీదేవ. దేవరక్షిత, సహదేవ, దేవకి, ఈయేడుగురును దేవకుని పుత్రికలు. ఈవిధముగ వీరు పదముగ్గురేరి. వీరిలో రోహిణీ గర్భమునుండి బలదేవుఁడు, గదుఁడు, సారణుఁడు, దుర్మదుఁడు, విపులుఁడు, ధ్రువుఁడు, కృత మొదలగు వారు చాలమంది పుత్రులుపుట్టిరి

పౌరవివలన సుభద్ర, భద్రవాహ దుర్మదుఁడు, భద్ర, భూతాదులు పండ్రెండుమంది పుత్రులుపుట్టిరి. మదిరకు నందుఁడు, ఉపనందుఁడు, కృతకుఁడు. శూరాది పుత్రులుదయించిరి. కౌశల్యయను కేశినామముగల కోశలదేశ రాజకుమారి భద్రకు కేశియనువాఁడొక్కఁడే కులకీర్తి నుజ్జ్వలము కావించువాఁడుదయించెను. రోచనకు హస్త హేమాంగదాది పుత్రులు చాలమంది పుట్టిరి. ఇల, ఉరు, వల్కలాది వీరయాదవులను గనెను ఇప్పటికాఱుగురు భార్యల వంశములు వచ్చిచేసినవి. ఇప్పుడు వసుదేవుని పెండ్లాడిన దేవకుని యేడ్గురుపుత్రికల వంశములనుగూర్చి వినుఁడు.''

అందఱికంటెను పెద్దదగు ధృతదేవ గర్భము నుండివసుదేవుఁడు మహాతేజస్వియును శూరవీరుఁడును, బలియునగు విదృష్టయను పుత్రినిఁగనెను శాంతిదేవకు శ్రమ, ప్రతిశ్రుతులను నిద్దరు పుత్రులుదయించిరి. ఉపదేవకు కల్ప, వర్షాదులు పదిమంది క్షత్రియ రాజులుద్భవించిరి. శ్రీదేవకు వసు, హంస, సుతశాదులాఱుగురు పుత్రులుదయించిరి. దేవరక్షిత తొమ్మిదిమంది పుత్రులనుగనెను. వారిలో గదుఁడు ముఖ్యుఁడు. సహదేవ యెనిమిదిమంది పుత్రులనుగనెను. వారష్టవసువులు పుత్రరూపమున నుదయించిరా యనునట్లుండెను. వారిలోఁ బుప, విశ్రుతులను నిద్దఱును ముఖ్యు

ఇప్పుడంతకంటెఁ జిన్న భార్య దేవకియందు వసుదేవుఁడు ఎనిమిదిమంది పుత్రులను, ఒక పుత్రికనుగనెను. పుత్రిక అందఱికంటెఁజిన్నది ఆమె పేరు సుభద్రాదేవి. కీర్తిమంతుఁడు సుషేణుఁడు, భద్రసేనుఁడు, ఋజువు, సమ్మర్దనుఁడు, భద్రి, శేషావతారుఁడగు సంకర్షణుఁడు (బలరాముఁడు) వీరేడుగురును వసుదేవుని పుత్రులు.

శౌనకుఁడిట్లనెను:- "సూతా! వసుదేవుని యెనిమిదవ కుమారుఁడెవరు?"

సవ్విసూతుఁడిట్లనెను:- "అయ్యా స్వామీ! ఈగాధ యంతయును దేవకియొక్క యీయెనిమిదవ కుమారుని కొఱకే చేయఁబడినది. ఈదేవకీదేవియొక్క యెనిమిదవ కుమారుఁడు సాక్షాత్తుగఁ బరాత్పరుఁడగు వాసుదేవ భగవానుఁడు. ఈతని జన్మము శ్రావణబహుళ అష్టమి జన్మాష్టమునాఁడు జరిగినది. అజ, అచ్యుత, అవ్యక్త, అనాది, అచింత్యుఁడగు శ్రీహరి శ్రావణ బహుళాష్టమీ దినమున నర్థరాత్రి యందవతరించినాఁడు. ఆతని యవతారకథను నేనుముందు వర్ణింపఁగలను. మీరందఱును దత్తచిత్తులరై శ్రవణ మొనర్పుఁడు."

# శ్రీకృష్ణరూప - సుధకుమప్పు

(౭౧౧)

శ్లో॥ యస్యాననం మకరకుండల చారుకర్ణ
భ్రాజత్కపోల సుభగం సవిలాస హాసమ్
నిత్యోత్సవం న తతృపుర్దృశిభిః పిబంత్యో
నార్యో నరాశ్చ ముదితాః కుపితా నిమేశ్చ॥

శ్రీభాగ. ౯ స్కం. ౨౪ అ. ౬౫ శ్లో॥

చ॥ నగుమొగమున్, సుమధ్యమును,
నల్లని దేహము, లచ్చిగాటప
ట్టగునురమున్, మహాభుజము,
లంచిత కుండల కర్ణముల్ మదే
భగతియు, నీలవేణియు గృపార దృష్టియుఁ గల్గువెన్నుఁడి
మ్ముగఁబొడసూపుఁగాకఁగను
మూసినయప్పుడు విచ్చినప్పుడున్.

శ్రీమదాంధ్ర భాగవతము,

భగవానుని అవతారములన్నియును సుందరములే. అతనిచేష్టలన్నియును సుందరములే. అతఁడేరూపము ధరించినను సుందరమే. అతఁడు ధరించిన వస్త్రాభూషణములును

నాతఁ డంగసౌందర్యములును సౌందర్యాతి సుందరము లైనవి. భగవానుఁడు దేవతా, ఋషి మనుష్య, తిర్యక్-పశు పక్షి, జలచర, నభచర, భూచరాది సమస్త యోనులం దవతరించెను అందఱును నాతని రూపమునుగాంచి ముగ్ధులై మమత్వము నుంచిరి: కాని యీకృష్ణావతార మం దాతఁడు సౌందర్యపరాకాష్ఠ నందుకొనెను ఇట్టి సుందర స్వరూపమిదివఱకెన్నఁడును భూమిమీఁదకు రాలేదు అతఁడు తప్ప యింకెవరు నట్టిరూపమును బ్రకట మొనర్పఁజాలరు. స్త్రీపురుష, జంగమ, చరాచరముల విషయమేల? అతఁడు స్వయముగ దనరూపమునుగాంచి ఆత్మవిస్మృతిని జెందినాఁడు. అతఁడు తనరూపమును నద్దములోఁ జూచుకొని యిట్లనుకొనును:- ఓహో! ఇంతసౌందర్యము! నేను నిజముగ నింతసుందరముగ నున్నానా? చూడఁగా జూడఁగా నారూపము క్షణక్షణమును నూతన మగుచుండును. క్షణక్షణమాతఁడు దానిని మఱియు విస్ఫారితనేత్రములతోఁ గాంచును ఈసౌందర్య మెట్లున్నది? ఈమాధుర్య మెచ్చటినుండి వచ్చినది? అతఁడే తన రూపమును జూచుకొని విముగ్ధుడైన నిఁక మిగిలినవారిసంగతి చెప్పవలసినదేమున్నది? ఆయన రూపము నెవరు వర్ణింపఁగలరు ఆసౌందర్యమును గూర్చి సాధికారముగ నెవరు చెప్పఁగలరు మనమందఱము దాని ఛాయనుమాత్రమే చెప్పుచున్నాము.

సూతుఁడిట్లనెను:- "మునులారా! దేవకీదేవి అష్టమ గర్భమందు స్వయముగ నారాయణుఁడు బలరామ సహితుఁడై ప్రాదుర్భూతుఁడయ్యెను. ఆయనయే శ్రీకృష్ణుఁడు. పరిపూర్ణావతారము. సకల కళలతో ఆవిర్భూతుఁడైనాఁడు."

శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఈకోలాహల ఘోరమగు జగత్తునందు ఈసకలజీవరాశి పుట్టుచు, మరణించుచు, మాయాధర్మముగల మర్త్యలోకమునకువచ్చి భగవానుఁ డవతరింపనేల?"

సూతుఁడిట్లనెను:- "స్వామీ! భగవంతునకు ధర్మము మిక్కిలి ప్రియము. అతఁడాతనికి హృదయజ పుత్రుఁడు. అధర్మముకూడ అతని వీపునకుఁబుట్టిన పుత్రుఁడైనను నాతని నాతఁడెక్కువగ నాదరింపఁడు. భూమిపై పాపమెప్పుడభ్యుదయమును జెందునో, ధర్మము ప్రపంచమందెప్పుడు క్షయించునో అప్పుడు సర్వేశ్వరుఁడును సర్వాత్మయగు శ్రీహరి అనేక రూపములను ధరించి అవతరించును."

శౌనకుఁడిట్లనెను:- "సూతా! సాధు పరిత్రాణమును, దుష్కృత వినాశమును భగవదవతారమున కేకైక కారణమా?"

సూతుఁడు నవ్వియిట్లనెను:- "కాదుస్వామీ! ఆతని అవతారమునకు యథార్థకారణము నెవరు చెప్పఁగలరు? దుష్ట వినాశనము, శిష్టపరిపాలనము ఆతని సంకల్ప మాత్రముననే జరుగఁగలదు. జీవులయొక్క ఉత్పత్తి, స్థితినాశనములాతని

మాయావిలాస కార్యములు. ఎవనియొక్క అహేతుకానుగ్రహముచే యీజనన మరణాదులు పూర్తిగా నివృత్తియగునో ఆత్మస్వరూపమును సుఖస్వరూప ప్రాప్తియునగునో అట్టివాని అవతారసంబంధమున ఇత్థంభూతమని చెప్పఁబూనుట దుస్సాహసమాత్రమును, అజ్ఞానమును, మూర్ఖతయును గాఁగలదు"

ఆప్రభుని అవతార విషయములోఁ గొంచెముగఁ జెప్పఁదలఁచితి. అతఁడు భక్తుల ననుగ్రహించుటకే భూమిపైనవతరించును. తనయొక్క అనుగతాశ్రితుల యందనుగ్రహించుటకు తప్ప వేఱునిశ్చితకారణము బుద్ధికి గోచరించుటలేదు. గోవు తనపొదుగునుండి పాలనొసంగుటకుఁ గారణము తన వత్సమునందుగల కృపయే. అది తన దూడమీఁదగల ప్రేమచేతనే పాలను బతుకును. చేపినయెడల నెవరైనఁ బిండుకొననిండు, త్రాగనిండు కొందఱు తమబలమును వృద్ధిపొందించుకొననిండు. తమయాత్మను దృప్తినిఁబొందించుకొననిండు, కొందఱు తమ పరాక్రమ వీర్యములను వృద్ధిపొందించు కొననిండు. గోవుయొక్క దృష్టిమాత్రము వత్సముమీఁదనే యుండును. తల్లి పాలపై ప్రధానమగు నధికారము వత్సమునకే.

కలియుగములోఁ బుట్టు జీవులత్యంత దీనులుగనుందురు. వారు దుఃఖితులుగను, శోకయుక్తులుగను నుందురు. ఎవరిని ధ్యానించినవారి దుఃఖములును, శోకములును దూరమగునో

యని యేభక్తవత్సలుఁడగు భగవానుని చింత. అతఁడిట్లనుకొనెను:- "అల్పమున సుఖము లేదు. క్షుద్రమున సుఖము లేదు. వినాశకరమగు వస్తువులలో రసము లేదు. ఏల నేనే యద్భుత రూపమును ధరించి యీ దుఃఖతక్లాంత జీవులమధ్య సంచరింపఁగూడదు? ఏల నేనే నాయపార సౌందర్య, మాధుర్య, లావణ్యములను జూపించి వీరిచే శాంతిసుఖ మనుభవము చేయింపఁగూడదు? నారూపమును ధ్యానించి అనంతకాలము నఖిల జీవులు సుఖశాంతుల ననుభవించెదరో వారి క్లేశములు, దుఃఖములు, శోకములు, సంతాపము, ఆధి వ్యాధులు- మొదలగు నవన్నియును నాత్యంతిక నాశము గాఁగలవు. నా యశోరూపామృతమును కర్ణపుటముల ద్వారా ప్రేమపూర్వకముగఁ బానమొనర్చుటచే ప్రాణులీ భవసాగరమును బరిశ్రమ మొనర్పకయే దాటఁగలరు" ఇట్లన్నియు నాలోచించుకొని యాత్మఁ డజ్ఞాన నివృత్తిఁ గావించుఁదన పరమ పవిత్ర సుయశమును ప్రపంచమునందు వ్యాపింపఁజేసెను. తనయొక్క త్రైలోక్య మోహనమూర్తిని పృథివియందు ప్రాదుర్భావముగావించెను ఏయనుపమరూపమును సాక్షాత్తుగ దర్శించుటచేతను లేక ధ్యానమందు దర్శించుటచేతను జీవుఁడు సమస్తాశుభములనుండియుఁ దత్కాలముననే బయటఁబడఁగలఁడు. అతని యశోరూపమగు పవిత్ర కీర్తిమం దవగాహనమొనర్చు సాధుజనులు, దానిని దమ కర్ణపుటములతోఁ బునఃపునః పానమొనర్చు ప్రేమికపురుషులు

మోక్ష ప్రతిబంధకములగు కర్మవాసనను దత్కాలముననే ధ్వంసింపజేసి సంసారబంధమునుండి శాశ్వతముగ విడిపడుదురు. మాటిమాటికిని ధ్యానము చేయలేనివారును ఒక్కసారి శ్రీహరి యశోమృతమును శ్రోత్రరూపమగు నంజలితో నాచమనము మాత్ర మొనర్చినచోఁ గల్యాణము కలుగును.

ఈ శ్రీకృష్ణావతారమందు భగవానుఁడు గొప్ప గొప్ప చరితమధుర త్రైలోక్యపావనములగునట్టియు హృదయమునకును నింద్రియములకును సుఖమొసంగునట్టియు క్రీడలనొనర్చినాఁడు. అవి ముక్తులకును, ముముక్షువులకును, నిత్యులకును, బద్ధజీవులకును నానందము నొసంగునవై యున్నవి. జ్ఞానులకును, వీరులకును, ఇతరులగు సాంసారిక విషయాసక్తులకును నాలీలలు బాగుండును. ఆసమయమున నసురులు రాజులరూపమున భూమిమీఁద నవతరించిరి. అక్షౌహిణీల కొలఁది సేనలకు వారు ప్రభువులైరి. వారు గొప్ప దుస్సాహసులును, అభిమానులును శూరులును, తపోనిరతులునై యుండిరి. వారి సేనను జంపఁ జాలకుండిరి. ఏలననఁగా వారికి తపోబలమును గలదు. భగవంతుఁడు తప్ప యిట్టి సామర్థ్యయుక్తులగు శూరకర్మల సేనను వధింపఁగలరు? పృథివి వారి భారముచే నాక్రాంతమైయుండెను ఆ మేదినీవాక్యములతో విశ్వంభరునకు వినతులొనర్చెను. అందఱి హృదయములలోనుండి అంతయు నెఱిఁగినవాఁడును, గోబ్రాహ్మణ ప్రతిపాలకుఁడును, బ్రహ్మణ్యదేవుఁడును, గో

పాలకుఁడగు భగవంతుఁడు భూభారమును హరించునిమిత్తమై తనయన్నయును శేషావతారుఁడునగు సంకర్షణునితోఁగూడి యవతరించి మధుసూదనుఁడు దేవేశ్వరగణమును వంటికకరణములో నైన నూహింపఁజాలని కఠినకార్యములను గూడ నొనర్చెను

స్వామీ! ఎవనియొక్క లావణ్యమయములగు లలిత లీలలను భోజవంశీయులు వృష్ణివంశీయులు, అంధకవంశీయులు మధు వంశీయులు, శూరసేన దశార్హ, కురు, సృంజయ, పాండువంశములలోని వీరులు నిరంతరము గానమొనర్చుచుందురో, వానిని కీర్తించుచుందురో ఆ శ్రీహరి తనచేష్టలచేఁ బ్రపంచమును తృప్తి గావించినాఁడు. అతఁడు లోక సత్యసుఖమార్గమును జూపించినాఁడు. అతఁడు తనస్నేహయుక్త మంద మంద మధుర మందహాసముచేతను, వయ్యారముచేతను, ప్రేమప్రసాద పూర్ణమును, విలాసమయమునగు వాక్కుల చేతను. బల, విక్రమ, సాహసమయములగు లలితలీలలు చేతను, త్రైలోక్యపావన భువనమోహన సర్వాంగసుందర సుఖమయ సుదృశ్య స్వరూపముచేతను నృలోకమును రమింపఁజేసినాఁడు. దానినానందింపఁ జేసినాఁడు. ఆశ్రీహరియొక్క సమస్తాంగములయొక్క వర్ణనము మనుజులారా! ఎవరుచేయఁగలరు? కేవలము మచ్చునకు, రస రసాస్వాదమొనరింపఁ జేయుటకై నేనాతని యనుపమ ముఖమునుగూర్చి యత్కించిత్తుగ వర్ణించి ఆమీఁదట నాతని లలితలీలలను సంక్షేపముగఁ జెప్పెదను

మునులారా! కొంచెము సేపు మీరు దుగ్ధఫేనమువలె స్వచ్ఛమును, కమలమువలె వికసితమును, కమలమువలె సరసములగు నేత్రములను మూసికొని శ్రీకృష్ణుని సౌందర్య మాధుర్యయుక్తమగు నాననమును ధ్యానింపుఁడు.'

శౌనకుఁడిట్లనెను :– "సూతా! నీవుమాటిమాటికిని ఆననము ఆననమనుచున్నావు. శ్రీకృష్ణుని ముఖకమలమును నీవు ముఖారవిందము, చంద్రవదనము మొదలగు శబ్దములతో నేల వర్ణింపవు?"

సూతుఁడు సవ్యాజ నిట్లనెను :– "ఆననమనుట కనేక హేతువులు కలవు. ఆననమనుట కభిప్రాయమేమనఁగా నీముఖమును సర్వసాధారణ ముఖమనుకొని చూచుచు రావలదు. సంభాళించుకొనుచు రావలయును. ఇది యగాధరస సాగరము ఇచ్చటకు రాఁగానే నిమగ్నులై పోయి మునిఁగిపోవుదురు. కావున ఆ=రండు న–న=వద్దు, వద్దు, రావద్దు లే" (ఆ+న+న.)

ముఖమును జంద్రునకును, కమలమునకును బోల్చినచో నా యుపమానములన్నియును నీచోపమానములు కాఁగలవు "అపమన్నాత్ న–న" అనఁగ నిచ్చటఁ జంద్రుఁడును నిలువఁడు కమలమును నిలువదు దీని నుపమానరహితమైనదిగ ననఁగా ననుపమానమైనదిగఁ దెలిసికొని కేవలము ఆనన' మనియే యుపచారముగఁ జెప్పఁబడినది.

ఆతని దర్శనముచేతనే వ్రజ జీవులకు నలువైపులను చేష్టలు కలుగుచు అన్నియు నారూపమాధురి నక్లైకాంచుచు నిలిచిపోవుచుండును. "ఆసమన్తాత్ అననం - చేష్టనం - యద్దర్శనేన వ్రజజీవానాం తత్ ఆననం" ఈవిధముగ నీయానన శబ్దము బహ్వర్థవాచకమై యున్నది. కావున మాగురుదేవుఁడే విశేషణమును బ్రయోగింపకయే దీనిని ఆననమని చెప్పియుండిరి దీనికి నేను శాస్త్రీయ వివేచనమును గావింప నారంభించినచో మీరాయుండజ నోళ్ళలో నానిపోయెదను. జీవునకు ఆననమందే లీనమగుట పరమపురుషార్థమైనను ఈనేత్రములసార్థకత యెట్లు! కాని నేత్రములకే ఆహారమిచ్చుటయును ధర్మము కాదు, పాపమీకర్ణము లెంతో తృష్ణను జెందియున్నవి. ఇవి శ్రీకృష్ణ గుణశ్రవణలాలువులై యుప్పటినుండియో మాటలు లేక తెలుచుకొనియున్నవి. కొంచెముగ వీని విషయమును గమనింపుఁడు. వీనిని గూడ యశోమృతపానమును గావింపనిండు అందువలన నివ్వాడాననముయొక్క అర్థమును జెప్పక, నేను ఆననము యొక్క కొంచెము మధురపాకమును రుచిచూపించి దాని మచ్చును జూపించితిని. శ్రుతిమధురమును నత్యంత కర్ణప్రియమునగు శ్రీకృష్ణచరిత్రమును జెప్పెదను."

శౌనకుఁడిట్లనెను:- "సూతా! ఆసమంతాత్ అననం= ఆననమ్ లేక ఆ సమన్తాత్ న-న ఆననం ఈవ్యాఖ్యలలో మాకేమియును నానందము కలుగుటలేదు నీవు మాకా యనువ మాననము యొక్క మానసిక దర్శనమునుగావింపుఁడు."

సూతుఁడిట్లనెను :- "అయితే స్వామీ! నేత్రములను మూసికొనుఁడు. ధ్యానమొనర్పుఁడు శిరస్సున నెమలిపింఛ మెరయుచున్నది. నల్లనల్లని యుంగరములు తిరిగి వ్రేలాడుచున్న కుటిలకుండలములు కదలుచుఁ గపోలములకు వ్యంజనమొనర్చుచున్నవి. అర్ధస్ఫుటితములగు నీలకమలములవలెనున్న కర్ణములు కొంచెముగఁ గేశములచేఁ గప్పబడినవి. క్రిందిభాగమునఁగల ఛిద్రములందు మకరాకృతములగు గమనీయకుండలములు వ్రేలాడుచున్నవి. ఆకుండలములు కర్ణములకే కాదు. కపోలములకును శ్రీవృద్ధినిఁ గావించుచున్నవి. గుండ్రని నద్దములవలెనున్న లోలకపోలములు కుండలముల కాంతిచేతను, నేత్రరశ్ముల తళుకులచేతను, కుటిల కేశముల ప్రభచేతను వికసించినట్లుండెను. దొండపండువలె నెఱ్ఱఁగను, అత్యంత నునుపుగను రసభరితములైన నధరములమీఁద మందహాసరుచులు వెలిగ్రక్కుచుండెను; అది బందూకపుష్ప కళికపైఁ జంద్రరశ్ములు జాలిగ్రక్కుచున్నట్లును, పిల్లవాయువులువచ్చి దానిని హాసింపఁజేయుచున్నట్లు రసయుక్తములును, లజ్జాయుక్తములుగను, మధురమయములగు నోష్ఠములు కదలుచుండెను. కమలద్వయమువంటి నేత్రములందలి కటాక్షబాణములను భ్రుకుటీచాపమునందున్నందు సంధించి దర్శకులను గొట్టుటకువక్రమించుచున్నట్లుండెను. ఇట్టి యా శ్యామసుందర, మదనమోహన ఆనందకందుఁడగు వ్రజనందనుని శ్రీకృష్ణచంద్రుని ముఖారవిం

దము నవలోకించి, దానియొక్క మధురమకరందమును దన నయనపుటములద్వారా యథేష్టముగఁ బానమొనర్చి నరనారులలో, వివాహితులు గానిండు, అవివాహితులు గానిండు. త్యాగులు గానిండు, విరాగులు కానిండు, ఘోరసంసారులు కానిండు -- ఎవరైనను నన్నుదను దృష్టినిఁ జూడరు. చెప్పులను వాల్చక ఆదేశముగ నాసాకారరూపరాశియగు నాననమును జూచుచుందురు — కాని మధ్యలో చెప్పులు ప్రతిబంధకములగుచున్నవి. నిమేషోన్మేషములచే దర్శకులకు వ్యవధానము కలుగుచున్నది. అందువలన నందఱును దమకనుఱెప్పల కధిష్ఠాతృదేవుఁడగు నిమిని తమదర్శనమునకు విఘ్నము కలిగించుచున్నాఁడనియుఁ, గను ఱెప్పపాట్లను గొట్టి అంతరాయమును గలిగించుచున్నాఁడనియును దిట్టుచుందురు. ఈ దౌర్భాగ్యుని దొలిఁగించుఁడు, ఈతని మాకనుఱెప్పలలోఁ గూర్చుండనీయకుమని విధాతకుఁ జెప్పుకొందము. ఈతఁడు కూర్చుండ వలసివచ్చినచో మేము శ్రీకృష్ణరూప సుధాపానమునొనర్చునప్పుడు కూర్చుండ నిమ్మని మొఱ పెట్టుకొందము.” 



సూతుఁడిట్లనెను:- “మునులారా! నేనంతని చెప్పఁగలను? భగవానుని సౌందర్య మాధుర్యముల కథనీయములు. ఒక్కసారి దానిఁ జవిచూచిన భాగ్యశాలులే దాని నూహింపఁగలరు. అప్పుడు ప్రపంచములోని సమస్త సౌందర్యములు నిస్తేజములు, నీరసములై పోవును. మహాభాగా! ఇప్పుడు నేను శ్రీకృష్ణ చరిత్రము నారంభించెదను. మీ రందఱును సావధానులరు కండు.”

సమాప్తి.